

నాణ్యతలో రాజీ పడొద్దు

గోదావరి పుష్కరాల పనులు సెప్టెంబర్‌లో మొదలు కావాలి

ఆగస్టు చివరి నాటికి టెండర్ ప్రక్రియ పూర్తి

సమావేశంలో అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలు

మంథని ప్రభాతవార్త:

గోదావరి పుష్కరాలు2027 నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని,ఎట్టి పరిస్థితుల్లోనూ సెప్టెంబర్ మొదటి వారంలో పనులను ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవా లని అధికారులను రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు టెండర్ ప్రక్రియను ఆగస్టు చివరి నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డా.బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయం లో ఆయన అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన గోదావరి పుష్కరాలు కేబినేట్ సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరా వు, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకట స్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు పి.సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 15, ఆగస్టు 2026 16 పేజీలు

ఆసరాకు ఎదురుచూపులేనా..

ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారికి మళ్లీ నిరాశే

ఏడు రకాల పింఛన్లకు మాత్రమే అవకాశం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: మలిదశలో ప్రభుత్వం అందించే చేయూత పింఛన్ సాయంగా ఉంటుందని, కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్న వృద్ధులకు మళ్ళీ నిరాశే మిగిలింది. కేవలం ఏడు రకాల పింఛన్లకే చేయూత పథకం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో వృద్ధుల్లో ఆందోళన మొదలైంది. చేయూత పెన్షన్ల కోసం ప్రభుత్వం తాజాగా దరఖాస్తుల స్వీకరణకు అవకాశం కల్పించినా, వృద్ధులకు మాత్రం మొండిచేయి అందించింది. ఈ నెల 31 వరకు ఏడు రకాల పెన్షన్లకు మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తుండగా వృద్ధాప్య పింఛన్ ను జాబితాలో అవకాశం కల్పించలేదు. అర్హత ఉన్నప్పటికీ పింఛన్ పొందలేకపోతున్న వందలాది మంది వృద్ధులు ఆందోళన గురవుతున్నారు.



పండుటాకుల.. పాపమేమిటి?

వృద్ధులకందని చేయూత పథకం .. | సర్టిఫికెట్ల కోసం కార్యాలయాలకు పరుగులు | మలిదశలో దక్కని సాయం

2లో

తాగునీటి సమస్యపై సమగ్ర దృష్టి

గ్రామాలు.. వార్డుల వారీగా నివేదికలు ఇవ్వాలి

సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలి

నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ అవసరం: కలెక్టర్ కోయ శ్రీహర్ష



2లో

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులో తాగునీటి సరఫరా పరిస్థితిపై సమగ్రంగా అధ్యయనం చేసి, సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సురక్షితమైన, నాణ్యమైన తాగునీటిని నిరంతరాయంగా అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తాగునీటి సరఫరా, సమస్యలు, నీటి నాణ్యత తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో గ్రామాలు, వార్డుల వారీగా తాగునీటి సరఫరా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి లో ఎదురవుతున్న సమస్యలు, నీటి సరఫరాలో లోపాలు, చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.

పంట మార్పిడే...

రైతుకు రాచబాట...

ఆరుతడి పంటలతో అధిక లాభాలు...

రైతులు ఆ దిశగా ప్రత్యేక దృష్టి సారించాలి.. కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లాలో రైతులు తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై మరింత దృష్టి సారించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. పంటల మార్పిడితో నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు పెట్టుబడిని తగ్గించుకుని అధిక లాభాలు పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. శుక్రవారం ప్రత్యామ్నాయ పంటల సాగు.. రైతుల సన్నద్ధతపై వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. 2లో

కేంద్ర ప్రభుత్వ విధానాలతో

రైతాంగం విలవిల

సిపిఐ రాష్ట్ర కారదర్శి వర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి

జగిత్యాల జిల్లా కేంద్రంలో ముగిసిన సిపిఐ పాదయాత్ర

పాత బస్టాండ్ చౌరస్తాలో రోడ్ షో

భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు



2లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: కేంద్ర ప్రభుత్వ విధానాలతో రైతాంగం విలవిలలాడుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. బడ్లూవ్ జరూరీ హై మార్పు కావాలి అని కోరుతూ జగిత్యాల జిల్లా సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో చివరి రోజు శుక్రవారం సిపిఐ నాయకులు పాద యాత్ర నిర్వహించారు.

నాణ్యతలో రాజీ పడొద్దు

గోదావరి పుష్కరాల పనులు సెప్టెంబర్‌లో మొదలు కావాలి

ఆగస్టు చివరి నాటికి టెండర్ ప్రక్రియ పూర్తి

సమావేశంలో అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలు

మంథని ప్రభాతవార్త: గోదావరి పుష్కరాలు2027 నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని,ఎట్టి పరిస్థితుల్లోనూ సెప్టెంబర్ మొదటి వారంలో పనులను ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు టెండర్ ప్రక్రియను ఆగస్టు చివరి నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డా.బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఆయన అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన గోదావరి పుష్కరాలు కేబినేట్ సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శాఖల వారీగా సన్నద్ధత, ఏర్పాట్ల పురోగతిని ప్రత్యేకంగా సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం కేబినేట్ సబ్ కమిటీ ఛైర్మన్ మంత్రి శ్రీధర్ బాబు మాట్లా డుతూ గోదావరి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించిందన్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే టైర్1 ప్రాంతాలకు ప్రత్యేకంగా స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని ఆదేశించారు. అలాగే ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలా అని నాణ్యతలో రాజీ పడొద్దని, పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు సంబంధిత అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని స్పష్టం చేశారు. వర్క్ ప్రోగ్రెస్ ను రోజువారీగా తెలుసుకునేలా ప్రత్యేక డ్యాష్‌బోర్డును అందుబాటు లోకి తేవాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు.

అన్ని శాఖలు సమష్టి గా పని చేస్తేనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పుష్కరా లు విజయవంతం అవుతాయన్నారు. శాఖల మధ్య సమన్వయం లోపం తలెత్త కుండా సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకో వాలన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి అంతరా యం కలగకుండా ప్రతి రోడ్డును అనుసంధానించాలన్నారు. ఎక్కడైనా రోడ్ల కనెక్టివి టీ మిస్ అయితే వెంటనే గుర్తించి, లోకల్ ఫండ్స్ నుంచి పనులు చేపట్టా లన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాది.కారులు, పండితులను పుష్కర ఏర్పాట్లలో తప్పనిసరిగా భాగస్వా మ్యం చేయాలన్నారు. భక్తులకు సేవలు అందించేందుకు ముందు కొచ్చే స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలను ముందుగానే గుర్తించాలని మంత్రి శ్రీధర్ బాబు సూచిం చారు. కేబినేట్ సబ్ కమిటీ సభ్యుల సలహాలు, సూచనలను తప్పని సరిగా పరిగణనలోకి తీసుకుని అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ఏర్పాట్లలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పండుటాకుల.. పాపమేమిటి?

వృద్ధులకందని చేయూత పథకం

మలిదశలో దక్కని సాయం

సర్టిఫికెట్ల కోసం కార్యాలయాలకు పరుగులు

ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారికి మళ్లీ నిరాశే

ఏడు రకాల పింఛన్లకు మాత్రమే అవకాశం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: మలిదశలో ప్రభుత్వం అందించే చేయూత పింఛన్ సాయంగా ఉంటుందని, కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్న వృద్ధులకు మళ్ళీ నిరాశే మిగిలింది. కేవలం ఏడు రకాల పింఛన్లకే చేయూత పథకం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో వృద్ధుల్లో ఆందోళన మొదలైంది. చేయూత పెన్షన్ల కోసం ప్రభుత్వం తాజాగా దరఖాస్తుల స్వీకరణకు అవకాశం కల్పించినా, వృద్ధులకు మాత్రం మొండిచేయి అందించింది. ఈ నెల 31 వరకు ఏడు రకాల పెన్షన్లకు మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తుండగా వృద్ధాప్య పింఛన్ ను జాబితాలో అవకాశం కల్పించలేదు. అర్హత ఉన్నప్పటికీ పింఛన్ పొందలేకపోతున్న వందలాది మంది వృద్ధులు ఆందోళన గురవుతున్నారు. గతంలో కొత్త సాయానికి అవకాశం కల్పించిన సమయంలోనూ పండుటాకులకు పెన్షన్కు సంబంధించి కొత్తగా ఎంట్రీ ఆప్షన్ లేకపోవడంతో అనేక మందికి అవకాశం దక్కలేదు. 2022 ఆగస్టు 15న కొత్తగా మంజూరు చేసినప్పటికీ అంతకుముందు వచ్చిన దరఖాస్తుల్లో అర్హులైన వారికే పరిమితమయ్యారు. అప్పటి నుంచి కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం కోసం ఎదురు చూస్తున్న వృద్ధులకు తాజా నిర్ణయం నిరాశే మిగిల్చింది.

ఏళ్లుగా వృద్ధుల ఎదురుచూపులు

ప్రభుత్వం అందించే చేత పథకం ద్వారా పింఛన్లు పొందేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో పెద్ద సంఖ్యలో వృద్ధులు పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారు. వృద్ధాప్య సాయానికి కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం లేకపోవడంతో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఆశల పై నీళ్లు చల్లినట్లయింది. గతంలో వచ్చిన దరఖాస్తుల్లో అరులైన వారికి మాత్రమే పెన్షన్లు మంజూరు చేయడంతో కొత్తగా అర్హత పొందిన వారికి అవకాశం లేకుండా పోయింది. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు. దరఖాస్తుల్లో అర్హులైన వృదులను గుర్తించి పెన్షన్లు మంజూరు చేస్తారా.. లేదా చేయరా అనే విషయం స్పష్టత లేకపోవడంతో వృద్ధుల్లో అయోమయం మొదలైంది.

సర్టిఫికెట్ల కోసం పరుగులు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో చేయూత ద్వారా పింఛన్ పొందుతున్న లబ్ధిదారులు 10,8986 ఉండగా, ఇందులో అర్హులైన వారు 9,9976 ఉండగా మృతి చెందినవారు 2,836 ఉన్నారు. కోనరావుపేట మండలంలో లబ్ధిదారులు 9123, అర్హులైన వారు 8433 ఉండగా 215 మంది మృతి చెందారు.కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే వారు వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ పరుగులు పెడుతున్నారు. వితంతువులు భర్త మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని జత చేయాల్సి ఉంది. ఒంటరి మహిళలు భర్త నుంచి విడిపోయినట్లు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను సమర్పిం చాల్సి ఉంటుంది. గీత, చేనేత కార్మికులు సంబంధిత శాఖల నుంచి ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాల్సి ఉంది. ఫైలేరియా, తలసీమియా బాధితులు వైద్య ఆరోగ్యశాఖ జారీ చేసే ధ్రువీకరణ పత్రాలను జత చేయాల్సి ఉంటుంది. తహసీల్దార్ కార్యాలయాల వద్ద దరఖాస్తుదారుల రద్దీ పెరిగింది. అయితే సర్టిఫికెట్లు సకాలంలో జారీ కాకపోవడంతో ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోగలమా లేదా అన్న ఆందోళన నెలకొంది.

ఏడు రకాల వృద్ధాప్య పింఛన్లకు అవకాశం

ప్రభుత్వం అందించే చేత పథకం ద్వారా కేవలం ఏడు రకాల పింఛన్లకే అవకాశం కల్పించింది. అందులో వృద్ధులకు మొండి చేయి చూపించగా చేనేత కార్మికులు, గీత కార్మికులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు ఫైలేరియా, తలసీమియా, బాధితులకు కొత్తగా పింఛన్ల కోసం పెన్షన్ల దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఈ నెల 31 వరకు అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించి పరిశీలన అనంతరం పెన్షన్లు మంజూరు చేయా లని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ పింఛన్ ద్వారా దివ్యాంగులకు ప్రతినెల రూ. 4016లు, మిగత పించన్ దారులకు వారికి రూ. 2016లు అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ చేయూత పథకం ద్వారా వృద్ధులకు సైతం అవకాశం కల్పించి,వారికి చేయూత సాయాన్ని అందించాలని వృద్ధులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

పంట మార్పిడే...రైతుకు రాచబాట...

ఆరుతడి పంటలతో అధిక లాభాలు...

రైతులు ఆ దిశగా ప్రత్యేక దృష్టి సారించాలి.. కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:కరీంనగర్ జిల్లాలో రైతులు తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై మరింత దృష్టి సారించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. పంటల మార్పిడితో నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు పెట్టుబడిని తగ్గించుకుని అధిక లాభాలు పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. శుక్రవారం ప్రత్యామ్నాయ పంటల సాగు.. రైతుల సన్నద్ధతపై వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆరుతడి పంటల సాగు.. రైతులకు అవగాహన కార్యక్రమాలు.. జిల్లాలో చేపట్టవలసిన కార్యాచరణ ప్రణాళికపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 16 నుంచి 31 వరకు మొక్కజొన్న, ఉలవలు, అలసంద, పొద్దుతిరుగుడు, నువ్వులు, కూరగాయలు తదితర ఆరుతడి పంటలను సాగు చేసుకునేందుకు అనువైన సమయమని కలెక్టర్ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తక్కువ నీటితో సాగయ్యే పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. అదేవిధంగా రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై కూడా దృష్టి సారించాలని పేర్కొన్నారు.గత ఏడాది జిల్లాలో 6,130 ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగు కాగా, ఈ వానాకాలంలో ఇప్పటివరకు 19,135 ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగు చేయడం శుభపరిణామమని కలెక్టర్ అన్నారు. గతంతో పోలిస్తే దాదాపు మూడు రేట్లు అధికంగా రైతులు ఆరుతడి పంటల సాగుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. "ఆరుతడి పంటల సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచాలి. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పంట మార్పిడిని అలవాటు చేసుకోవాలి. తక్కువ నీరు, తక్కువ పెట్టుబడితో మంచి దిగుబడి, అధిక ఆదాయం వచ్చే పంటలను ఎంపిక చేసుకోవాలి" అని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ అధికారులు గ్రామాల వారీగా రైతులకు అవగాహన కల్పించి, ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల సాగు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని ఆమె ఆదేశించారు. రైతులకు నేల స్వభావం, నీటి లభ్యత, పంటల సాగు సమయం, మార్కెట్ అవకాశాలపై శాస్త్రీయ అవగాహన కల్పించాలని సూచించారు. సెప్టెంబర్ 1 నుంచి 31 వరకు ఎర్లీ రబీ సీజన్‌లో భాగంగా వేరుశనగ, పొద్దుతిరుగుడు, మొక్కజొన్న వంటి పంటలను కూడా రైతులు అధికంగా సాగు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. రాబోయే రబీ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని రైతులు ముందుగానే పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. "పంట మార్పిడి రైతుకు రాచబాట. ఒకే పంటను పదేపదే సాగు చేయడం కంటే విభిన్న పంటలను సాగు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చు. నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు పంట నష్టాల ప్రమాదాన్ని కూడా తగ్గించుకోవచ్చు.

తాగునీటి సమస్యపై సమగ్ర దృష్టి

మొదటిపేజీ తరువాయి

క్షేత్రస్థాయిలో సమస్యల గుర్తింపు

గ్రామాలు, వార్డుల్లో తాగునీటి సమస్యలను కేవలం కార్యాలయ స్థాయిలో కాకుండా క్షేత్రస్థాయిలోనే గుర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి సిబ్బంది, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి ప్రాంతంలోని నీటి సరఫరా పరిస్థితిని పరిశీలించాలని సూచించారు. ఎక్కడైనా పైపులైన్ల సమస్యలు, సరఫరాలో అంతరాయం, తక్కువ నీటి లభ్యత వంటి ఇబ్బందులు ఉంటే వాటిని వెంటనే గుర్తించి పరిష్కరించాలన్నారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డుకు సంబంధించిన తాగునీటి సరఫరా వివరాలను నమోదు చేసి, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలతో కూడిన సమగ్ర నివేదికను సిద్ధం చేసి అందించాలని అధికారులను ఆదేశించారు. సమస్యలను గుర్తించిన తర్వాత వాటి పరిష్కారంలో జాప్యం జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

నాణ్యతపై ప్రత్యేక దృష్టి

ప్రజలకు అందుతున్న తాగునీటి నాణ్యత విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రజలకు సురక్షితమైన నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటి సరఫరాలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యలు ప్రజల వరకు వెళ్లే పరిస్థితి రాకముందే వాటిని గుర్తించి పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలని తెలిపారు. గ్రామాలు, వార్డుల్లో నీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రజలకు తాగునీరు అత్యంత ప్రాధాన్యమైన అంశమని, దీనిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఏ ప్రాంతంలోనైనా సమస్య తలెత్తితే తక్షణమే స్పందించి పరిష్కరించే విధంగా వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ పూర్ణచందర్, ఏఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలతో రైతాంగం విలవిల

సిపిఐ రాష్ట్ర కారదర్శి వర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి

జగిత్యాల జిల్లా కేంద్రంలో ముగిసిన సిపిఐ పాదయాత్ర

పాత బస్టాండ్ చౌరస్తాలో రోడ్ షో

భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: కేంద్ర ప్రభుత్వ విధానాలతో రైతాంగం విలవిలలాడుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. బడ్జెట్ జరూరీ హై మార్పు కావాలి అని కోరుతూ జగిత్యాల జిల్లా సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో చివరి రోజు శుక్రవారం సిపిఐ నాయకులు పాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్, తహసీల్ చౌరస్తాల మీదుగా పాత బస్టాండ్ వరకు జీబు జాత ర్యాలీ చేపట్టి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలపై ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రోడ్ షోలో చాడ వెంకట్ రెడ్డి పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కార్పొరేట్ సంస్థలకు కేంద్రం కొమ్ముకాస్తు సామాన్యుల పాలిట గుది బండగా మారిందని మండిపడ్డారు. గత 12 సంవత్సరాల పాలనలో దేశాన్ని అప్పుల మయంగా చేసిన ఘనత ప్రధాని మోదీకే దక్కుందన్నారు. ధరల పెరుగుదలను అరికట్టడడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఉద్యోగ అవకాశాలు పూర్తి స్థాయిలో కల్పించకపోవడం తో నిరుద్యోగుల పరిస్థితి అచమ్యగోచరంగా తయారైందన్నారు. రైతులు వండించిన వంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలపై సీపీఐ ఈ నెల 6 నుండి 14 వరకు దేశ వ్యాప్త పాదయాత్రలు, జీబు జాతలు చేపట్టిందన్నారు. ఈ ఆత్మవిశ్వాసంతోనే సెప్టెంబరు 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో బడ్జెట్ జరూరీ పేరుతో లక్షలాది మంది కార్యకర్తలతో నిరనన ర్యాలీ చేపట్టనున్న వివరించారు. మార్పు కోసం చలో ఢిల్లీ కార్యాక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, రాజన్న సిరిసిల్లా జిల్లాల సీపీఐ జిల్లా కార్యదర్శులు చెన్న విశ్వనాథం, మంద సుదర్శన్, నాయకులు రాములు, మహేష్, సురేష్, భూమేశ్వర్ , హన్మంతు తదితరులు ఉన్నారు.



ఆరోగ్యమే దేశానికి అసలైన బలం

సీఐ ఇంద్రసేన రెడ్డి

ఆరోగ్యకర జీవనశైలితోనే బలమైన సమాజంఆర్చనా-సంతోష్‌రావు

గోదావరిఖని,ప్రభాత వార్త:



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందే రామగుండంలో దేశభక్తి, ఆరోగ్య సందేశం మార్మోగింది. 'ఫిట్ ఇండియా-హెల్త్ ఇండియా' నినాదంతో నిర్వహించిన 2కే ఫిట్‌నెస్ ర్యాలీకి శుక్రవారం యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం-మగువ సహకారంతో ట్రూ ఫిట్ జిమ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎన్‌టీపీసీ వద్ద ప్రారంభమైన ర్యాలీ జాతీయ జెండాలు, ఫిట్‌నెస్ నినాదాలతో శాతవాహన పీజీ కళాశాల మైదానం వరకు కొనసాగింది. యువత ఉత్సాహంగా అడుగులు వేస్తూ ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల మైదానంలో సామూహిక వ్యాయామం నిర్వహించారు. ఆరోగ్యం, శారీరక దారుఢ్యం, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి రామగుండం వన్‌టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి, ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ ఇంద్రసేన రెడ్డి మాట్లాడుతూ యువత తమ భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్రీడలు, వ్యాయామం, ఆరోగ్యకరమైన అలవాట్లకు ప్రాధాన్యమిస్తూ క్రమశిక్షణతో జీవించాలని పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం-మగువ అధ్యక్షురాలు ఆర్చనా-సంతోష్‌రావు అంబటి మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఆరోగ్యవంతమైన పౌరులతోనే బలమైన దేశాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు. యువత నిత్యం వ్యాయామం చేయడంతో పాటు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. 'ఫిట్ ఇండియా-హెల్త్ ఇండియా' సందేశాన్ని ప్రతి కుటుంబానికి చేరవేయడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు సోమారపు లావణ్య, భవాని, స్వరూప, శశికళ, గాలి సునీత, వొల్లాల సురేష్, ఎర్ర కొమురన్న, మహేందర్, కందుల సంధ్యారాణి, అబ్దుల్ షకీల్, శాతవాహన పీజీ కళాశాల వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, యువత, ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ ట్రూ ఫిట్ జిమ్, లయన్స్ క్లబ్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

సుందరగిరిలో ఒకే రోజు రెండు ఇళ్లలో చోరీలు

తాళం వేసి ఉన్న ఇండ్లు మాత్రమే టార్గెట్



చిగురుమామిడి, ప్రభాత వార్త :చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు ఒకే రోజు రెండు వేర్వేరు ఇళ్లలో చోరీలకు పాల్పడిన ఘటనలు వెలుగు చూడటంతో శుక్రవారం కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దేవులపల్లి జ్యోతి యొక్క ఇంటి తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించి గుర్తుతెలియని వ్యక్తులు బీరువాలో ఉన్న 50,000 నగదు, సుమారు ఒక తులం బంగారు ఆభరణాలు, అలాగే రెండు అల్యూమినియం సామాన్లను చోరీ చేసినట్లు పోలీసులు తెలిపారు. అదే విధంగా సుందరగిరి గ్రామానికి చెందిన శ్రీమూర్తి వెంకటముత్యం ఇంట్లో కూడా గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి సుమారు 90 తులాల వెండి వస్తువులతో బాటు 15,000 నగదు కూడా అపహరించినట్లు తెలిసింది.ఈ రెండు ఘటనలపై కేసులు నమోదు చేసి, గుర్తుతెలియని నిందితులను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోందని,సంఘటనలకు సంబంధించిన ఆధారాలను సేకరించి, నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై బి జగదీశ్వర్ తెలిపారు.

ప్రజలకు పోలీసుల ప్రత్యేక సూచనలు



ఎస్సై బి జగదీశ్వర్ ఎస్సై మాట్లాడుతూ ఇంటిని కొంతకాలం పాటు ఖాళీగా ఉంచి బయటకు వెళ్లాల్సి వస్తే, నమ్మకమైన పొరుగువారికి లేదా బంధువులకు సమాచారం ఇవ్వాలని,ఇంటి ప్రధాన ద్వారానికి నాణ్యమైన తాళాలు, భద్రతా పరికరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఇంట్లో ఎక్కువ మొత్తంలో నగదు, బంగారం, వెండి వంటి విలువైన వస్తువులను ఉంచకుండా, వీలైనంత వరకు సురక్షిత ప్రదేశాల్లో భద్రపరచుకోవాలని,ఇంటి పరిసరాల్లో వెలుతురు ఉండేలా చూసుకోవాలని,అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలను గమనించాలన్నారు.

ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని ఆరెపల్లి గ్రామానికి చెందిన మరిజ సంకీర్తన(27) అను వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక ఎస్ ఐ సిరిసిల్ల అశోక్ శుక్రవారం తెలిపారు.ఫిర్యాది మరిజ యాదన్ రావు తెలిపిన వివరాల ప్రకారం తన కూతురు బెజ్జంకి గ్రామానికి చెందిన సోమని రమేష్ అను వ్యక్తితో ప్రేమ వివాహం చేసుకున్నట్లు పేర్కొన్నారు.రమేష్ కరీంనగర్ లో ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న సమయములో మృతురాలి భర్త రమేష్,అత్త లచ్చవ్వ, మామ నరసయ్య,శివ,ప్రవీణ్ లు అదనపు సంకీర్తనను వరకట్నం కోసం శారీరకంగా మరియు మానసికంగా వేధింపులకు గురి చేశారని రోదిస్తూ తెలిపారు.మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ పేర్కొన్నారు.శవపంచనామా స్థానిక తహసిల్దార్ రాచకట్ల సురేష్ నిర్వహించగా,సిరిసిల్ల డిఎస్పి కె నాగేంద్ర చారి కేసు విచారణ చేపట్టినట్లు తెలిపారు.

కమిటీ హాల్ నిర్మాణ పనులకు భూమి పూజ

మంథని ప్రభాతవార్త:మంథని మున్సిపల్ పరిధి లోని బోయిన్‌పేట్ ముదిరాజ్ సంఘం కమిటీ హాల్ నిర్మాణానికి మునిసిపల్ చైర్మన్ శ్రీనివాస్ శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మొదటి విడతగా రూ.15 లక్షలు, ప్రస్తుతం రెండో విడతగా రూ.20 లక్షల నిధులు మంజూరు ఈ భవనానికి మంజూరు అయ్యాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి , మున్సిపల్ ఎఈ మోనిక బోయిన్‌పేట్ ముదిరాజ్ సంఘం పెద్దలు, నాయకులు, సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.



కథలాపూర్లో మహారాష్ట్ర లిక్కర్ కలకలం

రూ.2.5 లక్షల మద్యం పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు

కథలాపూర్, ప్రభాతవార్త :



మహారాష్ట్రలో విక్రయించాల్సిన మద్యాన్ని అక్రమంగా తెలంగాణకు తీసుకువచ్చి కథలాపూర్ మండలంలో విక్రయిస్తున్న వ్యక్తులను ఎక్సైజ్ అధికారులు స్పెషల్ రైడ్ నిర్వహించి పట్టుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం గంభీర్ పూర్ గ్రామానికి చెందిజవ్వాజి శ్రీనివాస్, బొమ్మేనకు చెందిపంజాల గంగాధర్ గౌడ్ లు మహారాష్ట్ర నుంచిఅక్రమంగా లిక్కర్ను తీసుకువచ్చి గత వారంరోజులుగా విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు. కథలాపూర్ మండలంలోని మిగతా గ్రామాల్లో కూడాతనిఖీలు నిర్వహించామని, ఎక్కడా అక్రమ మద్యం లభ్యం కాలేదని తెలిపారు. ప్రస్తుతం పట్టుబడిన రూ. 2 లక్షల 50 వేల మద్యంమహారాష్ట్రలోని దాద్రానగర్ హవేలీ నుంచి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో గంగాధర్ గౌడ్ను అరెస్టు చేయగా శ్రీనివాస్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించనున్నట్లు మెట్పల్లి ఎక్సైజ్ సీఐ వినోద్ రాథోడ్ తెలిపారు. కరీంనగర్, జగిత్యాల, మెట్పల్లి స్పెషల్ పార్టీ లు బృందాలు సంయుక్తంగా దాడులు చేపట్టినట్లు వివరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ సందీప్ రావు, ఎన్. నరేందర్, రాజమోళి, తిరుపతి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

భూ వివాదం నేపథ్యంలో వ్యక్తిపై పారతో దాడి

- ఇద్దరు అరెస్ట్ -చందుర్తి సీఐ. రవీందర్

ప్రభాత వార్త కోనరావుపేట:



భూ వివాదం కారణంగా ఒక వ్యక్తిపై పారతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.సీఐ తెలిపిన వివరాలు.వట్టిమల్ల గొల్లపల్లి.. గ్రామానికి చెందిన సామల శ్రీనివాస్ అతని వదిన సామల లచ్చవ్వ కు అదే గ్రామానికి చెందిన పెద్దగొల్ల సత్తయ్య తో బీరప్ప గుడి వద్ద గల 8 గుంటల వ్యవసాయ భూమి మరియు వెళ్లే తొవ్వ విషయంలో కొంతకాలంగా వివాదం ఉందిఈ వివాదంపై ఈ నెల 13న గ్రామంలో కుల సంఘం ఆధ్వర్యంలో పంచాయతీ జరిగినా పరిష్కారం కాలేదు. అదే రోజు మధ్యాహ్నం శ్రీనివాస్ మరియు లచ్చవ్వ వివాదంలోని భూమి వద్దకు వెళ్లి రాళ్లతో హద్దు పెట్టారు. అది చూసిన సత్తయ్య ప్రశ్నించగా ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది.ఈ క్రమంలో సత్తయ్య బ్రతికి ఉంటే భూమి సమస్య పరిష్కారం కాదు అని భావించిన శ్రీనివాస్, లచ్చవ్వలు పథకం ప్రకారం సత్తయ్యను శ్రీనివాస్ వెంట తెచ్చుకున్న పారతో తలపై బలంగా కొట్టారు. దీంతో సత్తయ్య తలకు రక్త గాయం అయింది.ఈ ఘటనపై అదే రోజు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేసి ఈరోజు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.ఈ కేసు దర్యాప్తులో కృషి చేసిన ఎస్సై ప్రశాంత్ రెడ్డిని సిబ్బందిని సిఐ అభినందించారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

-10మంది అరెస్ట్

ఓదెల,ప్రభాతవార్త:



పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు, విశ్వసనీయ సమాచారం ఆధారంగా పొత్కపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది మధ్యాహ్నం 13:00 గంటలకు ఓదెల మండలం కోలనూర్ గ్రామంలోని ఒక ఇంటి ముందున్న ఖాళీ స్థలంలో పేకాట ఆడుతుండగా పేకాట స్థావరంపై దాడి చేసి డబ్బులు పందెంగా పెట్టి ఖిమూడు ముక్కలఖి పేకాట ఆడుతున్న 10 మంది నిందితులను పోలీసులు అక్కడికక్కడే అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండిరూ.70,500/మొబైల్ ఫోన్లు 8ద్విచక్ర వాహనాలు 3,1మారుతి ఎర్టిగా కార్ (టీఎస్ 220909)పేకాట ముక్కలు: 52 పేకాట ముక్కల సెట్ స్వాధీనం చేసుకుని ఈ ఘటనపై పొత్కపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై సనత్ రెడ్డి కేసు నమోదు చేశారుసుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమంగా పేకాట, బెట్టింగ్, మట్కా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలు తమ పరిసరాల్లో ఇటువంటి అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సుల్తానాబాద్ సిఐ రంజిత్ రావు తెలిపారు.

చెరువులో పడి వృద్ధురాలు మృతి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త : మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన కస్తూరి వెంకమ్మ (81) అనే వృద్ధురాలు గ్రామ చరవ శివారులోని చెరువులో పడి ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యుల వివరాలు ప్రకారం వెంకమ్మ గత సంవత్సరం క్రితం కాలుకు గాయం కావడంతో ఇన్ఫెక్షన్ ఏర్పడి, ఆపరేషన్ చేయించుకుంది. గత ఆరు నెలలుగా వృద్ధాప్యం కారణంగా మూడు సార్లు కింద పడటంతో మెదడులోని నరాలు దెబ్బతిని, మతిస్థిమితం కోల్పోయిందన్నారు. ఈ క్రమంలో మృతురాలు ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ నెల 13న ఇంటి నుండి బయటకు వెళ్లి, మాదాపూర్ గ్రామ శివారులోని చెరువులో పడి మృతి చెందినది. ఈ విషయమై మృతురాలి కుమార్తె భోదాసు లక్ష్మి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు వివరించారు.

కోరుట్ల గడి బురుజులను సందర్శన

బిజెపిపట్టణ శాఖ ధార్మిక సెల్ఎండోమెంట్
కోరుట్ల,ప్రభాతవార్త:







కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన గడి బురుజుల వద్ద గల మైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణాన్ని కొద్ది రోజుల క్రితం బిజెపి పట్టణ శాఖ బిజెపి ధార్మిక సెల్ వారి ఆధ్వర్యంలో అసభ్యకరంగా ఉన్న ప్రాంతాన్ని శుభ్రం చేసి కొబ్బరికాయలు కొట్టి ఆ తల్లికి నీడ కోసం అని మొన్న షెడ్డును నిర్మించడం జరిగింది. దానిని నిన్న కొందరు ఈ భూమి మాది దాంట్లో ఎలాంటి గుడి నిర్మాణం చేయకూడదని షెడ్ తొలగించారు. దీన్ని సీరియస్ గా తీసుకున్న భారతీయ జనతా పార్టీ అక్కడ ఉన్న గడి బురుజుల స్థలాలను సందర్శించి మరి గడి బురుజులను ఆనుకొని ఉన్న సామిల్ డిపో, ఒక మినీ ఫంక్షన్ హాల్ దాని పక్కనే ఒక ఆయిల్ మిల్ ఎలా నిర్మించారని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసిందని, దాని పక్కనే ఉన్న అతి పురాతనమైన కోనేరు కూడా కబ్జా చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ, ధార్మిక సెల్ ఎండోమెంట్ కన్వీనర్ మాడవేణి నరేష్ లు మాట్లాడుతూ మధ్యలో ఉన్న గడిబురుజు నుంచి చివరన ఉన్న బురుజు వరకు అప్పటి దొరగారు మైసమ్మ తల్లికి స్థలాన్ని కేటాయించాన్నారు.ఆ స్థలం మాది అంటున్న కబ్జాకోరులు మీ దగ్గర ఏవైతే ఆధారాలు ఉన్నాయో వాటిని తీసుకొని ఇదే మైసమ్మ తల్లి దగ్గరికి మీరు రండి పట్టణ ప్రజలతో మేము వస్తామని సవాలు విసిరారు. మైసమ్మ తల్లి విగ్రహాన్నికి ఏర్పాటు చేసిన షెడ్డును మళ్ళీ ఇక్కడే నిర్మిస్తామని కబ్జాకోరులను హెచ్చరించారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తిరుమల వాసు, నాయకులు సాయి చందు, జిల్లా కార్యదర్శి సుదవేని మహేష్ లు మాట్లాడుతూ షెడ్డు నిర్మాణానికి ముందు స్థానిక కమిషనర్ కలిసి గడి బురుజుకు 15 ఫీట్ల దూరంలో షెడ్డు నిర్మించుకున్నామని వారి అనుమతి తో నిర్మించుకున్న షెడ్యూల్ ఎలా తొలగిస్తారని ప్రశ్నిస్తూ దాని పక్కనే ఉన్న గడి బురుజును ఆనుకొని కట్టిన కట్టడాలు ఎలా చూస్తూ ఊరుకుంటున్నారన్నారు. మొదటి గడి బురుజు వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర మున్సిపల్ కమిషనర్ ఏర్పాటుచేసిన బోర్డును మీడియాకు చూపిస్తూ 100 మీటర్ల లోపు ఎలాంటి నిర్మాణాలు చేసిన చట్టరీత్యా నేరస్తులని సూచిక బోర్డు ఏర్పాటు చేసిన పట్టించుకోకుండా ఇలాంటి నిర్మాణాలు జరగడం దీనికి ఎవరి అండ దండాలు చూసుకొని నిర్మాణం చేశారని, వాటిని వెంటనే 48 గంటల్లో తొలగించాలని లేదంటే భారతీయ జనతా పార్టీ తరపున మున్సిపల్ ముట్టడి కార్యక్రమం పెద్ద ఎత్తున రాష్ట్రస్థాయి నాయకులతో చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 9 కులాల కుల సంఘ సభ్యులు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్,చెట్లపెల్లి సాగర్, మ్యకల గణేష్, గందె నవీన్, ఉపాధ్యక్షు లు మైదం సత్యనారాయణ,తాళ్ల పెల్లి శ్రీనివాస్, చిట్యాల రాజేంద్ర, రాధారాపు నారాయణ, కార్యదర్శి బాల్క ప్రేమ్‌సాగర్, సీనియర్ నాయకులు పోతుగంటి శ్రీనివాస్, వేమూరి విజయ్,వెల్లల నారాయణరెడ్డి,యువ మోర్చా అధ్యక్షులు దమ్మ సంతోష్, దళిత మోర్చా అధ్యక్షులు బెక్కం అశోక్, బిజెపి, బిజెవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



మున్సిపాలిటీ అధికారులతో సమీక్ష సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మున్సిపాలిటీలోని అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రస్తుత వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధం, డ్రైనేజీ, వర్షపు నీటి నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మున్సిపాలిటీలోని అన్ని విభాగాలకు సంబంధించిన విధుల్లో ఎలాంటి జాప్యంలేకుండా,ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, వేగంగా అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వి. రాఘవేంద్ర, మేనేజర్, టీపీఓ, ఏఈ, జేఏఓ,ఆర్ఓ,ఎస్ఐ,వార్డు ఆఫీసర్లు,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్

కోరుట్ల,ప్రభాతవార్త :





కోరుట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు పోలీస్‌స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రౌడీ షీటర్లు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా,శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా,ఎలాంటి నేరాలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీ షీటర్ల ఫోటోలు,వివరాలతో ప్లెక్సీ ఏర్పాటు చేసి,వారి కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్ఐ శ్యామ్‌రాజ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

మండల ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని,వాటికి సత్వర పరిష్కారం చూపేందుకు ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండల ప్రజాపరిషత్ కార్యాలయం, కోరుట్లలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వోదెల రామకృష్ణ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 4, జిల్లా ఉన్నతాధికారుల సూచనల మేరకు మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలు, వినతులను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందవచ్చని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమానికి మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై, ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను పరిశీలించి, సంబంధిత శాఖల పరిధిలోని సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. పరిష్కరించడానికి వీలుకాని సమస్యలపై సంబంధిత ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాలని సూచించారు.

అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఇల్లంతకుంట,ప్రభాతవార్త :

మండలములోని పొత్తూరు గ్రామ శివారు బిక్కవాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని స్టేషన్ కు తరలించినట్లు అదనపు ఎస్ ఐ లక్పతి పేర్కొన్నారు.సమాచారం మేరకు పొత్తూరు గ్రామానికి చెందిన కుంభం శ్రీనివాస్ అను వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా రాత్రిపూట ట్రాక్టర్ నంబర్ టిజీ 23 టి 0047 నందు ఇసుక తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు.కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

తాటి,ఈత,చెట్ల పెంపకానికి ప్రతి "సొసైటీ" కి ఐదుఎకరాల చొప్పున భూమి ఇవ్వాలి

– కలుగీత కార్మిక సంఘం, రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ
– ఆగస్టు 2, నుండి 18, వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్యయాత్ర
– నేటికి గీతన్నల చైతన్యయాత్ర

కోరుట్ల, ప్రభాతవార్త:



తాటి,ఈత,చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి 5, ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్ర వారం కోరుట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు గీత అన్నల చైతన్య యాత్ర, చేరుకోవడంతో గీత కార్మికులు, గౌడ్ అన్నలు అందరూ ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ మాట్లాడుతూకల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 2, నుండి 18, వరకు అమరుల యాధిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. పెన్షన్ 4, వేలకు పెంచు తామని, ఎక్స్‌గ్రేషియా 10, లక్షలు ఇస్తామని అవి కూడా నెల రోజుల లోపే ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో చెప్పారని, కానీ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదన్నారు. వృత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా 20,కోట్ల రూపాయలు అధికారంలోకి వచ్చి 30, నెలలు దాటినప్పటికీ ఇవ్వలేదని అన్నారు. 50, సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ కొత్తగా ఎవరి దరఖాస్తులు స్వీకరించడం లేదన్నారు. మేము కొత్తగా కోరికలు ఏమి కోరడం లేదని మీరిచ్చిన వాగ్దానాలే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ఏరియా లోని సొసైటీలను పునరుద్ధరించి వారికి సంక్షేమ పథకాలు వర్తింప చేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వృత్తిలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం ఇస్తుందని అన్నారు. రాష్ట్రంలో సభ్యత్వం కలిగిన వాళ్లు 2, లక్షల 30, వేల మంది ఉండగా కేవలం 30, వేల మందికే ఇచ్చారన్నారు. వృత్తి చేసే వారందరికీ వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తాటి ఈత చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి ఐదు ఎకరాలు చొప్పున భూమి ఇవ్వాలని, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలను ప్రోత్సహించాలన్నారు. నందనము లోని నీరా ప్రాజెక్టు ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్లో నీరాకు కేటాయించిన 25, కోట్లు, సంక్షేమాని కి కేటాయించిన 67, కోట్లు వెంటనే విడుదల చేసి ఖర్చు చేయాలన్నారు. గీత కార్మికుల సమస్యలు పరిష్కారం కై ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకే ఈ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు 18, వరకు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని వారు డిమాండ్ చేశారు. బిసి సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు, తెలంగాణ గౌడ యువజన వేదిక రాష్ట్ర యువజన నాయకులు రమేష్ గౌడ్, గీత కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, తెలంగాణ గౌడ గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొన్నం తిరుపతి గౌడ్, బహుజన గలం వ్యవస్థాపక అధ్యక్షులు లింగంపల్లి నరేష్, ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఎం జె ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టు పెల్లి లక్ష్మణ్, గీతం నెల చైతన్య యాత్ర కు స్వాగ తించి సంఘీభావం తెలిపారు. గౌడ సంఘం సీనియర్ నాయకులు పుల్ల కిషన్ గౌడ్, ఏపూరి శ్రీనివాస్ గౌడ్, జగిత్యాల జిల్లా గౌడ సంఘం నాయకులు సుదవేణి భూమ గౌడ్, బూరుగు లక్ష్మి రాజ్యం, ఆయా మండలాల అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, చిలువేరి దశ గౌడ్, కొండ కిషన్ గౌడ్, గుమ్మడి లక్ష్మ నరసయ్య, పంజాల సత్యనారాయణ, కొడిమ్యాల మల్లయ్య, అంబర్ పేట గంగాధర్ గౌడ్, కోరుట్ల, వేములవాడ, నియోజకవర్గం, లోని వివిధ గీతా కార్మికులు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గౌడ యువజన సంఘం ఆర్థిక సహాయం

చొప్పదండి,ప్రభాతవార్త :



పట్టణానికి చెందిన గౌడ కులస్తులు బత్తిని రవి అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం గౌడ యువజన సంఘం సభ్యులు రవి కుటుంబాన్ని పరామర్శించి 5 వేలు రూపాయిలు ఆర్థిక సహాయం తో పాటు ఎస్ కె పౌల్ట్రీ యజమాని బత్తిని కర్ణాకర్ 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పుదరి మధు, బూరుగు నరేష్, బత్తిని ప్రవీణ్, బట్టు నరేష్, బత్తిని ప్రశాంత్, బత్తిని శ్రీను,రాజేందర్ లు పాల్గొన్నారు.

పెద్దపల్లి జిల్లా మానవ హక్కుల పరిరక్షణ కమిటీ నియామకం

జిల్లా అధ్యక్షుడిగా కొమ్ము ఓదెలు
మానవ హక్కుల ఉల్లంఘనపై బాధితులకు అండగా నిలుస్తాం
ప్రజలకు రాజ్యాంగ హక్కులపై అవగాహన కల్పిస్తాం
అధికారుల దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి



గోదావరిఖని ,ప్రభాతవార్త:హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఆఫ్ ఇండియా పెద్దపల్లి జిల్లా కమిటీని శుక్రవారం ప్రకటించారు. సంస్థ కార్యాలయంలో నిర్వహించిన నియామక కార్యక్రమంలో సంస్థ జాతీయ చైర్మన్, వ్యవస్థాపకుడు మహమ్మద్ తక్దిర్ అలీ, నేషనల్ వర్కింగ్ చైర్మన్ మ్యాకల పరశురాములు, నేషనల్ జనరల్ సెక్రెటరీ సనా కలిసి నూతన కమిటీని ప్రకటించారు.జిల్లా అధ్యక్షుడిగా కొమ్ము ఓదెలు, ఉపాధ్యక్షులుగా గోలి మహేందర్, బి. శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీగా జి. సత్యనారాయణ, అదనపు జనరల్ సెక్రెటరీగా ఎం. శశికాంత్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీగా జి. మధు నియమితులయ్యారు. ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా నర్రా శ్రీనివాస్, బోయిని రాజు, మీడియా సెక్రెటరీగా బోయిని ప్రసాద్ బాధ్యతలు స్వీకరించనున్నారు.మహిళా విభాగం అధ్యక్షురాలిగా జాగటి శాంత, ఉపాధ్యక్షురాలిగా పున్న వాణి, జనరల్ సెక్రెటరీగా కోటగిరి సరితను నియమించారు.ఈ సందర్భంగా మహమ్మద్ తక్దిర్ అలీ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో మానవ హక్కుల పరిరక్షణకు సంస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. హక్కుల ఉల్లంఘనకు గురైన వారికి అండగా నిలిచి, రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, చట్టపరమైన పరిధిలో పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.నూతన కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ సంస్థ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ జిల్లా నాయకులు, సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రావుస్ పాఠశాలలో ఘనంగా
విద్యార్థి క్యాబినెట్ ఎన్నికలు
ఓటు వేసిన డిప్యూటీ మేయర్ సునీల్ రావు



కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:స్థానిక భగత్‌నగర్‌లోని రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో పాఠశాల విద్యార్థుల క్యాబినెట్ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం అనేది ప్రభుత్వం, రాజ్యాంగం అందించిన అత్యంత గొప్ప ఆయుధం అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అనేవి చాలా కీలకమైన పాత్ర పోషిస్తాయని, అవి ఎల్లప్పుడూ నిష్పక్ష పాతంగా, రహస్యంగా జరగాలని తెలియజేశారు. ఎన్నికల్లో గెలుపొందబోయే విద్యార్థి హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఆయన పలు సూచనలు చేశారు. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు తమపై ఉంచిన బాధ్యతను ఏమాత్రం విస్మరించకూడదని, అంకితభావంతో పని చేయాలని సూచించారు. తోటి విద్యార్థులకు నిరంతరం సేవ చేస్తూ, వారికి అన్ని విధాలా అండగా నిలవాలని ఆయన చెప్పారు. పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేయాలని దిశానిర్దేశం చేశారు. అన్ని విషయాల్లోనూ ముందుకెళ్తూ ఆదర్శవంతమైన నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన స్వయంగా ఒక ఓటరుగా మారి హెడ్ బాయ్, హెడ్ గర్ల్ అభ్యర్థులకు తన ఓటును వేశారు. ఈ ఎన్నికల యొక్క ప్రధాన ఆకర్షణగా, పాఠశాల చరిత్రలో తొలిసారిగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు విద్యార్థులు రూపొందించిన ఈవీఎం మిషన్స్ ద్వారా పోలింగ్ ప్రక్రియను నిర్వహించామని పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

చట్టబద్ధమైన దత్తతే క్షేమం
కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త:



చట్టబద్ధమైన దత్తతే క్షేమమని, పిల్లలు లేని దంపతులు దత్తతకు ముందుకు రావాలని జిల్లా సంక్షేమ అధికారి యం.సరస్వతి అన్నారు. శుక్రవారం పెద్దపల్లి గోదావరిఖనికి చెందిన దంపతులకు కరీంనగర్ శిశు గృహలోని నాలుగు నెలల బాబును దత్తత అందించారు. దత్తత తీసుకోవాలనుకునేవారు పూర్తి సమాచారం నిమిత్తం జిల్లా పరిషత్ లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ కళింగ శేఖర్, బి.రాధ, డిసిపిఓ పర్వీన్, శిశు గృహ ఇంచార్జ్ అపూర్వ, సూపరింటెండెంట్ నర్మద, కరీంనగర్ జిల్లా సిడిపిఓ లు కవిత, శ్రీలత, సుగుణ, నర్సింగరాణి, జె.తిరుపతి, సంపత్, మునిగంటి రాజ్ కుమార్, సాదినేని రమేష్, మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా శ్రావణ శుక్రవార వేడుకలు
జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రంలోని అరవింద నగర్‌లో గల శ్రీ అభయాంజనేయ దేవాలయంలో శ్రావణ మాసం మొదటి శుక్రవారాన్ని పురస్కరించుకుని ఆధ్యాత్మిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం వేద మంత్రోచ్చారణల మధ్య పల్లకి సేవ, ఊంజల్ సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా జరిపించారు. శ్రావణ మాస తొలి శుక్రవారం కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఆధ్యాత్మిక శోభతో ముస్తాబైన ఈ వేడుకల్లో ఆలయ కార్యవర్గ సభ్యులు, అర్చకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

జగిత్యాలలో హర్ ఘర్ తిరంగా
జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా భారత్ సురక్ష సమితి కార్యాలయంపై జాతీయ జెండాను శుక్రవారం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏసీ స్ రాజు,చిట్ల గంగాధర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'హర్ ఘర్ తిరంగా' పిలుపు దేశ ప్రజల్లో జాతీయ భావన, ఐక్యతను మరింత బలోపేతం చేస్తోందన్నారు. ప్రతి భారతీయుడు జాతీయ జెండాను గౌరవిస్తూ దేశం పట్ల తన బాధ్యతను చాటాలని పిలుపునిచ్చారు.త్రివర్ణ పతాకం భారతదేశ స్వాతంత్ర్య పోరాటం, అమరవీరుల త్యాగాలు, దేశ ప్రజల ఐక్యతకు ప్రతీక అని అన్నారు. యువత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి నాయకులు, కౌన్సిలర్ అరవ లక్ష్మి, జిల్లా ప్రధానకార్యదర్శి అక్కినపెల్లి కాశీ నదం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, వేముల పొచ్చామల్లు, ఎడమల వెంకట్ రెడ్డి, నారెందులా శ్రీనివాస్, వేముల దేవరజాం, గొల్లపల్లి సత్యనారాయణ, కృష్ణ, గడసు భుమన్న, చిలుక రాజన్న, బొందుకురి శ్రీనివాస్, కొత్తకొండ బలన్నా, సిరిపురం గంగారాం, బషెట్టి దుబ్బరాజం తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి నిత్యవసర సరుకులు అందజేత
రామగిరి ప్రభాతవార్త కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ ఆది వరహాస్వామి ఆలయానికి అన్నదానం కొరకు జూలపల్లి చెందిన గుండా శ్రీనివాస్ నిత్యవసర సరుకులను అందజేశారు. జూలపల్లి గ్రామానికి చెందిన గుండా శ్రీనివాస్ తన కుమారుడికి ఉద్యోగం వచ్చి.. మొదటి వేతనం తీసుకున్న సందర్భంగా.. ఆదివరాహస్వామి దేవస్థానానికి నిత్యవసర బియ్యం, పప్పు దినుసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఇవో కాంతారెడ్డి, డైరెక్టర్లు తీగల రాజయ్య గౌడ్, చాట్ల రాయమల్లు, కొంతం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కళ్యాణ లక్ష్మిపై స్టే
కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష్య వల్లనే పేదవారి పెళ్లిళ్లకు ఆసరాగా నిలిచే కళ్యాణ లక్ష్మి పథకంపై కోర్టులో ప్రభుత్వం తరఫున సరైన సమాధానం ఇవ్వకపోవడం వల్లే స్టే విధించిందని మాజీ ఐ డి సి చైర్మన్ ఈద శంకర్ రెడ్డి అన్నారు గంగారం గ్రామంలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు, రైతుల ఆవేదనను పట్టించుకోకుండా పాలక, ప్రతిపక్ష నాయకులు కేవలం శిలాఫలకాలు, గ్రూపు తగాదాల కోసం ప్రాధాన్యమిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. .బిఆర్ఎస్ పాలన ముగిసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా పక్కనబెట్టారని ఆరోపించారు. ఒకపక్క పంటలకు నీటి ఎద్దడి తలెత్తికరువుతాండవిస్తుంటే నివారణచర్యలుశూన్యమన్నారు. రైతులు పండించిన మక్కలు కొనుగోలు చేయడానికి బార్డాన్ సరిగా లేదని, కొనుగోలు చేసిన పంటకు నిధులు చెల్లించడంలో ఆలస్యం చేస్తున్నారని మండిపడ్డారు. అలాగే నన్న వడ్లకు ఇస్తామన్న బోనస్ ఇంకా పెండింగ్‌లోనే ఉందన్నారు."తులం బంగారం హామీ ఏమైంది? ఇందిరమ్మ ఇళ్ల జాడ ఎక్క? హంగామా ఎక్కువ.. పని తక్కువ అన్నట్లుగా ఈ ప్రభుత్వ పాలన సాగుతోంది" అని ఎద్దేవా చేశారు.యువతకు ఉపాధి, విద్యారంగ అభివృద్ధి మాటలకే పరిమితమైందని విమర్శించారు. ఇంజనీరింగ్ కాలేజీలకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లను ఆపేస్తున్నాయని తెలిపారు. ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలలో లక్షలాది రూపాయల ఫీజుల దోపిడీ జరుగుతున్నా ప్రభుత్వం కనీస చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పుడున్న పాలక, ప్రతిపక్ష నాయకులు రెండేసి సార్లు గెలిచి తమ ముఖాలు చూపించారు అని ఇద్దరూ కలిసి ఆడుతున్న నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు. పాత ముఖాలను పక్కనబెట్టి, కొత్త నాయకుడి ఎన్నుకోవడానికి పెద్దపల్లి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.పెద్దపల్లికి ఉన్న ప్రశాంత రాజకీయ సంస్కృతిని డిస్టర్బ్ చేయవద్దని, డబ్బులు పెట్టి కొనడం, గ్రూపులు పెంచి గొడవలు పెట్టడం మానుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకుని ప్రజల, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఓదెలలో ప్రతి సోమవారం ప్రజావాణి
-ఎంపీడీవో అనిల్ రెడ్డి
ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలం ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఈనెల 17 నుంచి ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అనిల్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలు, తమ సమస్యలు, ఈనెల 17 ప్రతి సోమవారం నుండి ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని వాటి సమస్యలను సంబంధిత అధికారులు సమస్యలను పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అనిల్ రెడ్డి తెలిపారు

దివ్యాంగులకు ఉచితంగా సహాయ ఉపకరణాల పంపిణీ
కలెక్టర్ కోయ శ్రీహర్ష
ఆగస్టు 17న గోదావరిఖనిలో ప్రత్యేక నిర్ధారణ శిబిరం

పెద్దపల్లి, ప్రభాతవార్త: దివ్యాంగులకు ఉచితంగా సహాయ ఉపకరణాల పంపిణీకి ప్రత్యేక నిర్ధారణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం నియోజకవర్గంలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించేందుకు అలీంకో సంస్థ సహకారంతో ఆగస్టు 17న ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు గోదావరిఖనిలోని ఆర్‌జీ1 సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రామగుండం, పాలకుర్తి, అంతర్గాం ప్రాంతాల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్, మూడు చక్రాల రిక్షా, వీల్‌చైర్, చంక కర్రలు, చేతి కర్రలు, బధిరులకు హియరింగ్ ఎయిడ్స్, అంధులకు ప్రత్యేక మొబైల్ ఫోన్లు, మానసిక దివ్యాంగులకు ప్రత్యేక కిట్లు అందిస్తామని తెలిపారు. బ్యాటరీ ట్రైసైకిల్ కోసం 80 శాతం వైకల్యం ఉండి చేతులు సాధారణంగా పనిచేయాలని, ఇతర పరికరాలకు 40 శాతం వైకల్యం ఉండాలని పేర్కొన్నారు. సదరం పత్రం, యూడీఐడీ కార్డు లేదా రసీదు, ఆధార్ కార్డు, ఆదాయ పత్రం, ఫొటోలు తీసుకురావాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణాల్లో రూ.2.50 లక్షలు ఆదాయ పరిమితి ఉందని, వయస్సు 16 ఏళ్లు దాటాలని చెప్పారు. యూడీఐడీ లేనివారు స్వావలంబన్ కార్డు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గత 3 ఏళ్లలో ఉపకరణాలు పొందిన వారికి ప్రాధాన్యం ఉండదని, వివరాలకు 9440852495, 9550796597 నంబర్లలో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

పెన్షన్ దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రాలు త్వరితగతిన జారీ చేయాలి

- తహశీల్దార్‌కు మెట్‌పల్లి పట్టణ బీఆర్ఎస్ నేతల వినతి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న అర్హులైన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుతూ మెట్‌పల్లి పట్టణ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. పెన్షన్ దరఖాస్తుల ప్రక్రియలో అవసరమైన ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలను త్వరితగతిన జారీ చేయాలని నాయకులు కోరారు. ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం కారణంగా వృద్ధులు, పేదలు, అర్హులైన లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. అర్హులైన



దరఖాస్తుదారుల దరఖాస్తులను త్వరగా పరిశీలించి, అవసరమైన ధ్రువీకరణ పత్రాలను వీలైనంత త్వరగా అందించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ నాయకులు పూదారి సుధాకర్ గౌడ్, భీమనాతి సత్యనారాయణ, ఏనుగందుల శ్రీనివాస్ గౌడ్, మొరపు తేజ, లంక గంగాధర్, ఆకుల ప్రవీణ్, విష్ణు, జక్కం బాబు, ధ్యావనపెల్లి ప్రసాద్, జావిద్, శ్యామ్, రమేష్, మహేష్, మొరపు చిరంజీవి పాల్గొన్నారు.

ఆదర్శం గల్ఫ్ మిత్ర బృందం

మల్లాపూర్ ప్రభాతవార్త: మల్లాపూర్ మండలంలోని గల్ఫ్ మిత్ర బృందం ఆదర్శంగా నిలుస్తుంది.వేంపల్లి గ్రామానికి చెందిన గణవేణి మహేష్ యాదవ్ అనారోగ్యంతో మరణించినారు . శుక్రవారం రోజున ఆ కుటుంబానికి భరోసా ఇచ్చి నగదు అందజేశారు. గల్ఫ్ మిత్ర బృందం ఇంతవరకు సుమారు 10 కుటుంబాలకు 5000 రూపాయల రూపాల చొప్పున 10 కుటుంబాలు నాదుకొని ఆదర్శంగా నిలుస్తున్నారు వీరిని ఆదర్శంగా తీసుకొని మరికొందరు ముందుకు రావాలని అంటున్నారు.ఆయన కుటుంబానికి భరోసా ఇవ్వాలనే మంచి ఆలోచనతో "వేంపల్లి గల్ఫ్ మిత్ర బృందం " సభ్యులు 5,0000/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గల్ఫ్



మిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.

పాంచజన్య సంకల్ప సభ

- ఘనంగా పోస్టర్ ఆవిష్కరణ

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

తెలంగాణ రక్షణ సేన (టీ ఆర్ఎస్)పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 31న నిజామాబాద్ జిల్లాలో నిర్వహించనున్న పాంచజన్య సంకల్ప సభ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం సభకు సంబంధించిన పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి, కోరుట్ల ఇన్‌చార్జి డాక్టర్ రఘు, తెలంగాణ రక్షణ సేన పార్టీ రాష్ట్ర నాయకులు నవీన్ చారి, పార్లమెంట్ ఇన్‌చార్జి అలీం భాయ్, నిజామాబాద్ జిల్లా ముఖ్య నాయకులు, టీఆర్ఎస్ తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ.. తెలంగాణ రక్షణ సేన పార్టీ ఏర్పాటు అనంతరం తొలిసారిగా తన సొంత జిల్లా నిజామాబాద్‌కు కల్వకుంట్ల కవిత విచ్చేస్తున్న నేపథ్యంలో ఆమెకు ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకులు నవీన్ చారి మాట్లాడుతూ.. తెలంగాణ కోసం అనేక పోరాటాలు చేసిన కవిత తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్నారని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, మహిళలకు రిజర్వేషన్లు, బీసీలకు న్యాయమైన



ప్రాతినిధ్యం, అణగారిన వర్గాల హక్కులు, ఉచిత విద్య, ఉచిత వైద్యం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే పాంచజన్య సంకల్ప సభ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. పార్లమెంట్ ఇన్‌చార్జి అలీం భాయ్ మాట్లాడుతూ.. మైనార్టీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఆగస్టు 31న నిజామాబాద్‌లో జరిగే పాంచజన్య సంకల్ప సభను భారీ జనసమీకరణతో విజయవంతం చేస్తామని పార్టీ నాయకులు తెలిపారు. సమావేశంలో పార్టీ నేతలు అజార్ భాయ్, చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, లింగంపల్లి సంజీవ్, అడ్డగట్ల

ప్రభుత్వ పాఠశాలలో ఋతుక్రమ శుభ్రత గది ప్రారంభం

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

మండలంలోని వెల్లుల్లి లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికల కోసం ఋతుక్రమ శుభ్రత నిర్వహణ కార్నర్,ఇన్సినరేటర్ ను మండల విద్యాధికారి కొండ కనకతార,మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అజిత్ రెడ్డి,సర్పంచ్ గూడూరు తిరుపతి లు శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యాధికారి కనక తార మాట్లాడుతూ.. పాఠశాలలో చదివే బాలికలు నెలసరి పీరియడ్స్ వచ్చినప్పుడు పాఠశాలకు కొద్ది రోజులు గైర్హాజర్ అవుతున్నారని, దీన్ని అరికట్టడానికి శానిటరీ నాప్కిన్స్ పాఠశాలలోనే అందిస్తూ ఫ్రెండ్లీ టీచర్ ఆధ్వర్యంలో మెన్సువల్ హైజిన్ మేనేజ్మెంట్ కార్నర్ ను ఏర్పాటు చేయడం బాలికలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.మండల వైద్యాధికారి అజిత్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి ఒక్క విద్యాసంస్థలో ఇటువంటి కార్నర్ లు ఎంతో అవసరమని,బాలికల విషయంలో ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి చూపిన చొరవ అభినందనీయమని తెలిపారు.సర్పంచ్



తిరుపతి మాట్లాడుతూ.. ప్రభుత్వం 50 కి పైగా బాలికలు చదువుచున్న ప్రతి హైస్కూల్ కి వాడిన శానిటరీ పాడ్స్ ను కాల్చివేసే ఇన్సినరేటర్ ను అందివ్వడం చాలా సంతోషకరమని తెలిపారు.ఈకార్యక్రమంలోఉప సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,పాఠశాల కమిటీ చైర్మన్ పోచంపల్లి లక్ష్మి, ఆయుర్వేద వైద్యులు శ్రీవాణి,జిపివో లు నాగరాణి,రాజేశం,ఏఎన్ఎమ్ సువర్ణ,తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ చైర్మన్ వేణుగోపాల్‌కు సన్మానం

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త: పార్టీ సిద్ధాంతాలను గుండెల్లో నింపుకుని,కాంగ్రెస్ జెండాను భుజాన మోస్తూ,కష్టకాలంలోనూ పార్టీ కోసం పని చేస్తున్న గంప వేణుగోపాల్ టీపీసీసీ సంఘటన్ సృజన్ అభియాన్(ఎస్ఎస్ఏ) చైర్మన్‌గా నియామకమైన సందర్భంగా హైదరాబాద్ గాంధీ భవన్‌లో మెట్‌పల్లి మండలం వేంపేట్ గ్రామ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కోఆర్డినేటర్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో యువ నాయకులు మ్యాదరి శివాగ్ని,మగ్గిడి నందు,అచ్చంపేట నియోజకవర్గ యువ నాయకుడు వంగనూర్ శివకుమార్,నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ యువ



నాయకుడు మల్లె సునీల్,ఎన్ఆర్ఐ యువ నాయకుడు సూర్య రోహన్ దత్,తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

నిర్లక్ష్యం ఎవరిదో మా పాలిట శాపం అయింది

మల్లాపూర్ ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొన్నిచోట్ల హౌసింగ్ అధికారుల చిన్నపాటి నిరక్ష్యాన్నికి నిరుపేద కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన డోన్పాల్ అరుణ కు మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఆర్థిక ఇబ్బందులతో నిర్మించుకోకపోవడంతో కొన్ని రోజుల



అనంతరం అధికారులు సంప్రదించి వారి ఇచ్చిన సూచనల మేరకు ఇంటి నిర్మాణం చేపట్టామని, కానీ బేస్మెంట్ లెవెల్ వచ్చినప్పటికీ కూడా మొదటి విడత బిల్లు రాకపోవడంతో అధికారుల చుట్టూ తిరుగుతున్నామని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు అరుణ ఆందోళన చెందుతూ అధికారులను వేడుకుంటుంది. అధికారులు నిర్మాణ మొదటి దశలో ఉండగానే వచ్చి ఫోటోలు తీసుకుని క్యాప్చర్ కూడా చేశారని, కానీ నేటి వరకు డబ్బులు రాకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని సంబంధిత అధికారులు తమకు న్యాయం చేయాలని అరుణ అధికారులను కోరుతున్నారు. తమకు బిల్లు రాకపోవడానికి కొందరు రాజకీయ నేతలు అధికారులపై ఒత్తిడి తీసుకురావడమే ప్రధాన కారణంగా కనిపిస్తుందని బాధితురాలు అరుణ భర్త సురేష్ ఆరోపించారు. నిరక్ష్యం ఎవరిదో ఏమోగానీ ఇందిరమ్మ ఇంటి బిల్లు రాక మాకు శాపంగా మారిందని అరుణ కన్నీరు మున్నీరవుతుంది.

ఆపరేషన్ కోసం రూ.2.50 లక్షల ఎల్ఓసీ అందజేత

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: మెట్‌పల్లి పట్టణంలోని ఇంద్రానగర్‌కు



చెందిన సత్తే మహేష్ కుమార్-కవిత దంపతుల కుమార్తె ఆపరేషన్ కోసం నిమ్స్‌లో చికిత్స నిమిత్తం రూ.2.50 లక్షల ఎల్ఓసీని మంజూరు చేయాలని టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్రావును కోరగా రాష్ట్ర ఐటీ సెల్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ 2.50 లక్షల ఎల్ వో సి చెక్కును మంజూరు చేయించారు కాగా శుక్రవారం మెట్ పల్లి లోని సుజిత్ రావు నివాసంలో బాధిత కుటుంబానికి టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అందజేశారు.కుమార్తె చికిత్సకు రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావులకు మహేష్ కుమార్-కవిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు దామెర రాజశేఖర్ రెడ్డి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి రెడ్డి, పాత దాంరాజ్‌పల్లి ఉపసర్పంచ్ ఇప్పపల్లి గణేష్, సీనియర్ నాయకులు లోక ప్రతాప్ రెడ్డి, మామిడి రాజశేఖర్ రెడ్డి, ఎండీ సల్మాన్ ఖాన్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే బెదిరింపులకు గురి చేస్తున్నాడు

మల్లాపూర్ ప్రభాతవార్త:

అత్త సర్పంచ్ కాగా ఆమె స్థానంలో అల్లుడు పెత్తనం చేలాయిస్తున్నాడని అధికారులకు ఫిర్యాదు చేసి ప్రశ్నిస్తే చంపుతానంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని బీజేపీఎం మండల అధ్యక్షుడు పందిరి నాగరాజు అన్నారు. ఈ మెరకు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ వాల్గొండ గ్రామ సర్పంచ్ వసంత అల్లుడు తనను చంపేస్తాను అంటూ బహిరంగంగానే మాట్లాడుతూ బెదిరిస్తున్నాడని, తనకు ప్రాణహాని ఉందంటూ తాను పోలీస్ స్టేషన్కు ఆశ్రయించానని స్పందించిన పోలీసులు తక్షణమే విచారణ చేపట్టి కేసులు కూడా నమోదు చేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు అందరికీ ఉందని ఇలా బహిరంగంగా బెదిరింపులకు పాల్పడడం సరైనది కాదని ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరుతున్నానని అన్నారు.

రైతులకు వెన్నుదన్నుగా ప్యాక్స్ లు నిలవాలి

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు వెన్ను దన్నుగా నిలవాలని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శుక్రవారం మండల కేంద్రములో జరిగిన ఇల్లంతకుంట ప్యాక్స్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముందుగా మండలములోని రేపాక నుండి ఇల్లంతకుంట వరకు భారీ బైకు ర్యాలీ నిర్వహించి వివేకానంద విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాల వేసి నివాళులు అర్పించారు.నూతనంగా ఎన్నికైన చైర్మన్ ఊట్కూరి వెంకట రమణారెడ్డి,వైస్ చైర్మన్ గా యాస తిరుపతి, డైరెక్టర్లు సొల్ల కవిత,ఉప్పుల సంజీవరెడ్డి, సింగిరెడ్డి లక్ష్మి, కేతిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి,కోనేటి నర్సయ్య,ముక్కిస ఎల్లారెడ్డి,గుండ వెంకటేశం,ఎలుక అనిల్ కుమార్, ఏలేటి మాధవరెడ్డి, జూప బాల్ రెడ్డి, ఒగ్గు రమేశ్ ల తో సిఈవో రవీందర్ ప్రమాణం స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సహకార సంఘాలు రైతులకు వెన్నుదన్నుగా నిలవాలన్నారు.రైతులకు సకాలంలో రుణాలు, ఎరువులు,విత్తనాలు అందేలా చూడటమే పాలకవర్గాల ప్రధాన బాధ్యత అని ఆయన గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని,సన్న బియ్యం పంపిణీ,రుణమాఫీ,రైతు భరోసా వంటి పథకాలు ప్యాక్స్ ల ద్వారానే రైతులకు అందుతున్నాయన్నారు.అవినీతికి తావు



లేకుండా, రైతు సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించేలా పని చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.సహకార సంఘాలు రాజకీయాలకు అతీతంగా రైతుల ప్రయోజనాల కోసం పనిచేసినప్పుడే వాటి లక్ష్యం నెరవేరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నూతన పాలకవర్గం కోరినట్లు గోదాముల నిర్మాణం కోసం స్థల కేటాయింపుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్యాక్స్ నూతన చైర్మన్ ఊట్కూరి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పాటుపడతానన్నారు. రైతుల నమ్మకాన్ని వమ్ము చేయనని ఆయన స్పష్టం చేశారు.చైర్మన్ గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి, ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో మరమ్మతులు చేపట్టాలి

- సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి
- నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు సందర్శన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

సాంకేతిక పరిజ్ఞానంతో ప్రాజెక్టు మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం నిజాం కాలంలో నిర్మించిన గంభీరావుపేట మండలం నర్మా ల ఎగువ మానేరు ప్రాజెక్టును సందర్శించారు. మానేరు పరిరక్షణకై ప్రజా చైతన్య యాత్ర ప్రారంభించారు. మరమ్మతులకు నోచని ఆప్రాను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలోని మూడు మండలాలకు జీవనాడిగా ఉన్న ప్రాజెక్టుకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 194551 మధ్య అప్పటి నిజాం ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టు 75 ఏళ్లు గడుస్తున్నా అప్పటినుండి నేటి వరకు ప్రాజెక్టుకు ఎలాంటి మరమత్తులు జరగలేదన్నారు. ఏండ్ల తరబడిగా ప్రాజెక్టు నిరక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మిషన్ కాకతీయ పేరుతో చెరువుల పూడికతీత చేపట్టామని ప్రకటించినప్పటికీ, ప్రాజెక్టులో భారీగా పేరుకపోయిన పూటికను తీయకపోవడం విచారకరమన్నారు. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వంలో మార్పు కనిపించడం లేదన్నారు. స్థానిక ప్రజలు, జేపీసీ నాయకులు నర్మాల బచావో పేరిట పలుమార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు సమర్పించిన శాశ్వత పరిష్కారం చూపడం లేదని పేర్కొన్నారు. 2.2 టీఎంసీల నీటి సామర్థం గల ప్రాజెక్టు ప్రస్తుతం పూడిక కారణంగా కేవలం 1.2 టీఎంసీలకే పరిమితమైందన్నారు. ముస్తాబాద్, గంభీరావుపేట మండలాలు మెట్ట ప్రాంతాలు కావడంతో ఇక్కడి రైతులకు నర్మాల ప్రాజెక్టు వరప్రసాదంగా మారిందని అన్నారు. ప్రాజెక్టులో పేరుకుపోయిన పూడికను పూర్తిగా తొలగించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరమ్మతులు చేపట్టాలని కోరారు. ప్రస్తుతం ప్రాజెక్టులో గేట్లు కూడా లేకపోవడం వల్ల



నీటి నిల్వ సామర్థం మరింత తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో దాదాపు 22 వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంగా ప్రాజెక్టును నిర్మించి తాగునీరు, సాగునీటి అవసరాలను తీర్చడంలో ప్రాజెక్టు కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశాలు ఉన్నాయని, అందుకోసం ప్రభుత్వం రూ.500 కోట్లు కేటాయించి సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఇట్టి విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు సంబంధిత అధికారులను కలిసి వినతిపత్రం అందచేయునునట్లు తెలిపారు. అవసరమైతే ప్రతినిధి బృందంతో కలిసి ముఖ్యమంత్రిని నేరుగా కలిసి సమస్యను వివరిస్తామన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు 9వ ప్యాకేజీ పనులను కూడా ప్రభుత్వం తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఎల్లంపల్లి, మిడ్ మానేరు, కొండపోచమ్మ వంటి ప్రాజెక్టులతో అనుసంధానం ద్వారా నర్మాల ప్రాజెక్టుకు శాశ్వతంగా నీటి సరఫరా జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రాజెక్టును కాపాడేందుకు సీపీఐ కంకణం కట్టుకుందని, ప్రాణం ఉన్నంత వరకు సమస్యపై పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో ఎరువులకు కొరత లేదు

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:

జిల్లాలో పంటల సాగు కోసం ఎరువుల కొరత లేదని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.జిల్లాలో ఎరువుల సరఫరా, నిర్వహణ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మార్క్ ఫెడ్, మార్కెటింగ్,సహకారశాఖ,గ్రామీణాభివృద్ధిశాఖ, వ్యవసాయ శాఖ అధికారితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలో సాగుకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.జిల్లాలో పంటల సాగుకు అనుగుణంగా కావలసిన అన్ని ఎరువులు ఇక్కడే నిల్వ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ



నిర్ణయించిన ధరకే విక్రయాలు చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు తమ పరిధిలోని అన్ని ఎరువుల షాపుల్లో తనిఖీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అష్జల్ బేగం, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ డీఎం హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

17 నుండి మండలాలలో ప్రజావాణి కార్యక్రమం

మల్యాల, ప్రభాతవార్త:

ఇకపై ప్రతి సోమవారం మండలాలలో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిర్ణయించడంతో, ఈనెల 17 సోమవారం రోజు మల్యాల మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజావాణి నోడల్ అధికారి, మల్యాల ఎంపీడీవో స్వాతి కోరారు, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని, ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తులను ప్రజావాణిలో అందజేయాలని కోరారు,

సిరిసిల్ల వార్త

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి

- సిఐ నాగేశ్వరరావు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్లపల్లి మండలం మండేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సిఐ నాగేశ్వరరావు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నతరంగాల్లో ఎదగాలని,క్రమశిక్షణతో చదువుకోవాలని పేర్కొన్నారు. సోషల్ మీడియా,సెల్‌ఫోన్ వాడరాదని ఫేస్‌బుక్, ఇంస్టాగ్రామ్ వంటి వాటివి వాడడం వలన నిత్యం ఫోన్ కీ ఆడాక్ట్ అవుతున్నారని హ్యాకర్స్ వీటిని ఆసరా చేసుకుంటున్నారని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు గుడ్ టచ్,బ్యాడ్‌టచ్ పైన అవగాహన కల్పించారు. చట్టాల పైన అవగాహన కల్పిస్తూ సత్ప్రవర్తనలతో ఎదగాలన్నారు.ప్రతి ఒక్క విద్యార్థిని భవిష్యత్తులో ఉన్నతరంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాధగోని సాగర్,కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు ధర్మరెడ్డి హారిక, ప్రధానోపాధ్యాయులు ఆరాధన, రామచంద్రరావు, విమల, అడిషనల్ ఎస్సై మల్లేశం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పంచామృత అభిషేకం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలోశ్రీ గోదాదేవి తిరు నక్షత్రం జన్మదినం సందర్భంగా అమ్మవారికి పంచామృతాల తో అభిషేకాలు,విషేష అలంకరణ, అష్టోత్తర శతనామాలు భక్తులు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో భక్తులు,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తు లు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ రచించిన దేశభక్తి గీతం ఆవిష్కరణ

సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని 17వ పోలీస్ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ మార్క వెంకటేష్ స్వయంగా రచించి పాడిన దేశభక్తి గీతాన్ని శుక్రవారం బెటాలియన్ కమాండెంట్ పి.జె.పి.సి. ఫటర్జీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలోనే కాకుండా కళా, సాహిత్య రంగాల్లో సిబ్బంది తమ ప్రతిభను చాటడం అభినందనీయమన్నారు. సమాజ రక్షణతో పాటు అంతర్గత ప్రతిభను వెలికితీసేలా బెటాలియన్ తరఫున ప్రోత్సాహం అందిస్తామని పేర్కొన్నారు. సరిహద్దుల్లో జవాన్ల త్యాగాలను, దేశభక్తిని చాటుతూ వెంకటేష్, రమేష్ కలిసి ఆలపించిన ఈ గీతం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొని రచయిత, గాయకులను అభినందించారు.

నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ వంజరుపల్లి గ్రామంలో 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లను అందిస్తామని స్పష్టం చేశారు. జగిత్యాల నియోజకవర్గానికి పింఛన్ల రూపంలో ప్రతి నెలా 47 కోట్లు విడుదల వుతుంటే, అందులో కేంద్ర ప్రభుత్వ వాటా కేవలం 40 లక్షలు మాత్రమేనని గుర్తుచేశారు.కేంద్ర ప్రభుత్వం యూరియా,డీఏపీ,పెట్రోల్,డీజిల్ ధరలను పెంచి రైతులపై పెట్టుబడి భారాన్ని మోపిందని,పిఎం కిసాన్ నిధుల విడుదలలోనూ అనేక నిబంధనలు విధించి ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని, అభివృద్ధి విషయంలో రాజకీయం చేయబోనని ఎమ్మెల్యే తెలిపారు.కక్ష సాధింపు చర్యలు తన విధానం కాదని,ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకుసాగుతానన్నారు. అలాగే వంజరుపల్లి గ్రామంలో రైతుల సౌకర్యార్థం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు తక్షణమే స్థలాన్ని కేటాయించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గజంగి నందయ్య,సర్పంచ్ అదరవేని గంగమల్లయ్య,ఉపసర్పంచ్ బొల్లె తిరుపతి భీమవ్వ,ఎఎంసి చైర్మన్





గడ్డం నారాయణరెడ్డి, ఎంపీడీఓ రమాదేవి,ఎంఆర్ఓ హకీం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,మాజీ పాక్స్ చైర్మన్ సదాశివ రావు,మాజీ ఎఎంసి చైర్మన్ నక్కల రవీందర్ రెడ్డి,సర్పంచుల ఫోరం నాయకుడు కట్ట రాజేందర్,మాజీ ఎంపీపీ మహేష్, ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొత్త పెన్షన్లలో వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్లు చేర్చాలి

మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

సారంగాపూర్ ప్రభాత వార్త :



కొత్త పెన్షన్లలో వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్లు చేర్చాలని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పేర్కొన్నారు సారంగాపూర్ మండలము లో ని రేచపల్లి గ్రామం లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి జిల్లా మాజీ తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కొత్త పెన్షన్ల మంజూరు అంశాలపై ఆమె మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండున్నర సంవత్సరాలు పూర్తయినప్పటికీ, కొత్తగా పెన్షన్ల కోసం పలుమార్లు దరఖాస్తులు స్వీకరించినా ఇప్పటివరకు అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదని దావ వసంత సురేష్ విమర్శించారు. ఈ నెల 31 వరకు కొత్త పెన్షన్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, గతంలో దరఖాస్తు చేసుకున్న వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.ఎన్నికల సమయంలో ప్రస్తుత పెన్షన్ కంటే రెండింతలు పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయలేదని ఆరోపించారు. వృద్ధాప్య పెన్షన్లు, బీడీ కార్మికుల పెన్షన్లతో పాటు మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని ప్రకటించిన మహాలక్ష్మి పథకాన్ని కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో బీడీ కార్మికులకు పెన్షన్ అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని ఆమె పేర్కొన్నారు. కుటుంబాలను పోషిస్తున్న బీడీ కార్మిక మహిళల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు.కేసీఆర్ ప్రభుత్వం ఆసరా పెన్షన్‌ను రూ.200 నుంచి రూ.2,016 వరకు పెంచిందని గుర్తుచేస్తూ, వృద్ధులను కుటుంబానికి, సమాజానికి విలువైన ఆస్తిగా చూడాలని అన్నారు. కొత్తగా మంజూరు చేసే పెన్షన్లలో వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్లను తప్పనిసరిగా చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కళ్యాణ లక్ష్మి పథకం విషయంలో కూడా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. అలాగే అర్హులైన దివ్యాంగులకు పెన్షన్లు అందేలా మండలాల వారీగా సదరం క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం మాత్రమే కాకుండా, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దావ వసంత సురేష్ అన్నారు. ప్రజల్లో నెలకొన్న అసంతృప్తిని తొలగించేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తేలు రాజు, మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు, నాయకులు జగన్ గంగారెడ్డి, రామచంద్ర రెడ్డి, రమేష్, భాస్కర్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం విఫలం

సిపిఐ రాష్ట్ర కారదర్శి వర్గ నభ్యుడు చాడ వెంకట్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:గత 12 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంతో పూర్తిగా విఫలమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి ఆరోపించారు. జగిత్యాల జిల్లా కేంద్రంతో శుక్రవారం చాడ పర్యటించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించి వెంకట్ రెడ్డి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ఎంతో మంది విద్యార్థులు రాత్రి, పగలు తేడా లేకుండా చదివి రాసిన నీట్ పరీక్ష లీకేజీ కావడంతో ఎంతో మంది విద్యార్థులు మృతి చెందడం కేంద్ర ప్రభుత్వ అసమర్థ పాలనకు చెంపపెట్టు అని మండిపడ్డారు. వ్యవసాయ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసి లక్షలాది ఎకరాల భూములను కార్పోరేట్ సంస్థలకు మాల్, మార్టు, సూపర్ బజార్ల పేరిట లీజులకు ఇచ్చి రైతు నోట్లో మట్టి కొడుతున్నారన్నారు. తమ హక్కుల కోసం పోరాటం చేసే రైతులపై లాఠీ చార్జీలు, కాల్పులు జరుపుతూ ప్రశ్నించే ప్రతి పక్షాల గొంతుకను నొక్కుతూ బిజెపి ప్రభుత్వం కాలం వెల్లదీస్తుందని ఆరోపించారు. కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్లను అమలులోకి తీసుకవచ్చి దేశ వ్యాప్తంగా కూలీ పనిచేసుకునే కార్మికుల పొట్టన కొట్టేలా ప్రధాని మోడీ వ్యవహరిస్తున్నారన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రతి పక్ష నాయకుల నమస్యలను లేవనెత్తకుండా కేంద్ర ప్రభుత్వ నాయకులు చర్యలు చేపడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖని చేస్తున్నారని మండిప డ్డారు. ప్రజా సేవకులు అసెంబ్లీ, పార్లమెంట్లకు ఎన్నిక కావడంలేదని డబ్బున్న భక్షకులే ఎన్నికై దేశాన్ని దోచుకుం టున్నారన్నారు. దేశ వ్యాప్తంగా 6,256 మంది ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసులు నమోదు కావడమే దీనికి ఉదాహరణ అని చెప్పవచ్చునన్నారు. నైజాం రాజ్యం అధికారం తొలగిపోవాలని కోరుతూ ఎందరో నాయకులు త్యాగాల పోరాటాల ఫలితంగానే తెలంగాణ ప్రాంతానికి 1948 సెప్టెంబరు 17 న నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని పేర్కొన్నారు. ప్రజల పక్షాన పోరాడడమే సిపిఐ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దేశంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని రానున్న రోజుల్లో మోడీ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ నమావేశంలో రాజన్న సిరిసిల్లా జిల్లా సిపిఐ కార్యదర్శి మంద నుదర్శన్, జగిత్యాల జిల్లా సీపీఐ కౌన్సిల్ సభ్యుడు వెన్న మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మహ్మద్ అక్రమాలిక్ తది తరులు ఉన్నారు.



జగిత్యాల వార్త



సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్, తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం లో వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. చదరంగం, క్యారం బోర్డు, స్లో వాకింగ్, స్పీడ్ వాకింగ్, కుర్చీ పరుగులు, షైకుంఠ పాళీ పోటీలను సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ప్రారంభించగా సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్లు పాల్గొ న్నారు. విజేత లకు శనివారం స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో బహు మతులు ప్రదానం చేస్తామని హరి అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో టీ పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతం,సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, జిల్లా ఉపాధ్యక్షులు పి. అశోక్ రావు, ఎం. డీ. యాకూబ్, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఎం. డీ. ఇక్బల్, సయ్యద్ యూసుఫ్, జాఫర్, సత్యనారాయణ, నారాయణ, కండ్ల గంగాధర్, పబ్బా శివనందం, వొజ్జెల బుచ్చి రెడ్డి, రాజేశ్వర్, కరుణ, విజయలక్ష్మి, జిల్లా, డివిజన్, మండలాల సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేత్ర నిధికి అక్షర బాసట...

-విజయవంతంగా కంటి ఆపరేషన్లు

-అక్షర పాఠశాల యాజమాన్యానికి గ్రామస్తుల కృతజ్ఞతలు

బీర్‌పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని అక్షర ఉన్నత పాఠశాల యాజమాన్యం,విద్యతో పాటు సామాజిక సేవలో భాగస్వామ్యమవుతూ లయన్స్ క్లబ్ మరియు కరీంనగర్ రేకుర్తి కంటి వైద్యశాలల సంయుక్త సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించింది. శిబిరంలో డాక్టర్ భాస్కర్ మాడేకర్ నేతృత్వంలోని నిపుణులైన వైద్య బృందం 60 మందికి కంటి పరీక్షలు పూర్తి చేశారు.అందులో తీవ్రమైన చూపు సమస్యలు ఉన్న 20 మందికి ఆపరేషన్ల అవసరమని నిర్ధారించి, లయన్స్ క్లబ్ ప్రత్యేక ఉచిత బస్సు ద్వారా కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు వారికి విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేయడంతో, రోగులందరూ సురక్షితంగా తమ స్వగ్రామానికి చేరుకున్నారు. ఉచితంగా మెరుగైన చికిత్స అందించి తిరిగి చూపు ప్రసాదించినందుకు అక్షర పాఠశాల యాజమాన్యానికి, లయన్స్ క్లబ్ మరియు వైద్య బృందానికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.మానవ శరీరంలో కంటి చూపు అత్యంత కీలకమైనదని, గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి వివరించారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ జనార్దన్ సిందే, ట్రెసరర్ అప్పల రాజలింగం, ప్రాథమిక చికిత్స వైద్యులు సాయి, పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన హర్ ఘర్ తిరంగా సంబరాలు

-బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:



భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నగరంలో తిరంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా సాగుతున్న హర్ ఘర్ తిరంగా (ఇంటింటికీ జాతీయ జెండా) అభియాన్ ఉత్సవాల్లో భాగంగా, భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీని నిర్వహించారు. తెలంగాణ చౌక్ వద్ద ప్రారంభమై మంకమ్మతోట, రాంనగర్ చౌరస్తా మీదుగా సాగి, రాంనగర్‌లోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం వరకు కొనసాగింది. వేలాది మంది ప్రజలు, విద్యార్థులు, యువత తమ చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకుని కదం తొక్కడంతో నగర వీధులన్నీ త్రివర్ణ శోభను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యుడు ఎం. ధర్మారావు, నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం తదితరులు హాజరయ్యారు. భారత్ మాతా కీ జై, వందేమాతరం నినాదాలతో నగర వీధులు మార్మోగి పోయాయి. మాతృభూమి స్వేచ్ఛ కోసం ప్రాణాలర్పించిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, వారి పోరాట పటిమను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ర్యాలీ చివరగా రాంనగర్‌లోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం వద్దకు చేరుకున్న అనంతరం, నాయకులు విద్యార్థులు, ప్రజలందరూ సమిష్టిగా జాతీయ గీతాన్ని ఆల పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ విధిగా తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగుం వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ మండలాల ఓబిసి, ఎస్సి మోర్చా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్లతో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

చిగురుమామిడి, ప్రభాత వార్త :



దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు చిగురుమామిడి మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్, బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు శామాకూర మోహన్ రెడ్డి నేతృత్వంలో రైతులతో కలిసి ట్రాక్టర్ లతో జాతీయ జెండాలతో హర్ ఘర్ తిరంగా ర్యాలీని మండల కేంద్రంలోని పురవీధుల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిలుగా బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చిగురుమామిడి మండల ప్రభారీ ఖమ్మం వేంకటేశం హాజరై ర్యాలీలో పాల్గొన్నారు.చిగురుమామిడి పెట్రోల్ బంక్ నుంచి ప్రారంభమైన ట్రాక్టర్ లతో తిరంగా ర్యాలీ గ్రామ పురవీధుల గుండ బస్టాండ్ వరకు కొనసాగింది రైతులు బీజేపీ కార్యకర్తలు, యువత జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలతో ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత జాతీయ జెండా ప్రతి భారతీయుడి గర్వానికి, దేశ ఐక్యతకు ప్రతీక అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కేవలం ఒక కార్యక్రమం కాదని, దేశం పట్ల ప్రతి పౌరుడికి ఉన్న బాధ్యతను గుర్తు చేసే ఉద్యమమని పేర్కొన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతు నుంచి సరిహద్దుల్లో దేశాన్ని కాపాడే సైనికుడి వరకు ప్రతి ఒక్కరి సేవలు దేశ ప్రగతికి కీలకమని అన్నారు. జాతీయ జెండా కింద కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ప్రతి భారతీయుడు ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు.బిజెపి మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ మాట్లాడుతూ యువతలో దేశభక్తి, జాతీయ భావాలను మరింత పెంపొందించేందుకు హర్ ఘర్ తిరంగా లాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమవుతాయని మండలంలోని ప్రజలందరు ప్రతి ఇంటిపై జాతీయ జెండాలను ఎగరవేసుకొని దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు గునుకుల మధుసూదన్ రెడ్డి బుద్ధరి మహేందర్,మాజీ మండల మాజీ అధ్యక్షుడు అచ్చ రవీందర్, మాజీ జిల్లా అధికార ప్రతినిది పొన్నం శ్రీనివాస్, కంది శంకర్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు, గందే చిరంజీవి, మండల పార్టీ కార్యదర్శి నక్క రాజేందర్, బిజెపి యువమోర్చా మండల అధ్యక్షుడు సిద్దంకి అనిల్,బీజేపీ మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు బుర్ర విజయ, బిజెపి ఓబీసీమోర్చా మండల అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, బిజెపి దళిత మోర్చా మండల అధ్యక్షుడు దొంత కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య ఫార్మసిటీకల్ సైన్స్‌లో గ్రాడ్యుయేషన్ డే హంగామా

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ఎల్ యం డి కాలనిలో గల శ్రీచైతన్య ఫార్మసిటికల్ సైన్స్ కళాశాలలో గ్రాడ్యూయేషన్ డే వేడుకలు అంగ రంగా వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యు. ఉమేష్ కుమార్, శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి లతో కలిసి సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పొందుతున్న డిగ్రీలు కేవలం సర్టిఫికెట్స్ మాత్రమే కాకుండా ఇది మీ పై ఒక గొప్ప బాధ్యత ఉంచుతుంది.ఫార్మసీ రంగం మానవ ఆరోగ్యంతో సంబంధం ఉంది. అందువల్ల జ్ఞానం తో పాటుగా నైతిక విలువలు కలిగి ఉండాలని,, విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ, నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం చైర్మన్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ మీరు తీసుకున్న సర్టిఫికెట్స్ ఉద్యోగం కోసం కాకుండా నిపుణులుగా బాధ్యత గల పౌరులుగా ఎదగడానికి ఉపయోగపడ్తాయని,విద్యార్థులు పరిశోధన నిపుణులుగా, శాస్త్రవేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.డైరెక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు గ్రాడ్యూయే షన్ డే మరుపు రాని రోజని అన్నారు.సెక్రటరి ముద్దసాని సాయి చైతన్య రెడ్డి మాట్లాడుతూ ఫార్మ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటుగా కమ్యూనికేషన్,ఒరకిల్ లో నైపుణ్యం సాదించాలని అన్నారు. వైస్ ఛాన్సలర్ యూ.ఉమేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సర్టిఫుకెట్స్, మెడల్స్ అందజేశారు. విద్యార్థులు చేసిన డాన్స్ లు, నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో ప్రిన్సీపాల్స్ జీ. వెంకటేశ్వర్లు,ప్రసాద రాజు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

మాదక ద్రవ్యాల నిర్మూలనకు అందరి సహకారం అవసరం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



కిమ్స్ కాలేజీలో పోలీస్ ఈగల్ టీం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమశాఖ తరఫున పాల్గొని నషా ముక్త్ భారత్ అభియాన్ ద్వారా మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించారు.మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి సహకారం అవసరమని కోరారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఈగల్ టీం డీఎస్పీ ఉపేందర్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్, కిమ్స్ కాలేజ్ వైస్ చైర్మన్ సాకేత్ రామారావు, మిషన్ వాత్సల్య సిబ్బంది సాదినేని రమేష్, స్వప్న, త్రీ టౌన్ సీఐ తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

జాన్సన్ గ్లోబల్ స్కూల్లో విద్యార్థుల ఎన్నికలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జాన్సన్ గ్లోబల్ విద్యాసంస్థల్లో విద్యార్థి నాయకుల ఎన్నికలు, ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం జరిగిందనీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులు ప్రజాస్వామ్య పద్ధతిలో వారి ఓటు హక్కును వినియోగించుకుని తోటి విద్యార్థులను లీడర్లుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి బుర్ర మధుసూదన్ రెడ్డి, ఎస్.వి.జె.సి. విద్యాసంస్థల చైర్మన్ ఉట్కూరి మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, వంగళ సంతోష్ రెడ్డి, కాంతాల రామ్ రెడ్డి, మేడ వెంకట వరప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ మధ్య అతిథులకు ఘన స్వాగతం పలికారు. వేదిక వద్ద సరస్వతి మాత చిత్రపటానికి పూజలు చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎన్నికల్లో గెలిచిన విద్యార్థులచే అతిథులు ప్రమాణ స్వీకారం చేయించి, వారికి బాధ్యతల బ్యాడ్జ్ లను అందజేశారు.అతిథులు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లోనూ రాణించాలన్నారు. ప్రతి విద్యార్థి ఈరోజు కంటే రేపు మెరుగ్గా ఉండేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థి లీడర్ గా ఎన్నికైన వారు కేవలం పదవిగా చూడకుండా, మరింత బాధ్యతతో, క్రమశిక్షణతో మెలాగాలని పిలుపునిచ్చారు. నాయకత్వ లక్షణాలు విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో అర్ధరాత్రి నాకాబందీ

82 వాహనాలు స్వాధీనం.. 128 స్పాట్ చలాన్లు.. రూ.25,700 జరిమానా

కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త : గురువారం అర్ధరాత్రి కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో , పోలీసులు విస్తృతంగా నాకాబందీ నిర్వహించారు. నేరాల నియంత్రణ, అనుమానాస్పద వ్యక్తుల వాహనాల తనిఖీ, ట్రాఫిక్ నిబంధనల అమలు లక్ష్యంగా గురువారం రాత్రి టూ టౌన్, రూరల్, హుజూరాబాద్ డివిజన్ ల లోని ప్రధాన కూడళ్లు, రహదారులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.నాకాబందీలో భాగంగా మొత్తం 128 స్పాట్ చలాన్లు విధించి రూ.25,700 జరిమానా విధించారు. అలాగే 78 డీడీ కేసులు నమోదు చేసి, 82 వాహనాలను స్వాధీనం



చేసుకున్నారు. వీటిలో 8 నాలుగు చక్రాల వాహనాలు, 45 ద్విచక్ర వాహనాలు, 6 ఇతర వాహనాలు ఉన్నాయి. అదనంగా 4 ఈపెట్టి కేసులు నమోదు చేశారు.పెండింగ్ చలాన్లపై కూడా ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు రూ.87,000 విలువైన పెండింగ్ చలాన్లను గుర్తించారు.నేరాల నియంత్రణతో పాటు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల అమలులో భాగంగా నాకాబందీ, వాహన తనిఖీలను మరింత ముమ్మరం చేస్తామని కరీంనగర్ పోలీసులు తెలిపారు.

వీధి వ్యాపారులపై ఆర్థిక భారం తగ్గించేలా జమ్మికుంట మున్సిపల్ కౌన్సిల్ నిర్ణయం

మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్),కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వీధి వ్యాపారులు మున్సిపాలిటీ అందిస్తున్న పారిశుద్ధ్య, చెత్త సేకరణ, ఇతర ప్రజా సేవలను వినియోగించుకుంటున్న నేపథ్యంలో, వారికి ఎలాంటి అనవసరమైన ఆర్థిక భారం కలగకుండా యూజర్ చార్జీలను నిర్ణయించేందుకు మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేకంగా పరిశీలించిందనీ మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి తెలిపారు.తొలుత వీధి వ్యాపారుల నుంచి రోజుకు రూ100, నెలకు రూ 3,000, సంవత్సరానికి రూ 36,000 చొప్పున యూజర్ చార్జీలు వసూలు చేయాలనే ప్రతిపాదన ఉన్నప్పటికీ, వీధి వ్యాపారుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ సంబంధిత శానిటేషన్ సిబ్బంది పరస్పరం చర్చించారు.వీధి వ్యాపారులపై ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో యూజర్ చార్జీలను గణనీయంగా తగ్గించాలని కౌన్సిల్ నిర్ణయించింది. మున్సిపల్ కౌన్సిల్ నిర్ణయం మేరకు రోజుకు రూ11 చొప్పున, సంవత్సరానికి రూ4,800 యూజర్ చార్జీగా వసూలు చేయాలని నిర్ణయించడం జరిగిందనీ తెలిపారు.ప్రతి చెల్లింపుకూ అధికారిక రసీదు,వీధి వ్యాపారులు చెల్లించే ప్రతి రూపాయికి మున్సిపాలిటీ తరఫున అధికారిక రసీదు తప్పనిసరిగా అందజేయబడుతుందనియూజర్ చార్జీల వసూళ్ల పూర్తిగా పారదర్శకంగా,అధికారిక రసీదుల ద్వారా మాత్రమే నిర్వహించబడ తాయనీ తెలిపారు.వీధి వ్యాపారులు మున్సిపాలిటీ అందిస్తున్న పారిశుద్ధ్య, చెత్త సేకరణ ఇతర ప్రజా సేవలకు సహకరిస్తూ, నిర్ణయించిన యూజర్ చార్జీలను సక్రమంగా చెల్లించాలని కోరారు. అదేవిధంగా తమ వ్యాపార ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ జమ్మికుంట పట్టణ పారిశుద్ధం, పరిశుభ్రత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.వీధి వ్యాపారుల అభివృద్ధి, మున్సిపల్ అభివృద్ధిలో భాగస్వామ్యం.వీధి వ్యాపారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ కౌన్సిల్ తీసుకున్న ఈ నిర్ణయానికి అందరూ సహకరించాలని కోరారు. ప్రజలు, వ్యాపారులు మున్సిపాలిటీ సమన్వయంతో జమ్మికుంట పట్టణాన్ని మరింత పరిశుభ్రమైన, సుందరమైన అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

గూడూరు 8వ వార్డులో విద్యుత్ శాఖ చర్యలు

శుక్రవారం నుంచి నూతన వైర్ల ఏర్పాటు

కమలాపూర్, ప్రభాత వార్త:



గూడూరు గ్రామం 8వ వార్డులో తరచుగా ఏర్పడుతున్న విద్యుత్ అంతరాయాలపై "వార్త" పత్రికలో వచ్చిన కథనానికి విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు.పాతబడిన తీగల కారణంగా తరచుగా కరెంటు పోతుందనే గ్రామస్తుల ఫిర్యాదు మేరకు, శుక్రవారం నుండి 8వ వార్డులో నూతన విద్యుత్ వైర్ల ఏర్పాటు పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు.విద్యుత్ సిబ్బంది గురువారం రోజున వార్డులో సర్వే నిర్వహించి, ఎక్కడెక్కడ తీగలు మార్చాలో గుర్తించారు. శుక్రవారం ఉదయం నుంచి పని ముమ్మరంగా జరుగుతుందని, దీనివల్ల కరెంటు కోతలు తగ్గి ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందుతుందని అధికారులు హామీ ఇచ్చారు.గ్రామస్తుల హర్షం వార్త ప్రచురితమైన వెంటనే అధికారులు స్పందించడం తో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. "మా సమస్యను పత్రిక ద్వారా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లినందుకు ధన్యవాదాలు. కొత్త తీగలు వేస్తే మా కష్టాలు తీరుతాయి" అని 8వ వార్డు వాసులు అన్నారు.అధికారుల వివరణ ఈ సందర్భంగా విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ మాట్లాడుతూ, 8వ వార్డులో ఉన్న పాత తీగలను పూర్తిగా తొలగించి కొత్త ఏ.బి.కేబుల్ తీగలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. దీనితో పాటు సబ్ స్టేషన్ పై ఉన్న అదనపు భారాన్ని కూడా సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పనులు జరుగుతున్న సమయంలో 23 గంటలు విద్యుత్ నిలిపివేత ఉండొచ్చని, ప్రజలు సహకరించాలని కోరారు.ఈ పనుల్లో లైన్ మెన్ షాబుద్దీన్, విద్యుత్ శాఖ సిబ్బంది సాగర్, రాజు తదితరులు పాల్గొంటున్నారు.ప్రజా సమస్యలపై "వార్త" పత్రిక ఎప్పుడూ ప్రజల గొంతుగా ఉంటుందని, అధికారులు కూడా సానుకూలంగా స్పందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.

జిపి కార్మికుల రిలే దీక్ష నోటీసును ఎంపీడీవోకు అందజేసిన కార్మికులు

జమ్మికుంట , ప్రభాతవార్త:



ఆగస్టు 19 న రాష్ట్రవ్యాప్త గ్రామపంచాయతీ కార్మికుల రిలే దీక్షలో జమ్మికుంట మండలం ఎంపీడబ్ల్యూ వర్కర్స్ అందరు పాల్గొంటున్నారని శుక్రవారం రోజున జమ్మికుంట ఎంపీడీవో కి నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 18,19 తేదీలలో గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, కార్మికులందరికీ పిఎఫ్, ఈఎస్ఐ,ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఆన్లైన్లో పేర్ల నమోదు లేని కార్మికుల పేర్ల వెంటనే నమోదు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా కార్మికుల అకౌంట్లో జీతాలు జమ చేయాలని, దహన సంస్కరణ ఖర్చులు కార్మికునికి రూ30 వేలు ఇవ్వాలని, తదితర డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర యూనియన్ పిలుపులో భాగంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 19వ తేదీన రిలే దీక్ష కూర్చోనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సాగర్ల కుమార్ యునియన్ మండలాధ్యక్షులు ఏండిగా రవీందర్రావు, కోశాధికారి మ్యాకమల్ల రాము, ఈర్ల నాగరాజు అశోకు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సోమవారం కమలాపూర్‌లో "ప్రజావాణి" అన్ని శాఖల అధికారులతో నేరుగా ఫిర్యాదుల స్వీకరణ

కమలాపూర్, ప్రభాతవార్త:



కమలాపూర్ మండల ప్రజల సౌకర్యార్థం ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి వారం "ప్రజావాణి" కార్యక్రమం ప్రారంభం కానుంది.ఈ మేరకు ఆగస్టు 17, 2026 సోమవారం నుండి ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కమలాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని మండల అభివృద్ధి అధికారి బాబు తెలిపారు.ఈ కార్యక్రమానికి రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్య, వైద్య, వ్యవసాయం తదితర అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరై ప్రజల నుండి వినతులు స్వీకరిస్తారు.కావున మండలంలోని ప్రజలు తమకు ఉన్న ఏవైనా సమస్యలు, ఫిర్యాదులు ఉంటే నిర్ణీత తేదీ, సమయానికి మండల కార్యాలయానికి నేరుగా వచ్చి వ్రాతపూర్వకంగా అర్జీలు సమర్పించాలని ఎంపీడీవో బాబు కోరారు.ప్రజల సమస్యలు అధికారుల ముందే పరిష్కారమయ్యే అవకాశం ఉండడంతో ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బాబు సూచించారు.

హుజూరాబాద్ వార్త

ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి

జమ్మికుంట ఎంపీడీవో పద్మావతి

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:



జమ్మికుంట మండల ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి సోమవారం "ప్రజావాణి" కార్యక్రమం నిర్వహించనున్నట్లు జమ్మికుంట ఎంపీడీవో పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు ఆగస్టు 17, 2026 సోమవారం నుండి ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జమ్మికుంట మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో ప్రజావాణి నిర్వహించబడుతుందని ఎంపీడీవో తెలిపారు.ఈ కార్యక్రమానికి రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్య, వైద్య, వ్యవసాయం తదితర అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరై ప్రజల నుండి వినతులు స్వీకరిస్తారని కావున మండలంలోని ప్రజలు తమకు ఉన్న ఏవైనా సమస్యలు, ఫిర్యాదులు ఉంటే నిర్ణీత తేదీ,సమయానికి మండల కార్యాలయానికి నేరుగా వచ్చి వ్రాతపూర్వకంగా అర్జీలు సమర్పించాలని తెలిపారు. ప్రజల సమస్యలు అధికారుల ముందే పరిష్కారమయ్యే అవకాశం ఉండడంతో ప్రతి ఒక్కరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పద్మావతి సూచించారు.

పోచమ్మతల్లి ఆశీర్వాదంతో పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

పోచమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో బోర్ వెల్ దాత బండి శ్రీకాంత్ ను సన్మానించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:



పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో జమ్మికుంట పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పోచమ్మ తల్లిని వేడుకున్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో పట్టణానికి రక్షణగా ఉన్నటువంటి శ్రీ పోచమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో బోర్ వెల్ వేయిస్తున్నటువంటి బండి శ్రీకాంత్ ని మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) శాలువాతో ఘనంగా సత్కరించి మున్సిపల్ పక్షాన కృతజ్ఞతలు తెలిపి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ ప్రజలకు పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో బోరు బావి నీరు మంచిగా పడాలని అలాగే ఆ తల్లి కృపాకటాక్షాలతో పట్టణ ప్రజలందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఐశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు పొనగంటి విష్ణు,పొనగంటి రాము,శీలం శ్రీనివాస్,కొలుగూరి సురేష్,తూర్పాటి చందన శంకర్,మంద రాజేష్, పొనగంటి అంజయ్య, శివగంగ బోర్ వెల్స్ తూర్పాటి పోచయ్య,బిట్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

అధికారులను అప్రతిష్ఠపాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

తప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తికి లోకాయుక్త రూ.10000 జరిమానా విధించినట్లు వెల్లడి



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: అధికారులను అప్రతిష్ఠపాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. అధికారులపై నిరాధార ఆరోపణలు చేస్తూ తప్పుడు ప్రచారం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సామాజిక కార్యకర్తగా చెప్పుకునే పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామానికి చెందిన బొబ్బిలి సత్యనారాయణ అధికారులను అనవసరంగా అప్రతిష్ఠపాలు చేసేలా లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. రాఘవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి సరైన అనుమతులు లేవంటూ బొబ్బిలి సత్యనారాయణ 02.01.2023న లోకాయుక్తకు ఫిర్యాదు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుపై సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ జరిపి, అవసరమైన వివరాలతో కూడిన నివేదికను లోకాయుక్తకు సమర్పించారని తెలిపారు. అధికారులు సమర్పించిన వివరాలను పరిశీలించిన అనంతరం, బొబ్బిలి సత్యనారాయణ దాఖలు చేసిన ఫిర్యాదు నిరాధారమైనది, అధికారులను వేధించేందుకు ఉద్దేశించినదిగా భావిస్తూ లోకాయుక్త 22.12.2025న ఫిర్యాదును కొట్టివేసిందని కలెక్టర్ తెలిపారు. తప్పుడు, నిరాధార ఫిర్యాదు ద్వారా లోకాయుక్త సంస్థ సమయంతో పాటు ప్రభుత్వ అధికారుల విలువైన సమయాన్ని వృథా చేసినందుకు తెలంగాణ లోకాయుక్త చట్టంలోని సెక్షన్ 13ఎ కింద రూ.10000 జరిమానా విధించినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ రూ.10000 జరిమానాను రెవెన్యూ రికవరీ చట్టం కింద బొబ్బిలి సత్యనారాయణ నుంచి వసూలు చేసి ముఖ్యమంత్రి సహాయనిధిలో జమ చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యలపై వాస్తవాధారాలతో ఫిర్యాదులు చేయడాన్ని ప్రభుత్వం స్వాగతిస్తుందని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం లేదా అధికారులను అప్రతిష్ఠపాలు చేసేందుకు నిరాధార ఆరోపణలు చేస్తూ తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

గోదావరిఖనిలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి

500 మీటర్ల భారీ జాతీయ పతాకంతో ప్రదర్శన



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: దేశభక్తి స్ఫూర్తిని చాటుతూ గోదావరిఖనిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగరాలనే సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ సాగింది. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుమారు 500 మీటర్ల పొడవైన భారీ జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అడ్డగుంటపల్లి శ్రీరామ విద్యా నికేతన్ నుంచి ప్రారంభమైన ర్యాలీలో పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని దేశభక్తి నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. కందుల సంధ్యారాణి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. మహాత్మా గాంధీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్, రాణి లక్ష్మీబాయి, సర్దార్ వల్లభభాయ్ పటేల్, బిఆర్ అంబేద్కర్, సరోజినీ నాయుడు సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ సాయుధ పోరాట వీరులను కొనియాడారు. జాతీయ పతాకాన్ని గౌరవించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని చెప్పారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముసుకుల భాస్కర్ రెడ్డి, సులువ లక్ష్మీనరసయ్య, పద్మ, ఖ్యాతం వెంకటరమణ, జనగామ భూమయ్య, బోడకుంటి సుభాష్, కొమ్మల స్వామి, జక్కన బాలు, సిలారపు కళ్యాణ్, బియ్యాల మహేందర్, అందే రాజకుమార్ చారి, కొట్టే నరేష్, కొల్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా జాతీయ జెండా ఎగరాలి

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్



జూలపల్లి,ప్రభాతవార్త: దేశంలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలనీ,ప్రతి పౌరుని హృదయం దేశభక్తితో ఉప్పొంగాలని అదే హర్ ఘర్ తిరంగా యాత్ర లక్ష్యమని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ అన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమంలో భాగంగా జూలపల్లి మండల కేంద్రంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు.మండల కేంద్రంలోని ప్రధాన పురవీధుల గుండా సుమారు 1000 మంది విద్యార్థులు 200 మీటర్ల జాతీయ జెండాను చేతబట్టి ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించి,అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తి,జాతీయ భావాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కేవలం ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడానికే పరిమితం కాకుండా.. ప్రతి పౌరుడి గుండెల్లో దేశభక్తి భావనను నింపే గొప్ప కార్యక్రమమని అన్నారు.ముఖ్యంగా విద్యార్థులు,యువత దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే శక్తిగా ఎదగాలని,దేశం కోసం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.నేషనల్ యూత్ ప్రాజెక్ట్ రాష్ట్ర కన్వీనర్ కే. యాదవరాజు మాట్లాడుతూ జాతీయ జెండా మన దేశ గౌరవానికి,స్వాతంత్ర్యానికి,సమైక్యతకు ప్రతీక అని తెలిపారు.కుల,మత,ప్రాంత,రాజకీయ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ జాతీయ సమైక్యత కోసం కృషి చేయాలని కోరారు.200 మీటర్ల భారీ జాతీయ జెండాను చేతబట్టి సుమారు వెయ్యి మంది విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ జూలపల్లి మండల కేంద్రంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు దేశభక్తి నినాదాలతో ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొనడంతో ప్రధాన పురవీధులు దేశభక్తి నినాదాలతో మార్మోగాయి.హర్ ఘర్ తిరంగా యాత్ర మండల కన్వీనర్ నాగుల అన్వేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కొప్పుల మహేష్,ఉపసర్పంచ్ దావు సంపత్ రెడ్డి,మాజీ ప్రజాప్రతినిధులు ఎర్రోళ్ల రాములు,కంకణాల జ్యోతిబస్,కొల్లూరి స్వామి,పెద్దల ఐలయ్య,బొజ్జ సంపత్,బీజేపీఎం నాయకులు మల్లెత్తుల అంజి యాదవ్,నగునూరి సురేష్,లక్ష్మీనారాయణ,మడ్డి నరేష్,బోడిగే లక్ష్మణ్,పొన్నం సంతోష్,ఐల నరేష్,చీకట్ల కుమార స్వామి,గుమ్మడి హరీష్,ఇంజిపురి సోను,కచ్చు రమేష్, పార్టీ నాయకులు,కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మంచరామిలో రోడ్ల అభివృద్ధికి శ్రీకారం

సీసీ రోడ్లకు రూ.10 లక్షలు మంజూరు

సుల్తానాబాద్, ప్రభాతవార్త: మండలంలోని మంచరామి గ్రామంలో రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రాజ్యసభ సభ్యుడు వద్ది రాజు రవిచంద్ర తన నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారు. గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి చేసిన విజ్ఞప్తి మేరకు నిధులు మంజూరు కావడంతో శుక్రవారం సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.గ్రామంలో రోడ్ల సమస్యను పరిష్కరించేందుకు నిధులు మంజూరు చేయడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సర్పంచ్ ఉప్పు లక్ష్మి పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభం కావడంపై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్న సర్పంచ్ లక్ష్మిని అభినందించారు.



పెద్దపల్లి వార్త



గాయత్రి జూనియర్ కళాశాలలో అంగరంగ వైభవంగా స్వాగతోత్సవ వేడుకలు

విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో ము ముందుకు సాగాలి

గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ పిలుపు



పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లిలోని గాయత్రి జూనియర్ కళాశాల నూతన విద్యార్థుల స్వాగతోత్సవ వేడుకలు రంగంపల్లిలోని గోల్డెన్ తులిప్ ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. జూనియర్ విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశలోనే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దాని సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. పోటీ ప్రపంచంలో ప్రతి మార్కు ఎంతో కీలకమైనదని, ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తేవా లని కోరారు. అనంతరం గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ రజనీ దేవి మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు అలసట లేకుండా పట్టుదలతో ప్రయాణించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్ సురేష్, అధ్యాపక బృందం పాల్గొనగా, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ అలరించాయి.

ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలు

పెద్దపల్లి సీఐ కొండపాక ప్రవీణ్ కుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కార్పొరేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోని విధంగా అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో కూడిన వైద్య సేవలు అందుతున్నాయని పెద్దపల్లి సీఐ కొండపాక ప్రవీణ్ కుమార్ కొనియాడారు. గత కొన్ని రోజులుగా తీవ్రమైన పంటి నొప్పితో బాధపడుతున్న ఆయన శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని డెంటల్ విభాగ వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ సమక్షంలో ఆసుపత్రి వైద్య బృందం ఆయనకు ప్రత్యేక శ్రద్ధతో కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఆధునిక పరికరాలతో చికిత్స అందించి పంటి నొప్పి సమస్య నుండి శాశ్వత విముక్తి కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్యాంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పన వల్లనే సామాన్య ప్రజలకు మేలైన వైద్యం అందుతోందన్నారు. వైద్య సేవలందించడంలో రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి నాల్గవ స్థానంలో నిలిచి పలు అవార్డులు దక్కించుకోవడం ఎంతో అభినందనీయమని, ఇది ఇక్కడి వైద్యులు, సిబ్బంది పనితీరుకు నిదర్శనమని ప్రశంసించారు. జిల్లాలోని ప్రజలందరూ ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి వేలాది రూపాయల ఆర్థిక భారాన్ని మోయకుండా, ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తనకు తక్షణమే స్పందించి మెరుగైన ఉచిత వైద్యం అందించి ఉపశమనం కలిగించిన ఆసుపత్రి వైద్యులకు, ఆరోగ్య సిబ్బందికి ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

బీజేపీ పాలనలో ప్రశ్నిస్తే అణగదొక్కుతున్నారు

– సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

రామడుగు, ప్రభాతవార్త:

జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో సిపిఐ ప్రచార జాతా నిర్వహించి ముగింపు శుక్రవారం మండలంలో ని గుండి, రామడుగు, గోపాలరావు పేట లో జరిగిన ప్రచార జాతాకు సిపిఐ మండల కార్యదర్శ ఉమ్మెంతల రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యా,వైద్యాన్ని పేదలకు అందనంత దూరం చేస్తుందని,కార్పొరేట్ పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్లిందని, నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకుందని, నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుందని, ఒకవైపు యువతను ప్రశ్నించాలని ప్రగల్భాలు పలుకుతూనే మరోవైపు ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నాడని ఆరోపించారు.సిపిఐ జాతీయ సమితి ఆధ్వర్యం లో దిల్లీలో సెప్టెంబర్ 1న పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమం జరగనుందని,రానున్న రోజుల్లో బీజేపీ ప్రభుత్వ విధానాలపై మరిన్ని పోరాటాలకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జాతాలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, అందె



స్వామి,జాతా కో ఆర్డినేటర్స్ కసిరెడ్డి సురేందర్ రెడ్డి,బోయిని అశోక్,గూడెం లక్ష్మీ,నాగెల్లి లక్ష్మారెడ్డి,రామడుగు మండల సిపిఐ కార్యదర్శి ఉమ్మెంతల రవీందర్ రెడ్డి,మాజీ మండల కార్యదర్శి గోడిశెల తిరుపతి గౌడ్,గంటె రాజేశం,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి కౌన్సిల్ సభ్యులు బీర్ల పద్మ, కొట్టె అంజలి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బామండ్లపెల్లి యుగేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

పోతారం,నూకపల్లి సింగిల్ విండో చైర్మన్ లుగా గంగాధర్,సతీష్‌రెడ్డి నియామకం

మల్యాల,ప్రభాతవార్త:





మల్యాల మండలం లోని పోతారం, నూక పల్లి ప్రాథమిక సహకార సంఘాల కు చైర్మన్ లతో పాటు పాలకవర్గ సభ్యుల నునియమిస్తూ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ ముఖ్య కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు, ఈ మేరకు పోతారం సింగిల్ విండో చైర్మన్ గా ఇటీవలే బిజెపి నుండి కాంగ్రెస్ లోకి చేరిన తాజా మాజీ ఎంపీటీసీ కొల్లూరి గంగాధర్ ను నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి, అదేవిధంగా నూక పల్లి సింగిల్ విండో కు రామన్నపేట కు చెందిన చొప్పదండి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేరెళ్ల సతీష్ రెడ్డి ని నియమించారు, ఈ మేరకు ఆయా సింగిల్ విండో చైర్మన్ తో పాటు మరో పదకొండు మంది పాలకవర్గ సభ్యులను కూడా నామినేట్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది, అయితే ఫాక్స్ ఉపాధ్యక్ష పదవి ఎన్నిక పాలక మండలి సమావేశం లో జరగనుంది,విండో చైర్మన్ పాలక మండలి నియామక ఉత్తర్వులు వెలువడటంతో శుక్రవారం సాయంత్రం జిల్లా సహకార అధికారులు కొత్త పాలకవర్గం పదవీ బాధ్యతలను అప్పగించేందుకు సమాయత్తమయ్యారు, దీంతోశనివారం జరిగే స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో కొత్త చైర్మన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ పండుగ నిర్వహించనున్నారు.

స్థిరమైన అత్యధిక లాభాలనుచ్చే ఆయిల్ పామ్ పంట పై రైతులు దృష్టి సారించాలి

ఉద్యానవన అధికారి స్వాతి

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి మండలంలో ఉద్యాన శాఖ ద్వారా జనవరి, 2023 లో నాటిన ఆయిల్ పామ్ మొక్కల నుండి ప్రస్తుతం గెలల కోత ప్రారంభమైందని, చొప్పదండి మండల కేంద్రంలోని రైతు సోమ మల్లారెడ్డి 2023 లో నాటిన 8 ఎకరాల ఆయిల్ పామ్ తోట నుంచి ఇప్పటివరకు తీసిన 3 కోతలలోనే 8టన్నుల దిగుబడి తీయడం జరిగిందని, మే 2026 నుండి 3 నెలలలోనే 1,94,335 రూపాయల ఆయిల్ ఫెడ్ ద్వారా జమ చేయడం జరిగిందని ఉద్యాన వన అధికారి స్వాతి తెలిపారు. ఈరోజు ఇంకో 7 టన్నుల గెలల కోత చేయడం జరిగింది. ప్రస్తుతం టన్ను రేటు 23,488 రూపాయలుగా ఉందన్నారు.ఆయిల్ పామ్ మొక్కలు 90 శాతం సబ్సిడీ పై ఒక మొక్కకు 20 రూపాయలకె రైతుకు ఇవ్వడంతో పాటు 70 నుంచి 90 శాతం సబ్సిడీ పై డ్రిప్ పరికరాలు, ఒక ఎకరానికి ఒక సంవత్సరానికి 4200 రూపాయల చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు రైతుల ఖాతాల్లో జమచేయబడటం జరుగుతుందన్నారు. కోతుల బెడదలేని,



ప్రకృతి వైపరీత్యాలకు నష్టం వాటిల్లని, ఖచ్చితమైన మార్కెట్ వ్యవస్థ కలిగి , స్థిరమైన ఆదాయాన్నిచ్చే ఆయిల్ పామ్ పంట సాగు చేసి రైతులు అధిక ఆదాయాన్ని పొందగలరని, ఆసక్తి గల రైతులు వ్యవసాయ, ఉద్యాన అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఉద్యాన శాఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

గుంతల రోడ్డుకు లీడర్ల శ్రమదానం

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల క్రాస్ రోడ్డు నుండి బ్లాక్ చౌరస్తా వరకు ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా చెడిపోయి అనేక చోట్ల గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడడంతో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు శ్రమదానంతో గుంతలను మట్టితో పూడ్చారు, కార్యక్రమంలో ముత్యంపేట సర్పంచ్ ఆదిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామ్ లింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఇట్టి రెడ్డి అంజిరెడ్డి, మ్యాక లక్ష్మణ్, సంత నిరంజన్ రెడ్డి, దూస వెంకన్న, హరినాథ్,శ్రీనివాస్‌రెడ్డి, మారుతి, నాగభూషణం, స్వామి, రాజేశం పాల్గొన్నారు.

గరుడ హాస్పిటల్ ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



సిరిసిల్లలో నూతనంగా ఏర్పాటు చేసిన గరుడ హాస్పిటల్ ను మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ చీటీ నర్సింగరావు శుక్రవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందించి అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు త్వరతగతిన వైద్యం అందించాలన్నారు. .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి, మాజీ కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్, సామల శ్రీనివాస్ , కొత్తపల్లి శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు .

చొప్పదండి వార్త

గల్ఫ్ మృతుడి కుటుంబానికి రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలని సీఎం ప్రవాసీ ప్రజావాణి లో బాధితురాలు వినతి

మల్యాల, ప్రభాతవార్త:



దుబాయ్‌లో ఇటీవల హఠాన్మరణం చెందిన మల్యాలమండలం లోని మద్దుట్ల గ్రామానికి చెందిన వంగల విజయ్ కుటుంబానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల గల్ఫ్ ఎక్స్‌గ్రేషియాను తక్షణమే అందించాలని ఆయన భార్య మమత విజ్ఞప్తి చేశారు. ఈ మేరకుశుక్రవారం హైదరాబాద్‌లోని సీఎం ప్రవాసీ ప్రజావాణి లో ఆమె అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. బ్రతుకుదెరువు కోసం గల్ఫ్ వెళ్లిన విజయ్ మృతితో తమ కుటుంబం జీవనాధారం కోల్పోయి వీధిన పడిందని, ప్రభుత్వం స్పందించి ఆర్థికంగా ఆదుకోవాలని కన్నీటిపర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్ చెన్నమనేని శ్రీనివాస్ రావు. ప్రవాసీ ప్రజావాణి లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షల పరిహారాన్ని త్వరగా అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

కొండగట్టు అంజన్నకు పంచామృతాభిషేకాలు

మల్యాల, ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రారంభమైన శ్రావణసప్తాహ ఉత్సవాలలో భాగంగా రెండవ రోజైన శుక్రవారం ఆలయ అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక వేదికపై అలంకరించిశ్రీ స్వామి వారి ఉత్సవ మూర్తికి పట్టువస్త్రాల తో అలంకరణ జరిపి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అభిషేకాలు, పంచామృత అభిషేకాలు నిర్వహించారు, అంతే కాకుండా అమ్మవారికి కుంకు మార్చన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సేవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

వనమహోత్సవం మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి

– చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్:



ప్రతి ఇంట మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని చొప్పదండి పట్టణ ప్రజలకు మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం చొప్పదండి పరిధిలోని 2వ వార్డులో ప్రజలకు ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత,శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు, 2వ వార్డు కౌన్సిలర్ కొట్టే సునీతఅశోక్, వార్డు అధికారి కె. శ్రీధర్ రెడ్డి, మెప్మా ఆర్ పి సాజిదా స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సభావేదికను శుద్ధిపేరుతో హవనం చేయడం కులవివక్ష,సామాజిక విభజనకు నిదర్శనం

-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్

వేములవాడ,ప్రభాతవార్త:



కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, దళిత నాయకుడు మల్లికార్జున్ఖర్గే ప్రసంగించిన సభావేదికను శుద్ధి పేరుతో హవనం చేయడం కుల వివక్షకు, సామాజిక విభజనకు నిదర్శనమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఉత్తరా ఖండ్లోని హల్ద్వానీ రాంలీలా మైదా నంలో జరిగిన ఈ ఘటనపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఖండించారు. మల్లికార్జున్ ఖర్గే దళిత సమాజానికి చెందిన జాతీయ స్థాయి నాయకుడు ఆయన ప్రసంగించిన ప్రదేశాన్ని శుద్ధి చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని,ఒక వ్యక్తి కులం ఆధారంగా ఆయన మాట్లాడిన వేదికను అపవిత్రంగా భావించడం ఏ విధమైన సామాజిక న్యాయమని ప్రశ్నించారు. దేశ రాజ్యాంగ ప్రతి పౌరుడికి సమాన హక్కులు, గౌరవం కల్పించిందని, కులం పేరుతో ఒకరిని తక్కువ చూడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ అభిప్రాయాలు వేరుగా ఉండవచ్చని, కానీ కులం,మతం పేరుతో వ్యక్తుల గౌరవాన్ని కించపరచడం మాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని, ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

వేములవాడ మహాలక్ష్మి ఆలయం భక్తులతో కళకళ

- శ్రావణమాసం సందర్భంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకొని శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి అత్యంత వైభవోపేతంగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం, సాయంత్రం శ్రీ రాజరాజేశ్వరీదేవి అమ్మవారికి చతుషష్టి ఉపచారములతో విశేష పూజలు నిర్వహిస్తుండగా, సాయంత్రం 4గంటల నుంచి శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి షోడశోపచార పూజలు, అర్చనలు, ప్రత్యేక సేవలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. శ్రీ మహావిష్ణువు సహచరిణి అయిన శ్రీ మహాలక్ష్మి దేవిని ఈ మాసంలో పూజించడం ద్వారా ఐశ్వర్యం, ఆరోగ్యం, సుఖ శాంతులు,కుటుంబ అభివృద్ధి,ధనధాన్య సమృద్ధి కలుగుతాయని ఆగమ శాస్త్రాలు తెలియజేస్తున్నాయి. ముఖ్యంగా మహిళలు ఓడి బియ్యం సమర్పించి కుటుంబసంక్షేమం కోసం అమ్మవారిని ప్రార్థించడం ఆనవాయితీ గా కొనసాగుతోంది.శుక్రవారం సాయంత్రం సూర్యస్తమయం అనంతరం నిర్వహించే ఛాయానక్త పూజకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ సమయంలో అమ్మవారిని అర్చించిన వారికి దారిద్ర్య నివారణ, ఆర్థికాభివృద్ధి, సంతాన సౌభాగ్యం, ఉత్తర పౌత్రాభివృద్ధి, కుటుంబంలో సుఖ శాంతులు చేకూరు తాయని వేద పండితులు తెలిపారు. ఈ పూజల్లో దేవస్థానం ప్రొటోకాల్ పర్యవేక్షకులు పేరుకే శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కూరగాయల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ కుమార్, ఆలయ అర్చకులు, వేద పండితులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

దేశంలో కార్మిక చట్టాలను కాపాడాలి

మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి డిమాండ్

వేములవాడలో సిపిఐ ప్రజా చైతన్య యాత్ర

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



సిపిఐ పార్టీ రాష్ట్ర పిలుపులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రజాచైతన్య యాత్ర నిర్వహిస్తుండగా శుక్రవారం వేములవాడలో సిపిఐ ర్యాలీ నిర్వహించింది ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే సీపీఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజా వ్యతిరేఖ విధానాలకు పాల్పడుతున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, 44 కార్మిక చట్టాలను కాపాడాలని, రైతు నల్లచట్టాలు రద్దు చేయాలని కోరారు, దేశప్రజలకు కేంద్రప్రభుత్వం అందుబాటులో ఉండి, సహకరించక పోగా, శ్రమకు తగ్గ ఫలితాలు లేకుండా 4 లేబర్ కోడ్ లు తీసుకువచ్చిందని, ప్రతియేటా 4 కోట్ల ఉద్యోగాలు, ప్రపంచబ్యాంకులో ఉన్న నల్ల ధనం ప్రతి మనిషి అకౌంట్ లో 15 లక్షలు జమ చేస్తామని హామీ ఇచ్చారని ఆరోపించారు.దేశ బ్యాంకులను ప్రయివేట్ పరం చేశారని, ప్రజాసంపద కార్పొరేట్ లకు బీజేపీ కట్టబెట్టిందని, ఉద్యోగాల భర్తీ, వేతనాల పెంపు తక్షణమే చెయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మంద. సుదర్శన్, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి కదారి. రాములు, సిపిఐ పార్టీ వేములవాడ పట్టణ కార్యదర్శి ఎల్ల. దేవరాజు, గ్రామాపంచాయతీ జిల్లా కార్యదర్శి దుంద్రపెల్లి. రవీందర్, మున్సిపల్ జిల్లా కార్యదర్శి పందుల. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలకు మున్సిపల్ పాలకవర్గం అండగా ఉంటుంది

- మాజీ మునిసిపల్ చైర్మన్ మాధవి రాజు ఆరోపణ

- అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలో అక్రమనిర్మాణాలు జరుగుతున్నా మున్సిపల్ పాలకవర్గం, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని మాజీ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజు ఆరోపించారు. శుక్రవారం వేములవాడ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గ సమావేశాల్లో అక్రమ నిర్మాణాలపై కమిషనర్, సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే సరైన సమాధానాలు ఇవ్వడం లేదని ఆమె వాపోయారు. పట్టణంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.తమ ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్, సంబంధిత అక్రమనిర్మాణాలను రద్దు చేయాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు.అక్రమ నిర్మాణాలకు సహకరిస్తు న్న లేదా విధుల్లో నిరక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. జగిత్యాల బస్టాండ్ సమీపంలో గెజుడు చేసిన భూమికి నష్టపరిహారం ఇవ్వాలని లేకపోతే గెజిట్ ఎత్తివేయాలని కోరారు. భవిష్యత్లో ఇలాంటి ఘటనలు పునరావృ తం కాకుండా అధికారులు కఠినచర్యలు తీసుకోవాలని కోరారు.ఈ మీడియా సమావేశంలో కౌన్సిలర్ వెంగాల అనిత పాల్గొన్నారు.

భారతదేశ స్వాతంత్రం ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితం

బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్

బోయిన్ పల్లి ప్రభాతవార్త:

ఎంతోమంది మహనీయుల త్యాగ ఫలితమే భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమమని స్వాతంత్రం సిద్ధించింది అంటే అది మహనీయుల యొక్క పోరాటాల మహిమే అని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ అన్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతోమంది తమ జీవితాలను త్యాగం చేసి నేడు ఇంత స్వేచ్ఛగా ఉన్నాము అంటే అది వారు ఇచ్చిన త్యాగ ఫలితమని తెలిపాడు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ,భగత్ సింగ్ ,చంద్రశేఖర్ ,ఆజాద్ లాంటి మహనీయులను దేశం ఎప్పటికీ మరువకూడదు అని పేర్కొన్నారు.

వేములవాడ వార్త

ప్రభుత్వ విప్ ను కలిసిన బండపల్లి గౌడ సంఘ సభ్యులు

చందుర్తి: ప్రభాతవార్త :



చందుర్తి మండలం బండపల్లి గౌడసంఘం సభ్యులు శుక్రవారం వేములవాడ ఎమ్మెల్యే. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిశారు. గౌడ సంఘం గ్రామశాఖ అధ్యక్షులు కాసారపు లక్ష్మీరాజం గౌడ్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.గ్రామంలో గౌడసంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బుర్ర వెంకట్గౌడ్. వికృతి ఎల్లయ్యగౌడ్. కొండ లక్ష్మణ్ గౌడ్.కాసారపు రాములు గౌడ్.బైరగోని దేవయ్య. శ్రీనివాస్.పల్లి సతీష్. తాళ్ల పెళ్లి కాశీనాథం గౌడ్.కాసారపు ఆంజనేయులు.పల్లి మల్లేశం గౌడ్.నేరల్ల స్వామి.బొడిగే కాశీనాథ గౌడ్.వేణు కుమార్.మణితేజ ఉన్నారు.

సనుగుల గ్రామంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

చందుర్తి : ప్రభాతవార్త:



భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు చందుర్తి మండలం సనుగుల గ్రామంలో శుక్రవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు.గ్రామవార్డు సభ్యులు. బీజేపీ మండల కార్యదర్శి ఎగోలపు గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇంటిపైన జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా గణేష్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు ఇంటి పైన జాతీయ జెండాను ఎగర వెయ్యాలన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి త్రివర్ణ పథకం ప్రతికగా నిలుస్తుందన్నారు. దేశప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందిం చేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బుర్ల రెడ్డి బిజెపి నాయకులు గంగాధర సురేష్ ,పిట్టల రాజు,మోకెనపెల్లి మల్లేశం,సురేష్,కొన్నల రాజేశం,నరగుల తిరుపతి, ప్యాటల రాజు తదితరులు పాల్గొన్నారు.

విలాసాగర్ పోచమ్మ తల్లికి మండల ఉత్సవం

బోయిన్పల్లి,ప్రభాతవార్త:



బోయిన్పల్లి మండలం లోని విలాసాగర్ సర్పంచ్ ఏనుగుల కనకయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు .ఉదయం 9 గంటల నుండి పోచమ్మ తల్లికి మండల ఉత్సవం నిర్వహించారు. అదే విధంగా పుణ్య ఆవాచనం మంతపా రాధనే అమ్మవారికి పంచామృతలతో మహా కుంభాభిషేకం అర్చన మంగళ హారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య,వార్డ్ సభ్యులు దమ్మ వెంకటరమణ, గ్రామ ప్రజలు, భక్తులు,అన్ని కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సౌకర్యాలు అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత

ఓడేడు గ్రామ పంచాయతీ కార్యదర్శి బూర్ల రాజేందర్

విద్యార్థులకు షూస్, టై, బెల్టుల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త:

విద్యార్థులకు విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఓడేడు గ్రామ పంచాయతీ కార్యదర్శి బూర్ల రాజేందర్ అన్నారు. ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 35 మంది పేద విద్యార్థులకు సామాజిక సేవా దృక్పథంతో బూర్ల రాజేందర్ విద్యార్థులకు షూస్, టై, బెల్టులు శుక్రవారం మాజీ ఎంపీటీసీ పోతిపెద్ది కిషన్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.



విద్యార్థుల విద్యాభివృద్ధికి, వారి అవసరాలను తీర్చేందుకు చేసిన ఈ సహాయం అభినందనీయమని బూర్ల రాజేందర్‌ను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

త్వరలో 'అలై బలై' కార్యక్రమం నిర్వహిస్తాం

ఆసంపల్లి శ్రీనివాస్

మంథనిలో మాదిగ జెఏసీ సమావేశం

మంథని ప్రభాతవార్త:మంథని పట్టణంలోని బి.ఎస్. బ్యాంకెట్ హాల్ లో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ కుమార్ అధ్యక్షతన మాదిగల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాదిగ మహాశక్తి కోర్ కమిటీ సభ్యులు ఆసంపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ మాదిగలు విద్య, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఇంకా అనేక రంగాల్లో వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలు చైతన్యవంతులు కావాలని, "మన ఓటు మనదే" అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజకీయంగా మాదిగలకు అవకాశాలు ఇవ్వని పార్టీలను ఓడించే దిశగా సమాజం నడవాలని అన్నారు. మాదిగలు సంఖ్యాపరంగా ఎక్కువగా ఉన్నామని, అందరం ఒక్కటిగా ఉండి మన బలాన్ని మన అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని



భరోసా ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో గ్రామ పంచాయతీ స్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు మాదిగల ఓటు మాదిగ అభ్యర్థికే పడేలా సమాజాన్ని మేల్కొలపడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. త్వరలో మంథనిలో 'మాదిగల అలై బలై' కార్యక్రమాన్ని నిర్వహించి మన బలాన్ని చాటుతామని, ఆ కార్యక్రమానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల గట్టయ్య, కన్నూరి రాజబాపు, మంథని లక్ష్మ ణ్, కన్నూరి బాపు, వేల్పుల పోషం, బూడిద తిరుపతి, కాసిపేట సాంబయ్య, దేవల్ల విజయ్, కొయ్యల రాజమల్లు, కరుణ కృష్ణ, మంథని లింగయ్య, శ్రీకాంత్, రమేష్, బానేష్, శేఖర్, ప్రభాకర్, రమేష్, రామన్న, రాజేశ్వర్, ఓడెలు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మీ ఆలయంలో భక్తుల పూజలు

మంథని ప్రభాతవార్త:



శ్రావణ మాసంలో వచ్చే తొలి శుక్రవారాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ శర్మ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించిన అనంతరం వివిధ రకాల పుష్పాలతో నయన మనోహరంగా అమ్మవారిని అలంకరించారు. ఆలయ ఆవరణలో మహిళా భక్తులు అమ్మవారికి కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. మహాలక్ష్మీ ఆలయంతో పాటు పట్టణం లోని పలు శైవ, వైష్ణవ ఆలయాల్లో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల రద్దీ కొనసాగింది. రాత్రి భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్తమ లైన్మెన్‌గా ఓదెలు

రామగిరి ప్రభాతవార్త



కమాన్ పూర్ ఎన్ పి డి సి ఎల్ సెక్షన్ లో లైన్మెన్‌గా పనిచేస్తున్న కల వేన ఓదెలు ఉత్తమ లైన్మెన్ గా ఎంపికయ్యారు. ఆయకమాన్ పూర్ గ్రామంలో లో వోల్టేజ్ సమస్య లేకుండా కొత్త ట్రాన్స్ఫార్మర్లను బిగించడం జరిగింది.అలాగే ఎన్నో ఏళ్లుగా రోడ్డుకు ఇరువైపులా తీగలను సరిచేసి మరియు పొలాల వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఫార్మర్లపై లోవెల్టేజ్ సమస్య లేకుండా నూతన ట్రాన్స్ఫార్మర్లను బిగించడం జరిగింది.అలాగే ప్రమాదకరమైన స్థానాల్లో లైన్లను సరి చేయించడం జరిగింది. పనుల్లో చురుకుదనం ఉండడంతో ఎన్ పి డి సి ఎల్ పెద్దపల్లి జిల్లా ఎస్ ఈ గంగాధర్, మంథని డి ఈ ప్రభాకర్, ఏడిఈ వెంకటనారాయణ, ఏ ఈ తూర్పాటి స్వామి సూచన మేరకు ఉత్తమ లైన్మెన్ గా ఎంపిక చేశారు. దీంతో శనివారం రోజున 15 ఆగస్టు సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పేరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర మంత్రి మరియు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు

మాజీ జడ్పిటిసి పరామర్శ



ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలం పారుపల్లి ఉప సర్పంచ్ బోడ శ్యామల బాపు గౌడ్ తండ్రి బోడ సమ్మయ్య ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం జరిగిన మూడో రోజు కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా బోడ సమ్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్, జిల్లా సెక్రటరీ అంబటి చంద్రమోగిలి, సీనియర్ నాయకులు పెద్దుల బొండాలు, పీక శంకర్, బోడ శ్రీను, ఇనుముల ప్రదీప్, సోతుకు రాజేందర్, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, వార్డు సభ్యులున్నారు.

స్వాతంత్ర్య సమరయోధులకు నాట్య నీరాజనం

గౌరవ అతిథిగా హాజరుకానున్న మాజీ సర్పంచ్ లావణ్య

రామగిరి ప్రభాతవార్త వంద ప్రపంచ రికార్డులను సాధించిన ఆర్.కె. కళా



సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ ప్రత్యేక నాట్య ప్రదర్శనలు నిర్వహించనున్నారు.రవీంద్రభారతిలో జరిగే ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామ మాజీ సర్పంచ్, అంతర్జాతీయ అవార్డు గ్రహీత రామగిరి లావణ్య గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. సమాజ సేవలో భాగంగా సుమారు 2 వేల మంది స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను సేకరించిన ఆమె సేవలను నిర్వాహకులు కొనియాడారు.దేశభక్తి, జాతీయ సమైక్యత, స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటేలా కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. కళాకారులు, సాంస్కృతిక ప్రముఖులు, సామాజిక సేవకులు, సమర యోధుల కుటుంబ సభ్యులు పాల్గొననున్నారు.

మంథని వార్త

ఆర్.జి త్రీ, ఎ.పి.ఎ,ఏరియాల ఉత్తమ ఉద్యోగులు వీరే

రామగిరి ప్రభాతవార్త



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల నుండి పలువురు ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగిందని పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు నిర్వహించు సింగరేణి ప్రధాన వేడుకల్లో భాగంగా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఐఏఎస్ చేతుల మీదుగా ప్రధానం చేయనున్న ఉత్తమ ఉద్యోగుల పురస్కారాలకు రామగుండం3 ఏరియా నుండి ఓ.సి.పి1 ఉపరితల గనిలో డ్రిల్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఆశిష్ కుమార్ సాను, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుండి ఎ.ఎల్.పి.గనిలో మల్టీ జాబ్ వర్కర్ గా పని చేస్తున్న జీడుల రాజ్ కుమార్, ఎంపికయ్యారు. అదేవిధంగా సెంటినరీ కాలనీలోని జి.యం. కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించు ఏరియా స్థాయి వేడుకల్లో రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రధానం చేయనున్న ఉత్తమ ఉద్యోగుల పురస్కారాలకు ఓసిపి1లో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్న నరేడ్ల శ్రీనివాస రావు, జనరల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కొత్తూరి రమేష్, ఓసిపి2 లో ఇ.పి ఫిట్టర్ గా పనిచేస్తున్న మద్దెర్ల నర్సింగం, డ్రిల్ ఆపరేటర్ గా పనిచేస్తున్న పొనగంటి సురేందర్, ఏ.ఎల్.పి. గనిలో ఎస్.డి.ఎల్ / ఎల్.హెచ్.డి ఆపరేటర్ గా పనిచేస్తున్న నెల్లి హరీష్, ఫిట్టర్ గా పనిచేస్తున్న జి.శంకర్, సి.హెచ్.పి. లో ఇంచార్జ్ ఫోర్ మెన్ ఎలక్ట్రికల్ గా పనిచేస్తున్న కె.శ్రీనివాస్ లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారికి జి.యం.లతో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.

ప్లాస్టిక్ రహిత గ్రామమే లక్ష్యంగా పనిచేస్తా

సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు

మంథని రూరల్ ప్రభాతవార్త :



ప్లాస్టిక్ రహిత గ్రామమే లక్ష్యంగా పనిచేస్తానని దుబ్బపల్లి గ్రామ సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు పేర్కొన్నారు. శుక్రవారం మంథని మండలం దుబ్బపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు అధ్యక్షతన గ్రామ సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంథని తహసిల్దార్ అరిఫుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ మేనేజ్మెంట్ కోసం స్థలం ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చేతిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని గ్రామస్తులు సహకరించగలరని కోరారు. చేయూత పింఛన్ల కోసం అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారి పత్రాలను పరిశీలించడానికి తహసిల్దార్ అరిఫుద్దీన్ రావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీపీఓ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ పాలక సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు సౌండ్ సిస్టం బహూకరణ

గొల్లపల్లి ఆగస్టు 14 (ప్రభాతవార్త):



మండలంలోని వెంగలాపూర్ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన గడ్డం అనిల్‌రెడ్డి రూ.5 వేల విలువైన సౌండ్ సిస్టంను బహూకరించారు. గత జనవరిలో పాఠశాలలో విద్యార్థులకు పాటలు, నృత్యాలు నేర్పించేందుకు సౌండ్ సిస్టం అవసరమని ప్రధానోపాధ్యాయులు గంగారెడ్డి కోరగా, స్పందించిన అనిల్‌రెడ్డి సౌండ్ సిస్టంను పాఠశాలకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగారెడ్డి, మాజీ సర్పంచ్ బలభక్తుల కిషన్, విద్యార్థులు అనిల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల విద్యతో పాటు సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాలకు అవసరమైన సౌకర్యాన్ని కల్పించినందుకు ఆయనను అభినందించారు.

ఉప్పుపల్లి అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతం కార్యక్రమం

పెగడపల్లి, ప్రభాతవార్త:



లింగాపూర్ గ్రామంలోని ఉప్పుపల్లి అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణికి శుభాకాంక్షలు తెలిపి, తల్లిబిడ్డ ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాశెట్టి వీరేశం, ఉపసర్పంచ్ గజ్జి రమ తిరుపతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఆశా కార్యకర్త శంకరమ్మ, అంగన్వాడీ టీచర్ సుహాసిని, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

దేవాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి,ప్రభాతవార్త:



శ్రావణమాసం శుక్రవారం పర్వదిన సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం గోదావరి ఒడ్డునగల సంతోషిమాత ఆలయాన్ని దర్శించుకున్నారు. తదుపరి శ్రీ లక్ష్మీనం సింహస్వామి ఆలయంతో పాటు శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. ఆలయంలో ఉదయం రాత్రి వరకు భక్తుల సందడి కనిపించింది.

చెడు వ్యసనాలకు లోనై ఆర్.ఎం.పి ఆత్మహత్య



మానకొండూర్, ప్రభాతవార్త : ఆర్ఎంపి వైద్యుడు చెడు వ్యసనాలకు లోనై , జీవితంపై విరక్తి చెంది ఇంట్లో పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటన మానకొండూరు మండలం వేగురుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. మానకొండూరు సీఐ శ్రీలత తెలిపిన వివ రాల ప్రకారం మండలంలోని వేగురుపల్లి గ్రామానికి చెందిన మందల సం తోష్ రెడ్డి (47) అనే ఆర్ఎంపి గత కొన్ని ఏళ్లుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాడు. మృతుడు సంతోష్ రెడ్డికి మద్యం అలవాటుతోపాటు, చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితంపై విరక్తి చెంది గురువారం ఇంట్లో నే పురుగుల మందును సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆర్ఎంపి సంతోష్ రెడ్డి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య లీలావతి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ తెలిపారు. మృతుడు ఆర్ఎంపి సంతోష్ రెడ్డి ఎంతోమంది పేద ప్రజలు అనారోగ్యానికి గురైతే, వారికి చికిత్స చేపట్టి ప్రాణాలు కాపాడిన మంచి వ్యక్తి అని ఆయన సేవలను ప్రజలు గుర్తు చేశారు.

నేడు విద్యాసంస్థల్లో ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించాలి

ధర్మపురి,ప్రభాతవార్త:ఆగస్టు 15న విద్యాసంస్థల్లో జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులతో ధ్యానం చేయించాలని పీఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షులు ముక్క సత్యనారాయణ కోరారు. ఉదయం 8 నుంచి 11 గంటల మధ్య 10 నుంచి 15 నిమిషాల పాటు ధ్యానం నిర్వహించాలని సూచించారు.దేశవ్యాప్తంగా 10 వేల విద్యాసంస్థల్లో ధ్యానం నిర్వహించే లక్ష్యంతో కార్యక్రమాన్ని చేపట్టినట్లు, ఇందులో భాగంగా జిల్లాలో సుమారు 300 విద్యాసంస్థలను సంప్రదించి ఉపాధ్యాయులు, నిర్వాహకులకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ధ్యానం వల్ల విద్యార్థుల్లో మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, నేర్చుకునే సామర్థం పెరగడంతో పాటు ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు.

యువత కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలి

-మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



యువత కాస్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని మా మంత్రి బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్ లో శుక్రవారం మేన్స్ వేర్ ప్రారంభోత్సవం చేసిన అనంతరంయాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి బి ఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డిబైపాస్ రోడ్ లోని శ్రీవల్లి బ్యూటీషన్ అకాడమీ సందర్శించారుఅనుశ్రీ ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారుఅనుశ్రీ తాను ఉపాధి పొందడమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విదంగా చొరవ తీసుకోవడం అభినందనీయంయువత ప్రభుత్వ పరంగా ఉపాధి పొందలేక స్వయం ఉపాధితో ముందుకు వెళ్తున్నారు అన్నారుమహిళలకు బ్యూటీషన్ శిక్షణ ఇవ్వడం కాకుండా నిరుపేదలు అయిన తల్లిదండ్రులు లేని ఆడబిడ్డలకు ఉచిత శిక్షణ ఇవ్వడం అభినదనీయం అన్నారుఅనుశ్రీ కి శుభాకాంక్షలు తెలిపారువారి వెంట. నాయకులు ఎలిగేటి నర్సయ్య, అనుమల్ల చంద్రం, పులి రాము,గుగ్గిళ్ల హరీష్, కచ్చు హరీష్, శీలం సంతోష్ అరవింద్ మున్న తదితర నాయకులు ఉన్నారు

భద్రతే తొలి ప్రాధాన్యం

ఎంహెచ్‌పీలో కొత్త వర్క్‌షాప్ ప్రారంభించిన ఎన్‌టిపిసి రామగుండం ఈడి చందన్ కుమార్ సమంత

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:



ఎంహెచ్‌పీ నిర్వహణ మోలిక వసతుల్లో మరో కీలక ముందడుగు పడింది. ఎంహెచ్‌పీ వర్క్‌షాప్‌ను ఆర్‌అండ్‌టీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్‌కుమార్ సమంత ప్రారంభించారు.కార్యక్రమంలో సీజీఎం ముకుల్‌రాయ్, జీఎంలు నవీన్‌గుప్తా, అవిజిత్‌దత్తా, బినోయ్‌జోస్, హెచ్‌వోహెచ్‌ఆర్ సాగర్‌రంజన్ సాహూ, అదనపు జనరల్ మేనేజర్ వి.వెంకటరమేష్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కన్వేయర్ వ్యవస్థలో కీలకమైన గేర్‌బాక్సులు, ఫ్లూయిడ్ కప్లింగ్ యూనిట్లు, పుల్లీలు తదితర యాంత్రిక పరికరాల ఓవర్‌హాలింగ్, మరమ్మతులు, నిర్వహణ పనులను ఈ వర్క్‌షాప్‌లో చేపట్టనున్నారు.దీంతో నిర్వహణ పనులు మరింత వేగంగా, సమర్థంగా చేపట్టడంతోపాటు పరికరాల విశ్వసనీయత, అందుబాటు సామర్థం పెరగనుంది.అనంతరం అధికారులు ఉద్యోగులు, కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పని ప్రదేశాల్లోనే కాకుండా వ్యక్తిగత జీవితంలోనూ భద్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. నిర్వహణ పనుల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు.భద్రతా నిబంధనలను ఆదర్శంగా పాటించిన కార్మికులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో ఎంహెచ్‌పీ నిర్వహణ సామర్థం, భద్రతా సంస్కృతి మరింత బలోపేతం కానుంది.



వృద్ధులు, బీడీ కార్మికులకు చేయూతలో అవకాశం కల్పించాలి



గొల్లపల్లి, ఆగస్టు 14 (ప్రభాతవార్త): వృద్ధులు, బీడీ కార్మికులకు చేయూత పింఛన్లలో అవకాశం కల్పించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు అవారి చందు ఆధ్వర్యంలో శుక్రవారం గొల్లపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్, ఎంపీడీవోలకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ యూత్ నాయకుడు అవారి చందు మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల్లో ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తవుతున్నా అనేక హామీలు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన చేయూత పింఛన్లలో తెలంగాణ ఆడబిడ్డలకు జీవనాధారంగా ఉన్న బీడీ కార్మికులకు అవకాశం కల్పించకపోవడం బాధాకరమన్నారు.అదేవిధంగా వృద్ధాప్య పింఛన్లకు సంబంధించి అర్హులైన వారికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించకపోవడంతో వయసు పైబడిన వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బీడీ కార్మికులు, వృద్ధాప్య పింఛన్లకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందించేందుకు అర్హులైన మహిళల నుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాన్ని అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు కసాని గంగాధర్, దొంగల రాజు, కోమల్ల జలంధర్, బొడ్ల గంగాధర్, ఆవుల సాయి, చింతకుంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నంచర్లలో అంగన్వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన

పెగడపల్లి, ప్రభాతవార్త:



నంచర్ల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో గ్రామ సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల పోషకాహారాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో గుడ్లు, బాలామృతం ప్యాకెట్లను పంపిణీ చేశారు. అలాగే చిన్నారులకు యూనిఫాంలను అందజేసి, అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు సమతుల్య పోషకాహారం ఎంతో అవసరమని అన్నారు. గుడ్లు, బాలామృతం వంటి పోషకాహార పదార్థాలను చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, సబ్‌సెంటర్ డాక్టర్ శ్రీలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు కుంటాల పద్మ, ఎడ్ల ఉమారాణి, ఆశా వర్కర్ లక్ష్మి, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి

ధర్మపురి, ప్రభాతవార్త.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులను ప్రజావాణి కార్యక్రమంలో నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ప్రకటనలో పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు ప్రతి సోమవారం ప్రజావాణికి తప్పనిసరిగా హాజరై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అభివృద్ధి పనులకు మంత్రుల చేతుల మీదుగా శ్రీకారం

- రూ.42 కోట్లతో సుల్తానాబాద్-పెద్దపూర్ రహదారి
- రూ.99 కోట్లతో గర్రెపల్లి-పెగడపల్లి రోడ్డు.. 17న శంకుస్థాపన
- సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది.ఇందులో భాగంగా రూ.141 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రెండు కీలక రహదారి పనులతో పాటు జూలపల్లి, కాల్వ శ్రీరాంపూర్ ప్రాంతాల్లో సెంట్రల్ లైటింగ్ పనులకు ఈ నెల 17న శంకుస్థాపన చేయనున్నారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆధ్వర్యంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

◆రూ.42 కోట్లతో రహదారి

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల రోడ్డులో సుల్తానాబాద్ నుంచి పెద్దపూర్ వరకు రూ.42 కోట్లతో రహదారి అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ మార్గం ద్వారా నిత్యం పెద్ద సంఖ్యలో ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. రహదారి అభివృద్ధి పూర్తయితే ప్రయాణికుల ఇబ్బందులు తొలగడంతో పాటు రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయి.

◆రూ.99 కోట్లతో మరో రహదారి

గర్రెపల్లి నుంచి పెగడపల్లి వరకు రూ.99 కోట్లతో తారురోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. పలు గ్రామాలను అనుసంధానించే ఈ మార్గం అభివృద్ధితో ప్రజల రాకపోకలు సులభతరం కానున్నాయి. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు కూడా ఈ రహదారి ఉపయోగపడనుంది.

◆ప్రధాన రహదారులకు వెలుగులు

జూలపల్లి, కాల్వ శ్రీరాంపూర్ ప్రాంతాల్లో సెంట్రల్ లైటింగ్ పనులకు కూడా ఈ సందర్భంగా శ్రీకారం చుట్టనున్నారు. ప్రధాన రహదారుల వెంట లైటింగ్ ఏర్పాటు చేయడంతో రాత్రివేళ ప్రయాణికులకు మెరుగైన వెలుతురు అందనుంది. దీంతో రహదారి భద్రత పెరగడంతో పాటు ఆయా ప్రాంతాల రూపురేఖలు మారనున్నాయి.

◆సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే

మంత్రుల పర్యటన నేపథ్యంలో శుక్రవారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేయనున్న సభాస్థలిని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు పరిశీలించారు. సభా వేదిక, ప్రజలు కూర్చునే ప్రాంతం, పార్కింగ్, రాకపోకలు తదితర ఏర్పాట్లపై నాయకులు, అధికారులతో చర్చించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మున్సిపల్ కమిషనర్ టి.రమేష్, సింగిల్‌విండో చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాలకు చెక్ పెట్టవచ్చు

- పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి
- లక్ష్మీనగర్‌లో 15 సీసీ కెమెరాలను ప్రారంభించిన డీసీపీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణంలోని లక్ష్మీనగర్ కాలనీ పరిధిలో కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా నూతనంగా అమర్చిన 15 సీసీ కెమెరాలను శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా మాట్లాడుతూ కాలనీలలో శాంతిభద్రతల సమగ్ర పరిరక్షణకు, నేరాల సమర్థవంతమైన నియంత్రణకు సీసీ కెమెరాల సాంకేతిక వ్యవస్థ ఎంతగానో తోడ్పడుతుందని వివరించారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా కాలనీ ప్రజల చురుకైన భాగస్వామ్యంతో పట్టణంలో నేరాలను పూర్తిగా అరికట్టవచ్చని, ప్రతి ఒక్కరూ స్వీయ భద్రత పట్ల అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఆధునిక సీసీ కెమెరాల ఏర్పాటుతో నిఘా వ్యవస్థ మరింత పటిష్టమై ప్రజలకు పూర్తి స్థాయిలో రక్షణ లభిస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, సీఐ కె.ప్రవీణ్ కుమార్, ఎస్ఐ కె.నరేష్, స్థానిక కౌన్సిలర్ క్రాంతి మరియు లక్ష్మీనగర్ కాలనీవాసులు, పెద్దపల్లి పట్టణ పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మండల ప్రజా వాణిని సమర్థవంతంగా నిర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సీజనల్ పరిస్థితులు, వ్యవసాయం, మండల ప్రజావాణి కార్యక్రమం నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ వాతావరణ నివేదికల అంచనాల ప్రకారం ఎల్‌నినో పరిస్థితులు క్రమంగా పెరిగే అవకాశం ఉన్నందున రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 12 శాతం లోటు వర్షపాతం నమోదవుతోందని, రానున్న రోజుల్లో ఈ లోటు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాగునీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున తాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.రాష్ట్రంలో ప్రస్తుతం కోటి 16 లక్షల ఎకరాల్లో వివిధ పంటల సాగు జరిగిందని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే వరి సాగు కేవలం 1.20 లక్షల ఎకరాలు మాత్రమే తగ్గిందన్నారు. ప్రత్యామ్నాయ పంటలను 33 లక్షల ఎకరాల్లో సాగు చేయాలని లక్ష్యంగా నిర్దేశించినప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని పేర్కొన్నారు. ఇంకా 49 లక్షల ఎకరాల్లో వరి సాగు జరగడం సరైన పరిస్థితి కాదని, ఆగస్టు 7 తర్వాత కూడా మరో 10 లక్షల ఎకరాల్లో వరి సాగు విస్తరించిందని తెలిపారు.భూములను ఖాళీగా ఉంచకుండా రైతులను తక్కువ నీటి అవసరం కలిగిన ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాగునీటికి నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున తక్కువ నీటితో సాగు చేసే పంటలను రైతులు చేపట్టేలా విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన నియంత్రణలు, పంటల సాగుకు సంబంధించిన సూచనలు, సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఆగస్టు 31 వరకు మొక్కజొన్న, సజ్జలు, పొద్దుతిరుగుడు, అలసంద, ఉలవలు, నువ్వులు, స్వల్పకాలిక కూరగాయల పంటలను సాగు చేయవచ్చని తెలిపారు. సెప్టెంబర్ 15 వరకు మాగి జొన్న, పెసలు, మినుములు, సెప్టెంబర్ 30 వరకు కంది, వేరుశనగ, ఆముదం పంటలను సాగు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సీజనల్ పరిస్థితులు, పంటల సాగు, మండల ప్రజావాణి నిర్వహణకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మండల ప్రజావాణి విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని, ప్రజలకు విస్తృతంగా సమాచారం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి.రాజ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే శుక్రవారం సాయంత్రం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పరేడ్ మైదానంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.వేడుకలకు సంబంధించిన వేదిక, పరేడ్ నిర్వహణ, వివిధ శాఖల శకటాల ప్రదర్శన, ప్రజాప్రతినిధులు, ప్రెస్, అధికారులు తదితరులు కూర్చునే ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి ఎస్పీ వివరాలు తెలుసుకున్నారు.ఎస్పీ గారి వెంట ఎస్పీ డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ రవి, ఆర్ఐలు మధుకర్, సురేష్, తహసీల్దార్ మహేష్ తదితరులు ఉన్నారు.

అల్ఫోర్స్‌లో శ్రావణ శోభ

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని శ్రావణ శోభ వేడుకలను అత్యంత ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని మాసాలలో శ్రావణ మాసానికి ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు. ఈ పవిత్ర మాసంలో వివిధ రకాల పూజలు, దానధర్మాలు చేయడం ద్వారా ఆయురారోగ్యాలు పెంపొంది పుణ్యఫలాలు ప్రాప్తిస్తాయని తెలిపారు. బ్రాహ్మణుల మార్గదర్శకంలో ఆలయాలను సందర్శించడం, విశేష పూజలు ఆచరించడం ఈ మాసంలో ఎంతో శ్రేయస్కరమని పేర్కొన్నారు. శ్రావణ శుక్రవారాలు, వరలక్ష్మీ వ్రతం, నాగుల పంచమి, రాఖీ పౌర్ణమి, శ్రీకృష్ణాష్టమి, శివారాధన, విష్ణు ఆరాధన మరియు గౌరీదేవి పూజలను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటామని వివరించారు. పేదలకు, బ్రాహ్మణులకు, ఆపన్నులకు దానధర్మాలు చేయడం శ్రావణ మాసపు ప్రత్యేకత అని ఆయన గుర్తుచేశారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విశేష నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రాంగణాన్ని రకరకాల పూలు, వస్తువులతో సుందరంగా అలంకరించి పండుగ శోభను రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

అత్యుత్తమ పోలీస్ సేవలకు రాష్ట్రపతి పతకం

కరీంనగర్ క్రైమ్-ప్రభాతవార్త:



పోలీస్ శాఖలో అందిస్తున్న విశిష్ట సేవలకుగానూ కరీంనగర్ అదనపు డీసీపీ (అడ్మిన్) పి. వెంకట రమణకు 'రాష్ట్రపతి ప్రతిభావంత సేవా పతకం' లభించింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరిం చుకుని కేంద్ర ప్రభుత్వం ఈ పురస్కారాన్ని ప్రకటించింది.1991లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ప్రస్థానం ప్రారంభించిన ఆయన, అనేక సంక్లిష్టమైన కేసులను సమర్థవంతంగా ఛేదించారు. గతంలో తెలంగాణ పోలీస్ ఉత్తమ సేవా పతకం, కేంద్ర హోంశాఖ దర్యాప్తు నైపుణ్య పురస్కారంతో పాటు పలు పురస్కారాలను అందుకున్నారు. ప్రస్తుతం కరీంనగర్‌లో బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయనకు ఈ గౌరవం దక్కడం పట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

హర్ ఘర్ తిరంగా ర్యాలీ

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ శుక్రవారం రోజున జాతీయ పతాకాలను చేబుని ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల్లో దేశభక్తి పెంపొందించడమే లక్ష్యంగా స్వాతంత్రం కోసం లక్షలాదిమంది అమరవీరుల బలిదానాల త్యాగఫలాల పునాదులపై స్వాతంత్రం తీసుకు వచ్చిన వ్యక్తులను స్మరించుకోవడమే ముఖ్య ఉద్దేశంగా ఈ ర్యాలీ చేపట్టినట్టు పేర్కొన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని ప్రతి ఒక్కరూ దేశభక్తి చాటాలని దేశ సమగ్రత ఐక్యతకు కోసం కృషి చేద్దామని స్వాతంత్రం వచ్చి 8 దశాబ్దాల్లో దేశం వ్యవసాయపరంగా పారిశ్రామికంగా శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యా వైద్య అనేక రంగాల్లో అభివృద్ధి చెందిందని ఈ కృషిచేసిన మహానుభావులందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకరమ్మ ఉప సర్పంచ్ ప్రణయ్ ఫ్యాక్స్ చైర్మన్ మోహన్ రెడ్డి సామాజిక కార్యకర్త విష్ణువర్ధన్ రాజు అందే సత్యం దుర్శెట్టి రాజేశం నవీన్ గణేష్ నాగభూషణం లక్ష్మీనారాయణ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

- మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మెట్‌పల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. కౌన్సిలర్లు వర్సెస్ మున్సిపల్ సిబ్బంది మధ్య నిర్వహించిన ఈ మ్యాచ్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ హాజరై మ్యాచ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది మధ్య స్నేహభావం, సమన్వయం మరింత పెంపొందించేందుకు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే పని ఒత్తిడిని దూరం చేసుకొని అందరూ ఉత్సాహంగా, స్నేహపూర్వక వాతావరణంలో కలిసిమెలిసి ఉండేందుకు క్రీడలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.మ్యాచ్ సందర్భంగా కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని క్రీడాస్ఫూర్తిని చాటారు. కార్యక్రమంలో పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, పురపాలక సంఘ అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు .

మండల స్థాయి ప్రజావాణి ప్రారంభం

- ఎంపిడివో మహేందర్ రెడ్డి

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈనెల 17న సోమవారం ప్రారంభం చేయనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతీ సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10గంటల నుండి మధ్యాన్నం 1గంట వరకు జరుగునని,ఇట్టి కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తప్పకుండ హాజరు కావాలని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే పుట్టినరోజున రక్తదాన శిబిరం

60 మంది న్యాయవాదులు, యువకుల రక్తదానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పుట్టినరోజు సందర్భంగా రామగుండం లీగల్ సెల్ అధ్యక్షుడు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాన చౌరస్తాలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 60 మంది న్యాయవాదులు, యువకులు రక్తదానం చేశారు.అనంతరం కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లన్న, కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, న్యాయవాదులు, యువకులు పాల్గొన్నారు. అనంతరం భోజనం, పండ్లు పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే పుట్టినరోజున సేవా కార్యక్రమాలు

పేద విద్యార్థులకు బ్యాగులు.. దివ్యాంగులకు చేతికర్రలు



గోదావరిఖని, ప్రభాతవార్త: ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పుట్టినరోజును పురస్కరించుకుని తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ ఆధ్వర్యంలో 5 ఇంక్లైన్ సిక్కువాడలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో ఉండాలని గురుద్వారాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి, పేద విద్యార్థులకు పాఠశాల బ్యాగులు, వృద్ధులు, దివ్యాంగులకు చేతికర్రలు పంపిణీ చేశారు. నాయకుడి పుట్టినరోజును సేవా కార్యక్రమాలతో జరపడం ఆనందంగా ఉందని తేజస్వి ప్రకాష్ తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఉద్యోగులకు 20 రోజుల సెలవులు పునరుద్ధరించాలి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే కుమారస్వామి డిమాండ్

పెద్దపల్లి, ప్రభాతవార్త: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో (కేజీబీవీ) పనిచేస్తున్న ఉద్యోగుల సెలవులపై విద్యాశాఖ ఇటీవలే విడుదల చేసిన ఉత్తర్వులను వెంటనే సవరించాలని టీఎస్ యూటీఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కే కుమారస్వామి శుక్రవారంలో ఒక ప్రకటన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 490 కేజీబీవీ పాఠశాలల్లో సుమారు 13 వేల మంది ఉద్యోగులు విధి నిర్వహణలో సేవలందిస్తున్నారని ఈ సందర్భంగా కుమారస్వామి తెలిపారు. గతంలో నెలకు రెండు చొప్పున ఏడాదికి 20 సెలవులను వాడుకునేలా స్పష్టమైన నిబంధన ఉండేదని పేర్కొన్నారు. అయితే ఇటీవల ప్రభుత్వం ఆ సెలవుల సంఖ్యను 15కు తగ్గించి, ఎప్పుడైనా వినియోగించుకోవచ్చంటూ జీవో విడుదల చేయడం సరికాదన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే లక్ష్మణ్ మాట్లాడుతూ కేజీబీవీ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పాత పద్ధతిలోని 20 రోజుల సెలవుల సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఆ సెలవులను తమ అవసరాల ప్రకారం ఎప్పుడైనా వినియోగించుకునేలా సదుపాయం కల్పించాలని టీఎస్ యూటీఎఫ్ పక్షాన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

త్వరలో వాట్సాప్ చాట్ బాట్

నగరపాలక సేవలు మరింత మెరుగు పరిచే చర్యలు

కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలకు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పౌర సేవలను మరింత చేరువ చేసేందుకు నగరపాలక యంత్రాంగం ముందుకు సాగుతోందని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులు, సాంకేతిక బృందం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థ అందిస్తున్న పలు రకాల పౌర సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు అందించేందుకు వాట్సాప్ “చాట్ బాట్“ సాంకేతికత పై చర్చించారు. చాట్ బాట్ ద్వారా బుకింగ్, చెల్లింపుల ప్రక్రియ తదితర విషయాలకు సంబంధించిన డెమోను కమీషనర్ వీక్షించి, వివరాలను తెలుసుకున్నారు. చాట్ బాట్ సేవల వినియోగం పై నగరపాలక సంస్థ అధికారులకు పలు సూచనలు చేస్తూ, ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నగరపాలక సంస్థ లో త్వరలోనే వాట్సాప్ “ చాట్ బాట్“ సేవలను అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ప్రజలకు నిత్యం అవసరమయ్యే మంచి నీటి ట్యాంకర్ల బుకింగ్ తో పాటు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ సేవలు, తదితర సేవలను నేరుగా వాట్సాప్ చాట్ బాట్ కి అనుసంధానం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. వాట్సాప్ మెసేజ్ ద్వారా హాయ్ అని టైప్ చేసి, పూర్తి వివరాలు అందించి, రుసును చెల్లింపులు చేసేలా రూపకల్పన చేస్తున్నట్టు తెలిపారు. చాట్ బాట్ విధానం త్వరలో అందుబాటులోకి వస్తే ప్రజలు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని, సమయం ఆదా అవ్వడమే కాకుండా సేవల్లో పారదర్శకత పెరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమీషనర్ ఆయాజ్, డీఈ దేవేంధర్, అధికారులు, సాంకేతిక బృందం ప్రతినిధులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద

ఉపాధ్యాయులు గడువులోగా ఆన్‌లైన్‌లో

దరఖాస్తు చేయాలని విజ్ఞప్తి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: సమగ్ర శిక్ష పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ చేపట్టినట్లు పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద తెలిపారు. శుక్రవారం పెద్దపల్లిలో జిల్లా విద్యాశాఖాధికారి ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, హైదరాబాద్ సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ బడుల్లో పనిచేస్తున్న అర్హత కలిగిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయంలో కోఆర్డినేటర్లు, అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ల ఖాళీలతో పాటు, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, ఎక్స్ ఆఫీషియో జిల్లా ప్రాజెక్ట్ అధికారి సమగ్ర శిక్ష కార్యాలయంలో ఫారిన్ సర్వీస్ షరతుల ప్రకారం కొంతకాలం పాటు డిప్యూటేషన్ పద్ధతిలో పనిచేసేందుకు దరఖాస్తులు కోరుతున్నట్లు వివరించారు. అలాగే రాష్ట్ర కార్యాలయంతో పాటు వివిధ జిల్లాల విద్యాశాఖాధికారుల కార్యాలయాలు, ఎక్స్ ఆఫీషియో ప్రాజెక్ట్ అధికారుల కార్యాలయాల్లో అసిస్టెంట్ కోఆర్డినేటర్లుగా, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాల్లో జిల్లా సైన్స్ కోఆర్డినేటర్లుగా ఓ.డి. ప్రాతిపదికన నియమించడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. కావాల్సిన విద్యార్హతలు, సర్వీసు నిబంధనలు, మార్గదర్శకాల సమాచారం అంతా పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ దరఖాస్తుల ప్రక్రియ 08.08.2026 నుంచి అందుబాటులో ఉందని, 17.08.2026తో గడువు ముగుస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. ఆసక్తి ఉన్న గెజిటెడ్ హెచ్ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు ఆఖరు తేదీలోగా దరఖాస్తులు పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి సూచించారు.

పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

పదోన్నతి పొందిన అధికారులకు బాధ్యతల అప్పగింత



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. శుక్రవారం రామగుండంలో ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఏఆర్ ఎస్ఐలుగా పదోన్నతి పొందిన టీ.మోహన్, ఎస్.సత్తయ్యలు కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వారి భుజాలపై పదోన్నతి చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి అనేది మరింత బాధ్యతతో కూడిన అవకాశమని, విధుల్లో ఎల్లప్పుడూ నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తూ పోలీసు శాఖ ప్రతిష్ఠను పెంచాలని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ఉన్నతాధికారుల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా విధులు నిర్వహించాలని తెలిపారు. పదోన్నతి పొందిన అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, రమేష్, ఆర్ఐలు దామోదర్, రమేష్, ఆర్ఎస్ఐ పోచలింగం, సీసీ హరీష్ పాల్గొన్నారు.

సౌదీ కోర్టులో కేసు దాఖలు ప్రక్రియకురూ.40 వేల ఆర్థిక సాయం

పరిహారం కేసు వేయడానికి ఎన్నారై వ్యాపారవేత్త

ఆకునూరి శంకర్ మద్దతు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

సౌదీ అరేబియాలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గల్ఫ్ కార్మికుడి కుటుంబానికి పరిహారం అందేలా కోర్టులో కేసు దాఖలు చేసేందుకు అవసరమైన ధ్రువపత్రాల అటెస్టేషన్, కోర్టు ఖర్చుల కోసం ప్రవాస భారతీయ వ్యాపారవేత్త ఒకరు రూ.40 వేల ఆర్థిక సహాయం అందించారు.జగిత్యాల జిల్లా, జగిత్యాల రూరల్ మండలం, అనంతారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు గుర్రం మహేష్ ఉపాధి కోసం సౌదీ అరేబియాకు వెళ్లాడు. సౌదీకి చేరుకున్న 45 రోజులకే, 2023 జూలై 6న అల్ హసా, హుఫూఫ్ ప్రాంతంలో సైకిల్‌పై వెళ్తుండగా కారు ఢీకొనడంతో మృతి చెందాడు.మహేష్ మృతి తర్వాత ఆయన కుటుంబానికి రావాల్సిన పరిహారం కోసం న్యాయపరమైన చర్యలు చేపట్టేందుకు అవసరమైన సహాయం కోరుతూ ఆయన భార్య పూజారాణి తన ఇద్దరు కుమార్తెలతో కలిసి శుక్రవారం హైదరాబాద్‌లోని సీఎం ప్రవాసీ ప్రజావాణికి వచ్చారు.ఆమె పరిస్థితిని తెలుసుకున్న ప్రవాస భారతీయ వ్యాపారవేత్త ఆకునూరి శంకర్ స్పందించి, పరిహారం కేసు దాఖలు చేయడానికి అవసరమైన ఖర్చుల కోసం రూ.40 వేల చెక్కును పూజారాణికి అందజేశారు.ఈ సందర్భంగా సీఎం ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్ కె. విద్యాసాగర్, తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్ అంబాసిడర్ డా. బి.ఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు చెన్నమనేని శ్రీనివాస రావు, సీఎం ప్రవాసీ ప్రజావాణి లైజన్ ఆఫీసర్ భార్గవి నడ్దునూరి, వాలంటీర్ కర్రి పద్మారాణి, జీఏడి అధికారి ఇ. చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో విద్యార్థులతో ధ్యానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో విద్యార్థులతో ధ్యానం చేయించేందుకు పిరమిడ్ స్పిచువల్ సొసైటీస్ మూవ్‌మెంట్,పత్రీజీ మెడిటేషన్ ఛానల్ సంయుక్తంగా 'సంగమం-2026' కార్యక్రమాన్ని చేపడుతున్నాయి.దేశవ్యాప్తంగా 10 వేల విద్యాసంస్థలే లక్ష్యంగా ఈ బృహత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా,ఇందులో భాగంగా జగిత్యాల జిల్లాలోని దాదాపు 300 పాఠశాలలు, కళాశాలలను ప్రతినిధులు సంప్రదిస్తున్నారు. వేడుకల్లో భాగంగా జెండా ఆవిష్కరణ పూర్తయ్యాక,ఉదయం 8 గంటల నుంచి 11 గంటల మధ్య అనుకూల సమయంలో విద్యార్థులతో 10 నుంచి 15 నిమిషాల పాటు ధ్యానం నిర్వహించాలని ఉపాధ్యాయులు, యాజమాన్యాలకు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ సందర్భంగా పిఎస్ఎస్ఎం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ముక్క సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు సౌకర్యంగా కూర్చుని, కళ్లు మూసి,వేళ్లలో వేళ్లు పెట్టుకుని సహజ శ్వాసను గమనిస్తూ ధ్యానం చేయాలని తెలిపారు. కేవలం వేడుకల రోజే కాకుండా ప్రతిరోజూ బడుల్లో 10 నుంచి 15 నిమిషాల పాటు ధ్యానం చేయించడం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత,జ్ఞాపకశక్తి,నేర్చుకునే సామర్థం, క్రమశిక్షణ పెరుగుతాయన్నారు.అంతేగాక మానసిక ఒత్తిడి తగ్గి,భావోద్వేగాలు సమతుల్యంలో ఉంటాయని పేర్కొన్నారు.నేటి ధ్యాన విద్యార్థులే రేపటి బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దబడతారని,కాబట్టి ఆగస్టు 15న నిర్వహించే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ప్రతి విద్యాసంస్థ భాగస్వామ్యం కావాలని నిర్వాహకులు కోరారు.

పోరండ్ల రెడ్డి సంఘ భవనానికి పూర్వ వైభవం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలోని రెడ్డి సంఘ భవనం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ కొత్త శోభను సంతరించుకుంది ఆగస్టు 15ను పురస్కరించుకుని నేడు భవనాన్ని అత్యంత వేగంగా,సుందరంగా ముస్తాబు చేశారు.ప్రజల సౌకర్యార్థం భవనంలోకి వెళ్ళడానికి నూతనంగా మెట్లు నిర్మించడంతో పాటు,భవనంలో ట్యూబ్ లైట్లు,5 ఫ్యాన్లను ఏర్పాటు చేయించారు.బేతి మహిపాల్ రెడ్డి, వంగ మధుకర్ రెడ్డి,పడిగేలా రమేష్ రెడ్డి,లక్కడి రంజిత్ రెడ్డి,పాలడుగు మారుతీ రెడ్డిలు స్వయంగా దగ్గరుండి ఈ అభివృద్ధి పనులను పూర్తి చేయించారు.చాలా రోజుల తర్వాత సంఘ భవనం నూతన సౌకర్యాలతో శోభాయమానంగా మారడం పట్ల స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ,భవనానికి మళ్లీ పూర్వ వైభవం వచ్చిందని కొనియాడారు.



నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించి,ఆర్థిక సాయం అందజేసిన మాజీమంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ బాలపల్లి గ్రామానికి చెందిన నిరుపేద మెడపట్ల నర్సయ్య ఇటీవల మృతి చెందగా,వారి కుటుంబాన్ని మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పరామర్శించారు.శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి,వారికి వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందజేశారు.అంత్యక్రియల అనంతరం,ఉండటానికి సొంత ఇల్లు లేక ప్రస్తుతం గ్రామ ఎస్సీ కమ్యూనిటీ భవనంలో ఆశ్రయం పొందుతున్న నర్సయ్య కుటుంబాన్ని కలిసిన ఆయన,వారికి అన్ని వేళలా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత ఇల్లు కూడా లేని అత్యంత పేదరికంలో ఉన్న నర్సయ్య కుటుంబాన్ని ప్రభుత్వం మానవతా దృక్పథంతో తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయడంతో పాటు,ఆయన భార్యకు వితంతు పెన్షన్ అందించాలని కోరారు.అలాగే ఆ కుటుంబ జీవనోపాధి కోసం అర్హులైన సభ్యులకు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధర రమేష్ బాబు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ పులి రాము తదితర నాయకులు,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

అకాల మరణం చెందిన చల్గల్ యువ రైతు కుటుంబానికి ఎమ్మెల్యే సంజయ్ పరామర్శ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ చల్గల్ గ్రామానికి చెందిన యువ రైతు పడకంటి శ్రీనివాస్ ఆరోగ్యంతో అకాల మరణం చెందగా శుక్రవారం రోజున చల్గల్ గ్రామంలోని శ్రీనివాస్ నివాసానికి వెళ్లిన జగిత్యాల ఎమ్మెల్యే, డాక్టర్ సంజయ్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి,వారిని ఓదార్చుతూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.యువ రైతు కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ధైర్యాన్ని చెప్పారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం గంగారెడ్డి,స్థానిక నాయకులు అబ్బూరి మల్లేశం, నలువల మహేష్,సందీప్,రాములు,లింగం తిరుపతి తదితరులు పాల్గొన్నారు

బకాయిలు వెంటనే వసూలు చేయాలి

కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:నగరపాలక సంస్థకు చెందిన దుకాణాలు, వ్యాపార సముదాయాల నుంచి రావాల్సిన అద్దె బకాయిలను వెంటనే వసూలు చేయాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో రెవెన్యూ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యాపార సముదాయాల బకాయిల వసూళ్లు, దుకాణాల వేలం తదితర అంశాలపై చర్చించారు. దీర్ఘకాలంగా అద్దెలు చెల్లించని దుకాణాలపై ప్రత్యేక దృష్టి సారించి బకాయిలను నిబంధనల ప్రకారం వసూలు చేయాలని సూచించారు. నగరపాలక సంస్థకు వచ్చే ఆదాయమే నగర అభివృద్ధికి కీలకమని, వ్యాపారులు సకాలంలో అద్దెలు చెల్లించాలని కోరారు. అంబేద్కర్ స్టేడియంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్, పాస్‌పోర్ట్ ఆఫీస్ ప్రాంగణంలోని దుకాణాలు, నూతన ఐడీఎస్ఎంటీ షాపింగ్ కాంప్లెక్స్‌లోని ఖాళీ దుకాణాలకు త్వరలో బహిరంగ వేలం నిర్వహించాలని ఆదేశించారు. లీజు గడువు ముగిసిన దుకాణాలను గుర్తించి కొత్తగా టెండర్లు, వేలం నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కమీషనర్ ఆయాజ్, డిప్యూటీ కమీషనర్ వేణు, ఆర్వోలు, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి గౌడ్

చిగురుమామిడి, ప్రభాత వార్త :



కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న గీతన్నల చైతన్య యాత్ర ను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ పిలుపునిచ్చారు. అమరుల జ్ఞాపకార్థం శనివారం కరీంనగర్ నుంచి చిగురుమామిడి మీదుగా సర్వాయిపేట వరకు ఈ బస్సు యాత్ర సాగనుందని ఆయన వెల్లడించారు. గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని తాళ్లపల్లి తిరుపతి గౌడ్ డిమాండ్ చేశారు. ప్రతి కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘానికి (టి సిఎస్) ఐదు ఎకరాల భూమిని కేటాయించి, తాటి, ఈత వనాలను విరివిగా పెంచి సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడి మరణించిన లేదా శాశ్వత వికలాంగులైన గీత కార్మికుల కుటుంబాలకు చెల్లించే ఎక్స్‌గ్రేషియాను పది లక్షల రూపాయలకు పెంచాలని కోరారు.అలాగే ప్రమాద రహితంగా కల్లు గీసేందుకు వీలుగా కార్మికులకు ఆధునిక మోటారు పరికరాలను అందించాలని, అర్హులైన ప్రతి గీత కార్మికుడికి వయోపరిమితితో సంబంధం లేకుండా పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ చైతన్య యాత్రకు జిల్లాలోని గీత కార్మికులు, గౌడ బంధువులు, కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఆలయానికి నిత్యవసర సరుకులు అందజేత

రామగిరి ప్రభాతవార్త



కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ ఆది వరహాస్వామి ఆలయానికి అన్నదానం కొరకు జూలపల్లి చెందిన గుండా శ్రీనివాస్ నిత్యవసర సరుకులను అందజేశారు. జూలపల్లి గ్రామానికి చెందిన గుండా శ్రీనివాస్ తన కుమారుడికి ఉద్యోగం వచ్చి.. మొదటి వేతనం తీసుకున్న సందర్భంగా.. ఆదివరాహస్వామి దేవస్థానానికి నిత్యావసర బియ్యం, పప్పు దినుసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముస్తాల దామోదర్, ఇవో కాంతారెడ్డి, డైరెక్టర్లు తీగల రాజయ్య గౌడ్, చాట్ల రాయమల్లు, కొంతం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తీగల సమ్మయ్య ముదిరాజ్ నియామకం

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నాగపల్లి గ్రామానికి చెందిన తీగల సమ్మయ్య ముదిరాజ్ నియామకం అయ్యారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాగూర్ రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు తీగల సమ్మయ్య ముదిరాజ్ ను నియమించినట్లు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తీగల సమ్మయ్య ముదిరాజ్ మాజీ సర్పంచ్ గా మాజీ ఎంపీటీసీగా మరియు ముదిరాజ్ సంఘం ఉమ్మడి కమాన్పూర్ మండల అధ్యక్షుడిగా పెద్దపల్లి జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడిగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా పార్టీకి అనేక సేవలందించారని, ఆయన సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా తీగల సమ్మయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఈ పదవి బాధ్యతలు అప్పగించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబుకు మరియు జిల్లా అధ్యక్షులు మక్కాన్సింగ్ ఠాగూర్ కు అలాగే బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామ గ్రామాన పార్టీ బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పార్టీష్టతకు తన వంతు కృషి చేస్తానని అలాగే తన నియమకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ,కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

తపాలా ఇంటర్నేషనల్ ట్రాక్డ్ ప్యాకెట్ సేవలను సద్వినియోగం చేసుకోండి

జమ్మికుంట ఇంచార్జి పోస్టుమాస్టర్ మహేందర్

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీలను అతి చౌక ధరకు విదేశాల్లో ఉన్న అన్న దమ్ములకు పంపించుకునే అవకాశం,విదేశాల్లో ఉన్న మీ బంధువులకు పుట్టిన రోజు,పెళ్లిరోజు శుభాకార్యలకు శుభాకాంక్షలు తెలుపుతూ బహుమతులు పంపుకునే అవకాశం,చిన్న పరిశ్రమలు నిర్వహిస్తూ విదేశాలకు ఎగుమతి చేసే వారికి,విద్య, వైద్య ,వ్యాపారం,ఆస్తి సంబంధ డాకుమెంట్లను పంపుకునే అవకాశం ఉందని జమ్మికుంట ఇన్చార్జి పోస్టుమార్టం మాస్టర్ మహేందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేశంలోని ప్రజలు అతి చౌక ధరతో విదేశాలలో నివసిస్తున్న తమ ఆబంధువులకు,చిన్న చిన్న పరిశ్రమలు నిర్వహిస్తూ ఈ కామర్స్ ద్వారా విదేశాలకు వస్తువులు పంపే ఎగుమతి దారుల కోసం చిన్న చిన్న పాకెట్లను / పార్సెళ్లను పంపేందుకు కోసం ఐటిపిఎస్ (ఇంటర్నేషనల్ ట్రాక్డ్ ప్యాకెట్ / పార్సెల్ సర్వీసెస్) అనే నూతన సేవలను భారత తపాలా శాఖ ప్రారంభించింది. ఇది రెండు కిలోల వరకు బరువు ఉన్న వస్తువులను ఎండ్ టూ ఎండ్ ట్రాకింగ్ సేవలతో యూనివర్సల్ పోస్టల్ యూనియన్ లో సభ్యత్వం కలిగిన అమెరికా, కెనడా, నూజిలాండ్, బ్రిటన్, జర్మనీ,సింగపూర్, జపాన్, యుఏఈ, సౌదీ అరేబియా లాంటి 192 దేశాలకు రవాణా చేయడానికి వీలు కలదు.250 గ్రాముల వరకు బరువున్న ప్యాకెట్ ఖరీదు 560 పన్నులతో కలిపి 660 ఈ ప్యాకెట్ సేవ ద్వారా రాఖీలు, బట్టలు, పూజ సామాగ్రి, పుట్టిన రోజు, పెళ్లిరోజు బహుమతులు విదేశాల్లో ఉన్న బంధువులకు పంపుకోవచ్చునని తెలిపారు. 250 గ్రాముల వరకు బరువు కలిగిన పార్సెల్ ఖరీదు రూ 1000 పన్నులతో కలిపి రూ1180 ఈ పార్సెల్ సేవ ద్వారా పచ్చళ్ళు, తిను బండారాలు వివిధ రకాల వస్తువులు విదేశాలకు పంపుకోవచ్చు. విదేశాలకు ఈ సేవ ద్వారా పంపే వస్తువులు కనిష్టంగా 7రోజులు గరిష్టంగా 15రోజులోపు చేరుకునే అవకాశం కలదు.ఇవే కాకుండా ఐఆర్ఎల్ (ఇంటర్నేషనల్ రిజిస్టర్డ్ లెటర్) ఈఎంఎస్ సేవల ద్వారా విద్య, ఉద్యోగ, వ్యాపార, ఆస్థి సంబంధ పత్రాలు పంపుకునే అవకాశం కలదు. బరువు 20గ్రాముల వరకు కలిగిన లెటర్ కి రూ 215 పన్నులతో కలిపి రూ 253/చెల్లించాలి. నిర్ణిత సమయంలో పంపిన వస్తువులు విదేశాల్లో ఉన్నవారికి డెలివరీ కానట్లయితే ఆన్లైన్ ద్వారా సూపరింటెండెంట్ పెద్దపల్లి డివిజన్ కి నేరుగా ఫిర్యాదు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందనీ కావున తపాలా శాఖ అందించే ఈ నూతన సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

హుజురాబాద్‌లో ఏబివిపి ఆందోళన

హుజురాబాద్ టౌన్,ప్రభాతవార్త:



పెండింగ్ లో ఉన్న రూ. 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ హుజురాబాద్‌లోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబివిపి) ఆధ్వర్యంలో విద్యార్థులు ప్లాకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏబివిపి రాష్ట్ర నాయకుడు గోస్కుల అజయ్ మాట్లాడుతూ...పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని విమర్శించారు. రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది విద్యార్థులు ఈ పథకంపైనే ఆధారపడి చదువుకుంటున్నారని, సకాలంలో బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల సర్టిఫికెట్లు రాక ప్రతి ఏటా సుమారు 2 లక్షల మంది విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని, పక్క రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెలా ఫీజులు చెల్లిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి.. స్వయంగా విద్యాశాఖ మంత్రిగా ఉండి కూడా మాట తప్పారని, ఈ వ్యవహారం కోర్టు మెట్లు ఎక్కడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని మండిపడ్డారు.ప్రైవేట్ కళాశాలలు, ప్రభుత్వ సమన్వయ లోపం వల్ల విద్యార్థులు బలైపోతున్నారని, బడ్జెట్ కళాశాలలు మూతపడటంతో పాటు ఉపాధి కోల్పోయిన లెక్చరర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అజయ్ పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ అనేది విద్యార్థుల హక్కు అని, అది ప్రభుత్వం వేసే భిక్ష కాదని స్పష్టం చేశారు. హక్కుల కోసం ప్రశ్నిస్తున్న విద్యార్థులపై లాఠీచార్జీలు చేస్తూ అక్రమ కేసులు బనాయించడం దారుణమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బకాయిలు ఇవ్వకపోతే రాష్ట్రంలోని అన్ని కళాశాలలు, విశ్వవిద్యాలయాలు ఉద్యమ వేదికలుగా మారి కాంగ్రెస్ పార్టీకి మరణశాసనం రాస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి నాయకులు శివ, అభిలాష్, మణి, కుమారస్వామిలతో పాటు పలువురు కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోర్టు కేసును వెంటనే ఉపసంహరించుకోవాలి



కాంగ్రెస్ నేత స్వామిరెడ్డికి జర్నలిస్టుల అల్టిమేటం

మద్దతు పలికిన బిఆర్ఎస్, ప్రజా సంఘాలు

జమ్మికుంట / హుజురాబాద్, ప్రభాతవార్త:

గత రెండు దశాబ్దాలుగా సొంత ఇంటి కల కోసం పోరాడుతున్న హుజురాబాద్ జర్నలిస్టుల ఆశలపై నీళ్లు చల్లేలా కాంగ్రెస్ నాయకుడు స్వామిరెడ్డి కోర్టును ఆశ్రయించడాన్ని నిరసిస్తూ పాత్రికేయ లోకం కదం తొక్కింది. తమకు కేటాయించిన స్థలాలపై ఉద్దేశపూర్వకంగా వేసిన కోర్టు కేసును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు చేపట్టిన రాస్తారోకో, మహా ధర్నాతో పట్టణం దద్దరిల్లింది. గత ప్రభుత్వ హయాంలో కేసీ క్యాంప్ ప్రాంతంలో కేటాయించిన స్థలాల్లో ఇప్పటికే కొందరు ఇళ్లు కూడా నిర్మించుకున్నారని, ఈ దశలో స్వామిరెడ్డి కక్షపూరితంగా కేసు వేయడం అత్యంత దారుణమని ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాయిత రాములు, కామని రవీందర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దశాబ్దాలుగా ఎంతోమంది అధికారులకు, నేతలకు మొరపెట్టుకున్నా ప్రయోజనం శూన్యమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని, స్వామిరెడ్డి తన కేసును ఉపసంహరించుకునేలా చేసి జర్నలిస్టులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో తమ పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు.జర్నలిస్టుల ఈ న్యాయపోరాటానికి బిఆర్ఎస్ నాయకులు, పలు ప్రజాసంఘాలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. నిరసనల మధ్య కళాకారులు పాడిన గీతాలు ఆక్కడున్న వారిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించాయి. ఈ భారీ నిరసన కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ జర్నలిస్టులతో పాటు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు గందే శ్రీనివాస్, వర్థినేని రవీందర్ రావు, బిఆర్ఎస్, ప్రజాసంఘాల నాయకులు చందుపట్ల జనార్ధన్, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, దేవసాని ప్రియదర్శిని, తునికి సమ్మయ్య, సందెల వెంకటేష్, మాడుగుల ఓదెలు, గడ్డం విశాల్, ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాధ ముత్యం రాజు, అకెనపల్లి శిరీష, కొలిపాక సమ్మయ్య తదితరులు విశేష సంఖ్యలో హాజరై తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

రామడుగు, ప్రభాతవార్త:



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రామడుగులో చదువుతున్న 80 మంది విద్యార్థిని, విద్యార్థులకు కరీంనగర్‌కు చెందిన విద్యావేత్త పసుల మహేష్ శుక్రవారం క్రీడా దుస్తులను ఉచితంగా అందజేశారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, పాఠశాల విద్యార్థులకు అవసరమైన క్రీడా దుస్తులను స్వచ్ఛందంగా అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా మండల విద్యాధికారి రంగనాథ్ శర్మ అన్నారు. క్రీడల్లోనూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.విద్యార్థుల అవసరాన్ని గుర్తించి సుమారు 80 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు అందించిన పసుల మహేష్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. ఆయన సేవా దృక్పథం ఇతరులకు స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రంగనాథ్‌శర్మ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రామడుగు ప్రధానో పాధ్యాయులు రత్నాకర్ రెడ్డి, రామడుగు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పద్మజ గ్రామ సర్పంచ్ మహ్మద్ మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థులకు స్కూలు యూనిఫామ్ వితరణ

మడిపల్లి గ్రామ యువకుడు మహమ్మద్ రియాజ్ చేయూత

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:



జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలో గల గార్డియన్ స్కూల్ లో చదువుతున్న నిరుపేద విద్యార్థులు ముగ్గురికి మడిపల్లి గ్రామ యువకుడు మహమ్మద్ రియాజ్ శుక్ర వారం మూడు వేల రూపాయ ల విలువ చేసే స్కూల్ యూనిఫామ్ లను బహుకరిం చి తమ సేవా భావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో నిరుపేదలకు సహాయం చేయాలని భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలువాలని కోరుతూ రియాజ్ ను అభినందించారు. నిరుపేద విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను బహుకరించిన మహమ్మ ద్ రియాజ్ సేవా భావం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అంకూస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను రక్షించండి

కొలిపాక సమ్మయ్య

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణంలోని గణేష్ నగర్ లోని ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేయకుండా సంరక్షించాలని హుజురాబాద్ ఆర్డీవో జల కుమారి నాయక్ వాడికి వినతి పత్రం అందజేసినట్లు ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గణేష్‌నగర్ లోని సర్వే నంబర్ 236లో దాదాపు 4 ఎకరాల భూమిని కొందరు అనర్హులు, ప్రభుత్వ ఉద్యోగులు, సంపన్నులు కబ్జాలు చేసి అక్రమంగా పట్టాలు పొందాలని చూస్తున్నారని అన్నారు. నిరుపేదలకు డబుల్‌బెడ్రూంలు నిర్మించడానికి గత ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూముల ను కాపాడి మళ్ళీ పేదలకు చెందే విదంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇంతే కాకుండా హుజురాబాద్ లో ప్రభుత్వ భూములు చెరువుల, వాగుల భూములు యథేచ్ఛగా కబ్జాలు చేస్తున్నారని అన్నారు. వాటిని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సంఘం నాయకుడు షేక్ కౌసర్ ఉన్నారు.

హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

చందుర్తి :ప్రభాతవార్త

ఎన్నికల ముందు హమాలి కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని సిఐటియు నాయకులు ఎల్లారెడ్డి అన్నారు. చందుర్తి తాహా సిల్దార్ భూపతికి సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో ప్రభుత్వం హమాలి కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి సుమారు 30 నెలలు గడుస్తున్నా ఆ హామీ అమలుకు నోచుకోలేదని అన్నారు.హమాలి కార్మికుల కోసం వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు రూ.6 వేల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. నిరంతరం శ్రమిస్తూ అనారోగ్యానికి గురవుతున్న కార్మికులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఇళ్లు లేని హమాలి కార్మికులకు స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇళ్ల లో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హామీలను అమలు చేయాలని లేకపోతే హమాలి కార్మికులను ఐక్యం చేసి పెద్దఎత్తున ఉద్యమిస్తామని



హెచ్చరించారు.ఈ నెల 24న చేపట్టనున్న చలో కలెక్టర్ ముట్టడి కార్యక్రమాన్ని మండలంలోని హమాలి కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్‌లో రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ ముట్టడి చేపట్టాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు,

బొల్లారంలో బోరు బావుల పునరుజ్జీవనం ప్రారంభం

భూగర్భ జలాల పెంపుతోనే నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం
ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్
వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



వేములవాడ మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో భూగర్భ జలమట్టాన్ని పెంచేందుకు బోరు బావుల పునరుజ్జీవనం (బోరు బావుల రీఛార్జ్) కొరకు ముగ్గు పోసే కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షపు నీటిని వృథా చేయకుండా భూమిలోకి మళ్లించడం ద్వారా ఎండిపోయిన బోరు బావులను పునరుద్ధరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్, ఎంపీడీవో శ్రీనివాస్, సాంకేతిక సహాయకులు , పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నీటి సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత: సర్పంచ్ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్ మాట్లాడుతూ, బొల్లారం గ్రామంలో భవిష్యత్తులో ఎలాంటి నీటి ఎద్దడి తలెత్తకుండా ఉండాలనే ముందుచూపుతో ఈ బోరు బావుల నీటి మళ్ళింపు కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. నీరు ప్రాణాధారమైనదని, రాబోయే రోజుల్లో తాగునీటి మరియు సాగునీటి కొరత రాకుండా ఉండాలంటే ప్రతీ ఒక్కరూ భూగర్భ జలాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. వర్షపు నీటిని వృథాగా పోనివ్వకుండా పునరుద్ధరణ పద్ధతుల ద్వారా భూమిలోకి పంపించడం వల్ల ఎండిపోయిన బోర్లు కూడా మళ్లీ జలకళను సంతరించుకుంటాయని పేర్కొన్నారు.ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలిగ్రామ ప్రజలందరూ తమ ఇళ్ల వద్ద, పొలాల వద్ద తప్పనిసరిగా ఇంకుడు గుంతలు మరియు నీటి పునరుద్ధరణ గుంతలను ఏర్పాటు చేసుకోవాలని మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధికి, నీటి సంరక్షణకు సహకరిస్తున్న అధికారులకు, ప్రజాప్రతినిధులకు మరియు గ్రామ ప్రజలకు సర్పంచ్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

స్వతంత్ర వీరుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని దేశం కోసం పని చేద్దాం

బీజేపీ నాయకులు సారం పల్లి రాజు
బోయిన్ పల్లి ప్రభాత వార్త

కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన తిరంగా యాత్ర లో మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభక్కతో హాజరై సారం పల్లి రాజు మాట్లాడుతూ దేశం కోసం దేశ స్వాతంత్రం కోసం ఈ దేశ ప్రజల హక్కుల కోసం తన మన ధన ప్రాణాలను లెక్క చేయకుండా లక్షలాదిమంది బ్రిటిష్ సంకెళ్ల నుండి బానిసత్వం నుండి విముక్తి పొందాలని భావి భారత పౌరులకు స్వేచ్ఛ స్వాతంత్రం భవిష్యత్తు తరాలు స్వేచ్ఛగా వారి హక్కులను పొందాలని స్వేచ్ఛ స్వతంత్ర గాలులను పీల్చాలంటూ ఆనాడు ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితం లక్షలాదిమంది ప్రజలు పోరాడిన కారణంగా నేడు మనకు ఈ స్వాతంత్రం హక్కులు లభించడం జరిగింది అని ఆరోజు వారు శిక్షలు అనుభవిస్తూ కఠిన కారాగాలు జీవిత ఖైదీలుగా లాఠీ దెబ్బలు తింటూ ఎక్కడ కూడా స్వాతంత్ర



నినాదాన్ని విడవలేదు ఎన్నో రకాలుగా బ్రిటిష్ సామ్రాజ్యాన్ని వనికించిన వీరులు మన ఈ గడ్డపై జన్మించడం మన అందరి యొక్క అదృష్టం అదేవిధంగా వారి యొక్క త్యాగాలు నేటి సమాజము ముఖ్యంగా నేటి పౌర సమాజము దేశభక్తిని నరనరాన ఎంపొందించు కుంటూ దేశం పట్ల దేశ వీరుల పట్ల గౌరవాన్ని ప్రేమను ఎల్లప్పుడూ తెలియ పరచాలని ఉద్దేశంతో భారతీయ జనతా పార్టీ పనిచేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని ఆరెపల్లి గ్రామానికి చెందిన మరిజ సంకీర్తన(27) అను వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక ఎస్ ఐ సిరిసిల్ల అశోక్ శుక్రవారం తెలిపారు.ఫిర్యాది మరిజ యాదన్ రావు తెలిపిన వివరాల ప్రకారం తన కూతురు బెజ్జంకి గ్రామానికి చెందిన సోమని రమేష్ అను వ్యక్తితో ప్రేమ వివాహం చేసుకున్నట్లు పేర్కొన్నారు.రమేష్ కరీంనగర్ లో ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న సమయములో మృతురాలి భర్త రమేష్,అత్త లచ్చవ్వ, మామ నరసయ్య,శివ,ప్రవీణ్ లు అదనపు సంకీర్తనను వరకట్నం కోసం శారీరకంగా మరియు మానసికంగా వేధింపులకు గురి చేశారని రోదిస్తూ తెలిపారు.మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ పేర్కొన్నారు.శవపంచనామా స్థానిక తహసిల్దార్ రాచకట్ల సురేష్ నిర్వహించగా,సిరిసిల్ల డిఎస్పి కె నాగేంద్ర చారి కేసు విచారణ చేపట్టినట్లు తెలిపారు.



కొండపాకలో 113 ఇసుక డంపులు పట్టివేత

వీణవంక, ప్రభాతవార్త:



వీణవంక మండలము కొండపాక గ్రామములో స్కూల్ దగ్గర 12 ట్రిప్పులు,అంబాల శంకర్ ఇంటివద్ద 40ట్రిప్పులు,వీరస్వామి ఇంటివద్ద 16 ట్రిప్పులు,కుంటదగ్గర 23 ట్రిప్పులతో కలిపి, నమ్మదగిన సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు గురువారం 113 అక్రమ ఇసుక డంపులను గుర్తించి సీజ్ చేసినట్లు మండల తహసిల్దార్ ముద్దసాని రమేష్ శుక్రవారం తెలిపారు.కాగా పట్టు కొన్న ఇసుకను ఈ నెల 18 న వేలం పాట నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు.వేలం పాట ఇసుక బదాలాంపుతో పోతిరెడ్డి పల్లి లో ఇసుక డంపు అదే కొండపాక గ్రామము లో గత రెండు నెలల క్రితం పట్టుకొన్న 50 ట్రిప్పుల ఇసుకను అప్పటి తహసిల్దార్ వేలం పాట నిర్వహించగా ట్రిప్పులు దక్కించుకున్న వ్యక్తి ,ఆ డంప్ స్థానం నుండి తరలించకుండా దాని స్థానం తరలింపు పేరుతో,పోతిరెడ్డిపల్లి లో కొండపాక గ్రామానికి చెందిన ఆ వ్యక్తులే డంపు చేసినట్లు పోతిరెడ్డి పల్లి గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.కాగా రెవెన్యూ ,పోలీస్ అధికారులు పోతిరెడ్డి పల్లి గ్రామాన్ని సందర్శించి నిగ్గు తేల్చవాల్సిన అవసరముందన్నారు.

బోయినపల్లి మండలం కోరెం సింగిల్ విండో చైర్మన్ గా వన్నెల మమత రమణ రెడ్డి

బోయిన్‌పల్లి ,ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కోరెం సింగిల్ విండో చైర్మన్ గా వన్నెల మమత రమణ రెడ్డి నియామకం అయ్యారు.ఈ సందర్భంగా శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి.సింగిల్ విండో చైర్మన్ గా వన్నెల మమత రమణారెడ్డి,డైరెక్టర్లు ఒగ్గు లచ్చయ్య, మూడుపు మల్లారెడ్డి, జాగిరి శోభన్ గౌడ్, ఉమ్మెంతుల లత, అనుపట్ల శ్రీలత, జంగం పల్లవి, కుత్తడి ఎల్లయ్య,పెద్ది అంజయ్య,గోగురి అనంతరెడ్డి, మడ్లపల్లి సతీష్, కోరేపు శంకరయ్య, సాయిల్ల రమేష్ లు నియామకం అయ్యారు.ఈ సందర్భంగా మమత రమణ రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆశీస్సులతో ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతుల కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మహిళలకు పెద్దపీట వేస్తూ తెలంగాణ రాష్ట్రం లోనే కోరెం సింగిల్ విండో చైర్మన్ గా అవకాశం ఇచ్చారని అన్నారు.

ఆపదలో ఆదుకున్న బూరుగుపల్లి యువకులు

రక్తదానం సమాజానికి ఆదర్శంగా నిలిచిన యువకులు
బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన నలుగురు యువకులు పెరుక మహేష్ , ఆకుల కరుణాకర్, సూదుల శ్రీకాంత్, పెరుక శ్రీకాంత్ గొల్ల పల్లి మండలం అగ్గిమల్ల గ్రామానికి చెందిన వినోద అనే మహిళలకు రక్తం అవసరం ఉండడంతో వారి ఇబ్బందులను గమనించి వారికి అండగా నిలిచేందుకు సామాజిక స్ఫూర్తితో తమ యొక్క రక్తాన్ని దానం చేసి పలు వురి కి స్ఫూర్తి గా నిలిచారు. వారి సామాజిక స్ఫూర్తి కి పలువురు హర్షం వ్యక్తం చేశారు.